
PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupati, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 186 | విజయవాడ, మంగళవారం 7 ఫిబ్రవరి 2023 | 8+8 పేజీలు వెల : 5. 50
Vol No | Vijayawada, Tuesday 7 February 2023 | Rs





ప్రకృతి ప్రకోపం

టర్కీ, సిరియాల్లో పెను భూకంపం

- 2,600 మందికిపైగా మృతి
- శిథిలాల కింద వేలాది మంది
- మూడు సార్లు భారీ ప్రకంపనలతో చిగురుటాకులా వణికిన టర్కీ
- పేకమేడలా కూలిన భవనాలు
- సాయంకోసం కదిలిన పలుదేశాలు


భూకంపం తరువాత టర్కీలోని హతే నగర ఏరియల్ వ్యూ


కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు

అంకారా: పెను భూకంపం టర్కీ, సిరియా దేశాల్లో బీభత్సం సృష్టించింది. ప్రజలందరూ గాఢనిద్రలో మునిగిఉన్న వేళ మృత్యువు విరుచుకుపడింది. అనేక నగరాలు శ్మశానాలను తలపిస్తున్నాయి. భారీ శబ్దం.. ఆ వెంటనే పేకమేడలా కుప్ప కూలిన భవనాలు! వాటికింద చిక్కుకుపోయిన వేలాది మంది ఏం జరుగుతోందో అర్థం చేసుకునే లోపే తుది శ్వాస విడిచేశారు. అతి కష్టంమీద రోడ్ల మీదకు చేరుకున్న వారికీ ఆకాశమంత ఎత్తుకు లేచిన దుమ్ముధూళితో ఊపిరాడని స్థితి! టర్కీలోని గాజియాన్ తెప్ నగరానికి సమీపంలో సోమవారం తెల్లవారుజామున 4.17 గంటలకు 7.8 తీవ్రతతో పెనుభూకంపం విరుచుకు పడింది. దీని ధాటికి రాత్రి పది గంటల సమయానికి 2,600 మందికి పైగా మృత్యువాత పడ్డారు. 1,651 మంది మరణించారని టర్కీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. సిరియాలో 968 మంది మరణించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ప్రధాన భూకంపం అనంతరం మరో రెండు (7.5, 6 తీవ్రతతో) భారీ భూ కంపాలు రావడంతో టర్కీ చిగురుటాకులా వణుకుతోంది. ఇవి కాక 50కిపైగా ప్రకంపనలు నమోదయ్యాయి. సహాయ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున కురుస్తున్న మంచు ఆటంకంగా మారింది. 1999లో 7.4 తీవ్రతతో వచ్చిన భూకంపం టర్కీ చరిత్రలో పెను విషాదాన్ని మిగిల్చింది. తాజా భూ కంప తీవ్రత అంతకు మించడం గమనార్హం. కష్ట సమయంలో టర్కీ, సిరియాలను ఆదుకోవడానికి ప్రపంచంలోని వివిధ దేశాలు కదులుతున్నాయి.

మరికొన్ని వార్తలు లోపల పేజీల్లో

స్పందించిన భారత్

న్యూఢిల్లీ : టర్కీలో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన జాగిలాల బృందాలు, వైద్య సిబ్బందితో సహా మొత్తంగా వంద మంది గల రెండు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపుతున్నారు. వీటితోపాటు డాక్టర్లు, పేరామెడికల్ సిబ్బంది, ఔషధ సరఫరాలతో కూడిన ప్రత్యేక బృందాలను కూడా సిద్ధం చేస్తున్నామని ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

"అదానీ సర్కార్" డౌన్ డౌన్

- ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి
- వాయిదాల పర్వంలో ఉభయ సభలు



గాంధీవిగ్రహం వద్ద ధర్నా చేస్తున్న ప్రతిపక్షాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. హిండెన్‌బర్గ్ సంస్థ నివేదిక, అదానీ కంపెనీల షేర్ల భారీ పతనం అంశాలపై చర్చ జరపాల్సిందేనని ప్రతిపక్షాలు పట్టుబట్టగా, చర్చించేందుకు మోడీ సర్కారు నిరాకరించడంతో వరుసగా మూడోరోజు పార్లమెంట్ స్తంభించింది. ఉభయ సభలలో వాయిదాల పర్వం కొనసాగింది. ఎలాంటి చర్చ జరగకుండానే మంగళవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే అదానీ కంపెనీ స్టాక్ మానిప్యులేషన్, దానివల్ల ఎల్‌ఐసికి కలిగిన నష్టంపై చర్చించాలంటూ ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. అందుకోసం వాయిదా తీర్మానాలు ఇవ్వగా, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించారు. ప్రతిపక్షాలు సహకరించాలని, ప్రజలు తమ సమస్యలను లేవనెత్తడానికి ఎంపిలను ఎన్నుకున్నారని అన్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు ఆందోళనకు దిగారు. 'అదాని సర్కార్ డౌన్ డౌన్'...అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో అదే గందరగోళం నెలకొంది. దీంతో సభ ఏడు నిమిషాల్లోనే మంగళవారానికి వాయిదా పడింది.

రాజ్యసభలో కూడా సభ ప్రారంభం కాగానే అదానీ కంపెనీ వల్ల ఎల్‌ఐసి నష్టాలపై చర్చించాలంటూ ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. రూల్ 267 కింద వాయిదా తీర్మానాలు ఇవ్వగా రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ తిరస్కరించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని ధన్‌కర్ అన్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సభ ప్రారంభమైన కొద్ది నిమిషాలకే మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలోనూ అదే గందరగోళం నెలకొంది. సభ కొద్ది నిమిషాల్లోనే మంగళవారానికి వాయిదా పడింది.

ప్రతిపక్షాల ఆందోళన

అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లో మోసాలు చేస్తోందని హిండెన్‌బర్గ్ సంస్థ ఇచ్చిన నివేదికపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి), సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పార్లమెంట్ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద 16 ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, సిపిఎం, సిపిఐ, ఆర్‌జెడి, బిఆర్‌ఎస్, ఎస్‌పి, శివసేన, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస్, ఆర్‌ఎస్‌పి తదితర పార్టీల నేతలు ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి, బిలియనీర్‌కు మధ్య "యారీ" (స్నేహం) అని నినాదాలు చేశారు. ఎల్‌ఐసి, ఎస్‌బిఐని "సేవ్" చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత కార్యాలయంలో ప్రతిపక్షాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్, డిఎంకె, ఎన్‌సిపి, బిఆర్‌ఎస్, జెడియు, ఎస్‌పి, సిపిఎం, సిపిఐ, కేరళ కాంగ్రెస్ (జోస్ మణి), జెఎంఎం, ఆర్‌ఎల్‌డి, ఆర్‌ఎస్‌పి, ఆప్, ఐయుఎంఎల్, ఆర్‌జెడి, శివసేన నేతలు పాల్గొన్నారు.

చర్చకు డిమాండ్ చేస్తున్నాం : ఖర్గే

రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే అదానీ సమస్యపై చర్చ గురించి మాట్లాడుతూ "మేము మా నోటీసులపై (పార్లమెంటులో) చర్చకు డిమాండ్ చేస్తున్నాం. మేము వివరమైన చర్చకు సిద్ధంగా ఉన్నాం. ముందుగా దానిని చేపట్టాలని మేము కోరుతున్నాం. మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు తగిన ప్రాముఖ్యతనిస్తాము. ఈ సమస్యపై ప్రధాని మోడీ సమాధానం ఇవ్వడమే మొదటి ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత అదిర్ రంజన్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ అదానీ అంశంపై ప్రతిపక్షాలన్నీ చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

కదంతొక్కిన అంగన్‌వాడీలు

- సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్ల వద్ద ధర్నాలు
- అడ్డుకోవడానికి పోలీసుల యత్నం, తోపులాట
- రాయచోటిలో స్పృహ తప్పిన ఇద్దరు అంగన్‌వాడీలు
- స్పందించకపోతే బడ్జెట్ సమావేశాల సందర్భంగా సత్తా చూపుతాం : సుబ్బరావమ్మ


విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగిన ధర్నాలో పాల్గొన్న సుబ్బరావమ్మ, అజయ్‌కుమార్, అంగన్‌వాడీలు

ప్రజాశక్తి- యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు రాష్ట్ర వ్యాపంగా సోమవారం కదం తొక్కారు. కోర్కెల దినంలో భాగంగా ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ల వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, జిఒ-1ని ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, వేధింపులు ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో, కలెక్టరేట్ల పరిసరాలు హోరెత్తాయి. పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి కలెక్టరేట్లలోకి వెళ్లనీయకుండా పలు జిల్లాల్లో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారికి, అంగన్‌వాడీలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. అన్ని జిల్లాల్లోనూ వేలాదిగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తరలివచ్చారు. వీరి పోరాటానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు.

రాజమహేంద్రవరం, బాపట్ల, నరసరావుపేట, రాయచోటి కలెక్టరేట్లలోకి పోలీసులను నెట్టుకుంటూ చొచ్చుకెళ్లేందుకు అంగన్‌వాడీలు ప్రయత్నించారు. కలెక్టరేట్ల ప్రధాన ద్వారాలను పోలీసులు మూసివేసి వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఒక ప్రతినిధి బృందాన్ని పోలీసులు అనుమతించారు. ఈ బృందాలు ఆయా జిల్లాల కలెక్టర్ల కలిసి వినతిపత్రాలు అందజేశాయి. రాయచోటిలో జరిగిన తోపులాటలో ఇద్దరు అంగన్‌వాడీలు స్పృహ తప్పి పడిపోయారు. విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నాలో సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాల విధానాల వల్ల అంగన్‌వాడీల సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో నిరూపిస్తారని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. కాకినాడ జిల్లా జడ్‌పి సెంటర్ వద్ద జరిగిన మహాధర్నాలో సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణి మాట్లాడుతూ అంగన్‌వాడీల మిగతా 2లో

ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో

దర్యాప్తు సిబిఐకి

- హైకోర్టు సిజె ధర్మాసనం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో తెలంగాణ ప్రభుత్వానికి హైకోరులో ఎదురుదెబ్బ తగిలింది. సిబిఐకి అప్పగిస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును తప్పుబట్టలేమని, అందులో జోక్యం చేసుకోలేమని సిజె నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం స్పష్టం చేసింది. కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించొద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. తీర్పు అమలును 15 రోజులపాటు నిలిపివేయాలన్న అడ్వకేట్ జనరల్ విజ్ఞప్తిని సిజె ఉజ్జల్ భూయాన్ తిరస్కరించారు. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉంది. కాగా, ఎమ్మెల్యేల కొనుగోలు కేసును సిబిఐకి బదిలీ చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్‌రెడ్డి గతంలో తీర్పు ఇవ్వడం, సిట్‌తోపాటు ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తును కూడా హైకోర్టు రద్దు చేయడం తెలిసిందే.

రాయలసీమ డిక్లరేషన్ ఫార్స్

అభ్యంతరాలున్న అప్పర్ భద్రకు జాతీయ ప్రాజెక్టు హోదా

ఏడాదిగా మొద్దునిద్రలో రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.20 వేలకోట్లు కేటాయించాలన్నది 2018లో బిజెపి ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్‌లో కీలకమైన డిమాండ్. నాడు హడావిడి చేసిన బిజెపి ఇప్పుడు అదే రాయలసీమను ఎడారిలా మార్చే చర్యలకు పూనుకోవడం పట్ల రాష్ట్ర రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అతి తక్కువ వర్షపాతం ఉన్న రాయలసీమ జిల్లాల పంటలను, గొంతుల తడిపే ప్రాజెక్టులను నిర్వీర్యం చేసేలా తుంగభద్ర నదిపై నికరజలాలు, అనుమతులు లేని ప్రాజెక్టుకు దిగువ రాష్ట్రాల అభ్యంతరాలను ఏ మాత్రం పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం రూ.5,300 కోట్లు కేటాయించింది. అప్పర్ భద్రకు ఎలాంటి చట్టబద్ధ నీటి కేటాయింపు లేదు. అయినా కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర డ్యామ్‌కు ఎగువన పునపంపిణీలో కేటాయింపులకు మించి అప్పర్ భద్రను చేపట్టింది. వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో సాగు, తాగునీటిని అందించే హంద్రీనీవా సుజలస్రవంతి, గాలేరు నగరి సుజల స్రవంతి, వెలిగొండ వంటి కీలక ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని విభజన చట్టం చెబుతున్నా స్పందించని బిజెపి ప్రభుత్వం ఇప్పుడు కర్ణాటకలో ఎన్నికల లబ్ధి కోసం నిధులను కేటాయించింది. రాయలసీమలో ఉన్న అరకొర సాగునీటిని కూడా కర్ణాటకకు మళ్లించేలా కేంద్రం ప్రభుత్వం నిధులను కేటాయించడం పట్ల రాష్ట్ర రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

రాయలసీమ ప్రాంతాన్ని ఎడారిగా మార్చేలా కేంద్ర ప్రభుత్వం అప్పర్ భద్రకు జాతీయ హోదా కల్పించేందుకు ఏడాది క్రితం చర్యలు తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల తర్వాత మేల్కొనడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర జలసంఘం నియమించిన హైపవర్డ్ స్టీరింగ్ కమిటీ 2021 డిసెంబరు 6న ఏర్పాటు చేసిన 13వ కమిటీ సమావేశంలో అప్పర్ భద్రపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పింది. ఆ తర్వాత 2022 ఫిబ్రవరి 15న జరిగిన 14వ స్టీరింగ్ కమిటీ సమావేశంలో అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం హాజరు కాలేదు. ఏడాదిపాటు ఈ విషయంపై మౌనంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాక న్యాయ పోరాటం పేరుతో హడావిడి చేయడాన్ని పలువురు తప్పు పడుతున్నారు.

రాజధానిపై 23న సుప్రీం విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కేసుపై ఈనెల 23న సుప్రీంకోర్టులో విచారణ జరుగనుంది. రాజధాని కేసును త్వరితగతిన విచారించాలని సోమవారం సుప్రీంకోర్టుకు ఏపి ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి చేసింది. పిటిషన్లను త్వరితగతిన విచారించాలని జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం వద్ద రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కోర్టు ఇచ్చిన నోటీసులు తమకు జనవరి 27న అందాయని రైతుల తరపు న్యాయవాదులు తెలిపారు. కౌంటర్ దాఖలు చేయడానికి తమకు కనీసం రెండు వారాల సమయం ఇవ్వాలని కోరారు. దీంతో ఈనెల 23న విచారణకు తీసుకుంటామని ధర్మాసనం వెల్లడించింది. మొదటగా ఈ కేసును మెన్షన్ లిస్టులో చేర్చాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రార్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఇందుకు రిజిస్ట్రార్ నుంచి అనుమతి లభించలేదు. అయినప్పటికీ బెంచ్‌పై రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయవాది నిరంజన్ రెడ్డి ప్రస్తావించారు. దీంతో ఈనెల 23న కేసును విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది.

పరిశ్రమలకు ప్రోత్సాహకాలపై విధానపరమైన నిర్ణయాలు

- సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పరిశ్రమలు, కంపెనీలకు అందించాల్సిన ప్రోత్సాహకాలపై విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ (ఎస్ఐపిసి) సమావేశం సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో సిఎస్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలశాఖలో ప్రత్యేక ప్యాకేజీ ఇన్సెంటివ్‌లకు సంబంధించి 8 అజెండా అంశాలతోపాటు విధానపరమైన నిర్ణయాలకు సంబంధించిన అంశాలపై కమిటీలో చర్చించామన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కరికాల వలవన్, కె ప్రవీణ్‌కుమార్, ఎస్ఎస్‌రావత్, ఐటిశాఖ కార్యదర్శి సౌరవ్‌గౌర్, ఎంఎయుడి కమిషనరు ప్రవీణ్‌కుమార్, పరిశ్రమలశాఖ కమిషనరు సృజన, ఎపి మారిటైమ్ బోర్డు సిఇఒ షణ్మోహన్ పాల్గొనగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పాల్గొన్నారు.

ఎపికి కేటాయింపులపై పోరాడుతాం : వైసిపి ఎంపిలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విభజన చట్టంలోని అంశాలు, బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులపై గట్టిగా పోరాడతామని వైసిపి ఎంపిలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, గురుమూర్తి అన్నారు. సోమవారం ఎపి భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో లావు శ్రీకృష్ణ దేవరాయులు మాట్లాడుతూ.. కేవలం భూసేకరణ అంశాన్ని చూపించి రైల్వే ప్రాజెక్ట్ లు చేపట్టకుండా కేంద్రం తాత్సారం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి కేటాయించిన హైవే ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరామన్నారు. తాను చంద్రబాబును కానీ, వేరే వారిని కానీ కలవలేదని అన్నారు. తాను ఎవరిని కలిసినా చెబుతానని, దాచాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంపి అయ్యింది ప్రజల సమస్యలు తీర్చడానికి కానీ, మీడియాలో కనిపించడానికి, ప్రచారం కోసం కాదని పేర్కొన్నారు. ఎంపి గురుమూర్తి మాట్లాడుతూ.. తిరుపతిలో ఉన్న మత్స్యకారుల పులికాట్ సరస్సు సమస్య గురించి పార్లమెంట్‌లో మాట్లాడానని అన్నారు. తిరుపతి బస్టాండును మోడల్ బస్టాండుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించామని, దీనిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీను కోరామని తెలిపారు. తిరుపతి సైన్స్ సెంటర్ పక్కన ప్లానిటోరీయం ఏర్పాటుకు కేంద్రం రెండెకరాల స్థలం అడిగిందని, దానికి రాష్ట్ర ప్రభుత్వ అంగీకారాన్ని తెలియజేశామని పేర్కొన్నారు.

అలాంటి వ్యాఖ్యలు సరికావు : ఐద్వా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బాలకృష్ణ వంటి గుర్తింపు ఉన్న నాయకుడు నర్సుల పట్ల అలాంటి వ్యాఖ్యానాలు చేయడం సరికాదని, గతంలోనూ మహిళల పట్ల ఇబ్బందికర వ్యాఖ్యలు చేశారని ఐద్వా రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రభావతి, రమాదేవి సోమవారం ప్రకటన విడుదల చేశారు. నర్సుల పట్ల చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పినట్లు తెలిసిందని, మంచిదేనని, అయినా మహిళల పట్ల చులకన వ్యాఖ్యలు పదే పదే చేయడం సరికాదని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని సూచించారు.

చట్టసభల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం దక్కాలి

- మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు
- విశాఖలో ముగిసిన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్క్‌షాప్

ప్రజాశక్తి - మధురవాడ, ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

చట్ట సభల్లోనూ, స్థానిక సంస్థల్లోనూ మహిళలకు సమాన ప్రాతినిధ్యం, రాజకీయ పదవులు దక్కాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. జాతీయ మహిళా కమిషన్, ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'జెండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్' పేరుతో విశాఖలోని ఓ హోటల్‌లో మూడు రోజులుగా జరుగుతున్న మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్క్‌షాప్ ఆదివారంతో ముగిసింది. చివరి రోజు కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని స్థాయిల్లో మహిళా ప్రతినిధుల నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఇటువంటి వర్క్‌షాప్‌లు దోహదపడతాయని తెలిపారు. దేశాభివృద్ధిలో మహిళల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆర్థిక సాధికారత, సమాన వారసత్వ వాటాల విలువలపై మాట్లాడారు. మహిళా ప్రజా ప్రతినిధులు విభిన్న నైపుణ్యాలు కలిగి చక్కగా రాణించాలని, సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలని కోరారు. ఎన్‌సిడబ్ల్యు చైర్‌పర్సన్ రేఖా శర్మ మాట్లాడుతూ మహిళా సాధికారత లేకుండా ఏ ప్రాంతమూ ఎదగలేదన్నారు. తాము ఇప్పటికే గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిలో ప్రజాప్రతినిధులుగా ఉన్న మహిళలకు పాలనపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, అస్సాం రాష్ట్రాల నుంచి 33 మంది మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ దిశా పన్ను తదితరులు పాల్గొన్నారు.

180 శాతం పెంపు సరికాదు

- జిఎస్‌డిపిలో 42.49 శాతానికి చేసిన అప్పులు
- ఎఫ్‌ఆర్‌బిఎంపై ఆర్థికశాఖకు ఏజి అభ్యంతరాలు
- చట్టం పరిధిలోనే కొనసాగుతున్నామన్న రాష్ట్రం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎఫ్‌ఆర్‌బిఎం (ద్రవ్య బాధ్యత-బడ్జెట్ నిర్వహణ) చట్టాన్ని సవరించడంపై కాగ్ ఆక్షేపించింది. దీనివల్ల ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా తీసుకునే రుణాలపై ప్రభావం పడుతుందన్న భావం వ్యక్తం చేసింది. తాజాగా ఈ ఆక్షేపణలపై రాష్ట్ర ఆర్థికశాఖ స్పందించింది. సంస్థల రుణాలు జిఎస్‌డిపి పరిధిలోకి రావని సమాధానమిచ్చింది. ప్రస్తుతం ఈ అంశం మరింత చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడో నెల క్రితం కాగ్ చేసిన ఆక్షేపణపై ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సమాధానమివ్వడం, కాగ్ తన ఆక్షేపణను ఉపసంహరించుకోవాలని కోరడం విశేషం.

2021 డిసెంబర్‌లోనే ఎఫ్‌ఆర్‌బిఎం చట్టాన్ని రాష్ట్రంలో సవరిస్తూ కొత్త నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సొంత ఆదాయంలో 90 శాతం వరకు ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకునే రుణాలపై గ్యారెంటీలు ఇవ్వడానికి అవకాశం ఉంది. అయితే దీనిని 90 నుంచి 180 శాతానికి పెంచుతూ చట్ట సవరణ జరిగింది. జిఎస్‌డిపిని గణించే సమయంలో ఈ గ్యారెంటీలను మినహాయించడం వల్ల జిఎస్‌డిపిలో తేడాలు వస్తున్నట్లు కాగ్ అభిప్రాయపడింది. వార్షిక ప్రమాద సూచికలు కూడా పెరుగుతాయని పేర్కొంది. ఈ రుణాలను మొత్తం రుణాల్లో కలిపి చూపించకపోవడం వల్ల శాసనసభలో ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లో లోపాలు ఉంటాయని, రుణాల కచ్చితత్వం ప్రశ్నార్థకంగా మారుతుందని కాగ్ ఆక్షేపించింది. లోటు కూడా సక్రమంగా గుర్తించలేని పరిస్థితి ఉంటుందని పేర్కొనడం గమనార్హం. ఈ తేడా దాదాపు పాతిక వేల కోట్ల వరకు ఉంటుందని కూడా కాగ్ ప్రస్తావించడం విశేషం. ఈ ఆక్షేపణలపై రాష్ట్ర ఆర్థికశాఖ కూడా అదే స్థాయిలో స్పందించింది. గ్యారెంటీలు మినహాయించి రాష్ట్ర అప్పులు 2021-22 నాటికి జిఎస్‌డిపిలో 35.6 శాతంగానే ఉన్నాయని పేర్కొంది. దీనిని 31 శాతంగా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించింది. అందుకే తాము ఎఫ్‌ఆర్‌బిఎం చట్టానికి లోబడే ఉన్నట్లు అయిందని ఆర్థికశాఖ వివరణ ఇచ్చింది.

పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధి

- సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు నాగరాణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాలిటెక్నిక్ విద్యార్థులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రపంచ ఐపి ఉత్పత్తుల దిగ్గజం స్మార్ట్ డివి టెక్నాలజీస్ చిత్తూరు జిల్లాలో స్థాపించనున్న సంస్థలో ఈ ఏడాది 60 మంది పాలిటెక్నిక్ చివరి సంవత్సరం విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందుకోనున్నారని పేర్కొన్నారు.

స్మార్ట్ డివి టెక్నాలజీస్ ఈ నెలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళగిరిలోని కమిషనరు కార్యాలయం నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులతో సోమవారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం కారణంగా సెమీ కండక్టర్ రంగంలో ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. ఈ నెల 25న నిర్వహించనున్న రాత పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. స్మార్ట్ డివి టెక్నాలజీస్ ఎండి దీపక్‌కుమార్ మాట్లాడుతూ చిత్తూరులో ఈ ఏడాది జులైలో ప్రారంభించనున్న తమ కంపెనీ కోసం ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగాల్లో డిప్లమో చివరి ఏడాది విద్యార్థులకు రిక్రూట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో శిక్షణ, ఉపాధి ఉప సంచాలకులు ఎంఎవి రామకృష్ణ, ఒస్‌డిలు ఎం తిప్పేస్వామి, వి చైతన్య పాల్గొన్నారు.

సిసిఐపై కేంద్రం కుట్రను తిప్పికొట్టాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతాంగంపై కక్షగట్టినట్లు వ్యవహరిస్తున్న కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. 2023-24 బడ్జెట్లో వ్యవసాయం అనుబంధ రంగాలకు కేటాయింపులు తగ్గించారని పేర్కొన్నారు. మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, పంటను కొనుగోలు చేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతుండగా, దానికి పూర్తి భిన్నంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కి లక్ష రూపాయలు కేటాయించడం సరికాదని వివరించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు గతేడాది రూ.1,51,521 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.1,44,214 కోట్లు అంటే రూ.7,303 కోట్లు తగ్గించారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి, మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీముకు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకూ నిధులు తగ్గించారని అన్నారు. ఒకవైపు రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ఆదుకోవాల్సిన కేంద్రం మార్కెట్ ఒడిదుడుకులకు రైతులను బలిచేసే విధంగా వ్యవహరిస్తోందని తెలిపారు. రైతాంగాన్ని యథేచ్ఛగా దోపిడీ చేసుకునే ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. రైతాంగాన్ని దోపిడీ చేసుకునేందుకు వీలుగా మద్దతు ధరల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు పూనుకోవడం రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వమని మరోసారి రుజువు చేసుకుందని తెలిపారు. కేంద్రం తన కార్పొరేట్, రైతు వ్యతిరేక అనుకూల ఆలోచనలను మార్చుకుని, రైతాంగం పండించే పంటలకు మద్దతు ధరల వ్యవస్థను పటిష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రైతులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

జగన్‌కు న్యాయవ్యవస్థలపై నమ్మకంలేదు

- మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- యువగళం పాదయాత్రలో నారా లోకేష్



యువగళం పాదయాత్రలో పాల్గొన్న నారా లోకేష్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

న్యాయస్థానాలపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి నమ్మకంలేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. సోమవారం ఉదయం చిత్తూరు నియోజకవర్గంలోని మంగసముద్రం నుండి ప్రారంభమైన యువగళం పాదయాత్ర బీడీ కాలనీ, చిత్తూరు కోర్టు సర్కిల్, గాంధీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గ్రీమ్స్‌పేట, వేలూరు మీదుగా కుంగరెడ్డిపల్లి వరకు సాగింది. టిడిపి చిత్తూరు నియోజవర్గ అధ్యక్షులు కఠారి హేమలత, జిల్లా ఉపాధ్యక్షులు కాజూరు బాలాజి, జిల్లా నాయకులు అమరనాథరెడ్డి, దొరబాబు, స్థానిక నాయకులు లోకేష్ వెంట నడిచారు. మంగసముద్రంలో బీడీ కార్మికులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంతపేటలో పాదయాత్ర బృందానికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. చిత్తూరు కోర్టు సర్కిల్ వద్ద న్యాయవాదులు లోకేష్‌తో కలిసి నడిచారు. న్యాయవాదులను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తూరు కోర్టు భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని, న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద ముస్లిములతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వేలూరు రోడ్డులోని అమర రాజా ప్రాంగణంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. మద్య నిషేధం చేస్తామని మహిళలను మోసం చేశారన్నారు. లేని దిశ చట్టం పేరుతో గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. జగన్ పాలనకు చమరగీతం పాడాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టిటిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు ఫీటర్ నాయకత్వంలో ఎస్‌సిలతో భేటీ అయ్యారు. వారి అభివృద్ధికి టిడిపి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఎస్‌సి కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తోందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో దళిత, గిరిజనులు చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అడుగుడునా ప్రజల నీరాంజనాలతో లోకేష్ యువగళం పాదయాత్ర చిత్తూరు నగరంలో సాగింది. నారా లోకేష్ పాదయాత్రను సాగే రహదారి వెంబడీ తెలుగుదేశం నాయకులు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సాయంత్రానికి లోకేష్ పాదయాత్ర కుంగరెడ్డిపల్లి కెఆర్ నగర్‌కు చేరుకుంది.

నేటి నుంచి జూనియర్ కళాశాలల్లో ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆధార్ స్పెషల్ క్యాంపులను మంగళవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వం నిర్వహించనుంది. గత నెలలో గ్రామ సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించగా, తాజాగా విద్యార్థుల కోసం విద్యాసంస్థల్లో తాజాగా క్యాంపుల షెడ్యూల్‌ను ప్రకటించింది.

కళాశాల విద్యార్థులకు మాండిటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబియు) చేయనున్నారు. ఆధార్ పొంది 5 నుంచి 15 ఏళ్ల వయసు ఉన్న ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎంబియు సర్వీస్ ద్వారా అప్‌డేట్ చేసుకోకపోతే ఆధార్ కార్డు డి-యాక్టివేట్ అవుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

రైల్వేలో ఇ-కేటరింగ్ సేవలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైల్వేలో ఇ-కేటరింగ్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని, రైల్వే ప్రయాణికులు వాట్సాప్ మెసేజ్ ద్వారా తమకు కావాల్సిన ఆహార పదార్థాలను ఆర్డర్ చేసుకునే సౌకర్యాన్ని ఇండియన్ రైల్వేస్, పిఎస్‌యు, ఐఆర్‌సిటిసి ప్రారంభించిందని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. వినియోగదారులు పరస్పర సంభాషణ కోసం వాట్సాప్ నెంబరు 8750001323ను ఉపయోగించుకోవచ్చని, ఎంపిక చేసిన రైళ్ల, ప్రయాణికులకు వాట్సాప్ నుంచి ఇ-కేటరింగ్ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఫుడ్ ఆర్డర్ కోసం వెబ్‌సైట్ www.ecatering. orctc.co.in లింక్‌ను క్లిక్ చేయడంతోపాటు వాట్సాప్ నుంచి ఇ-కేటరింగ్ సేవలను ఎంచుకోవడానికి వినియోగదారులు యాప్‌ను డౌన్‌లోడ్ చేయాల్సిన అవసరం లేకుండా.. నేరుగా ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ ద్వారా స్టేషన్లలో అందుబాటులో ఉన్న తమకు నచ్చిన రెస్టారెంట్ల నుంచి భోజనాన్ని కూడా బుక్ చేసుకోవచ్చని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

కదంతొక్కిన అంగన్‌వాడీలు

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. న్యాయబద్ధంగా అడిగితే అక్రమంగా అరెస్టులు చేస్తోందని విమర్శించారు. ఫుడ్ కమిషనర్ ప్రతాప్‌రెడ్డి చిరుద్యోగులపై చిన్నచూపు చూస్తూ మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. అమలాపురం కలెక్టరేట్ వద్ద ధర్నాలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులు చెల్లించకుండా అంగన్‌వాడీ కేంద్రాలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా అంగన్‌వాడీలపై ఒత్తిడి తేవడం తగదన్నారు. రకరకాల యాప్‌లతో పని భారం పెంచారు కానీ, వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. ఏలూరు కలెక్టరేట్, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, వీటిపై అడుగుతున్న వారిని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బెదిరిస్తుండడం సిగ్గుచేటన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకానికి కేటాయించే మెనూ ఛార్జీలకు చాక్లెట్ కూడా రాదని విమర్శించారు. అంగన్‌వాడీల సమస్యలపై వచ్చే శాసనమండలి సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అంగన్‌వాడీలు భవిష్యత్తులో చేసే పోరాటాలకు కూడా పిడిఎఫ్ ఎంఎల్‌సిలమంతా మద్దతు ఇస్తామని తెలిపారు. అనంతపురం, శ్రీసత్యసాయి, నంద్యాల, కర్నూలు, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, పాడేరు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం కలెక్టరేట్ల వద్ద ధర్నా జరిగింది. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఎ వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేశారు.



కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు



రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద బారికేడ్లను తోసుకుంటూ వెళ్తున్న అంగన్‌వాడీలు

నిర్బంధం తగదు

శాంతియుత నిరసనలపై పోలీసులు నిర్బంధం ప్రయోగించడం తగదని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పేర్కొంది. ఈ మేరకు సోమవారం ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ ఒక ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలపై అరెస్టులు, అడ్డుకోవడంలాంటి నిర్బంధాలకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం తగదని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

వరదలతోనే పోలవరం ఆలస్యం

- రూ.2,390.27 కోట్ల బిల్లులు పిపిఎ అర్హత పొందలేదు
- కేంద్ర జలశక్తిశాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గోదావరి నదికి 2020, 2022లో భారీ వరదలు రావడంతో పోలవరం ప్రాజెక్టు ఆలస్యం అవుతోందని కేంద్ర జలశక్తిశాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు తెలిపారు. ప్రస్తుత లక్ష్యం ప్రకారం 2024 మార్చి కల్లా ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉందని, మరింత జాప్యం జరిగే అవకాశం ఉందని టిడిపి సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు రాజ్యసభలో కేంద్ర మంత్రి సోమవారం లిఖితపూర్వక సమాధానమిచ్చారు. మొత్తంగా ప్రాజెక్టు పనులు 78.99 శాతం పూర్తయ్యాయన్నారు. ఏప్రిల్ 2014 నుంచి డిసెంబర్ 2022 వరకూ పోలవరం ప్రాజెక్టుపై రూ.16,035.88 కోట్లు వ్యయం అయిందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. పిపిఎ కోసం కేటాయించిన మొత్తాన్ని మినహాయించి 2014 ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు అర్హత కలిగిన రూ.13,226.04 కోట్లు విడుదల చేశామన్నారు. రూ.2,390.27 కోట్ల బిల్లులు పిపిఎ అర్హత పొందలేదని, రూ.548.38 కోట్ల బిల్లులు పిపిఎ పరిశీలిస్తోందని బిశ్వేశ్వర్ తుడు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం నిధులతోనే హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం

రాష్ట్ర ప్రభుత్వం నిధులతోనే హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. రాజ్యసభలో వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. పోలవరం ప్రాజెక్టులో భాగంగా రూ.5,338 కోట్ల వ్యయంతో చేపట్టిన 960 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం 2026 జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎపిజెన్‌కో (ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్) తెలిపిందని పేర్కొన్నారు. ఎపిజెన్‌కో ఆధ్వర్యాన హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఎపిజెన్‌కో ఇచ్చిన సమాచారం ప్రకారం ప్రాజెక్టు పవర్ హౌస్ పునాది నిర్మాణం కోసం తవ్వకాల పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సొంత నిధులతోనే అమలు చేస్తోందని కేంద్ర ప్రభుత్వం అందుకు నిధులేమీ కేటాయించడం లేదని మంత్రి వివరించారు.

ఆ ప్రతిపాదనలు వచ్చాయి

విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌ను నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని రాజకీయ పార్టీల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే తెలిపారు. వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ప్రభుత్వ బాండ్లు జారీ, ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా నిధుల సేకరణ ప్రణాళికలు ఏమీ లేవని అన్నారు.

నదుల అనుసంధానం 8 లింకులపై డిపిఆర్‌లు పూర్తి

దేశంలో నదుల అనుసంధానం ప్రక్రియలో భాగంగా గుర్తించిన మొత్తం 30 లింకుల్లో 8 లింకు ప్రాజెక్టులకు సంబంధించి సవివర ప్రాజెక్టు నివేదికలు పూర్తయ్యాయని జలశక్తిశాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు తెలిపారు. మరో 24 లింకు ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఫీజిబిలిటీ (సాధ్యాసాధ్యాల) నివేదికలు కూడా పూర్తయినట్లు చెప్పారు. వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. 30 లింకులకు ప్రీ ఫీజిబిలిటీ నివేదికలు పూర్తయ్యాయని తెలిపారు. నదుల అనుసంధాన ప్రాజెక్ట్ అమలు కోసం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాల్సి ఉంటుందని, ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని సహాయ మంత్రి స్పష్టం చేశారు.

ఎపి ప్రభుత్వం కోరితే..

నెల్లూరు జిల్లాలోని దగదర్తి ఎయిర్ స్ట్రిప్ ఉడాన్ స్కీంలో లేదని, ఎపి ప్రభుత్వం కోరితే భవిష్యత్తులో ఎయిర్‌లైన్స్ బిడ్డింగ్ నిమిత్తం ఉడాన్‌లో చేర్చడానికి అవకాశం ఉందని కేంద్ర పౌర విమానయానశాఖ సహాయ మంత్రి వికె సింగ్ తెలిపారు. వైసిపి ఎంపి బీద మస్తానరావు ప్రశ్నకు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

ఎపిలో 14 జిల్లాల్లో జెఎన్‌విలు లేవు

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటైన, ఇప్పటి వరకూ కవర్ అవని 14 జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయ (జెఎన్‌వి)లు లేవని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. వైసిపి ఎంపి ఎన్ రెడ్డెప్ప ప్రశ్నకు లోక్‌సభలో సమాధానమిచ్చారు.

సిఎస్‌ఆర్ ఖర్చు రూ.715.81 కోట్లు

ఆంధ్రప్రదేశ్‌లో 2020-21లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్‌ఆర్) కింద రూ.715.81 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి రావు ఇందర్‌జిత్ సింగ్ తెలిపారు. వైసిపి ఎంపిలు మార్గాని భరత్, బెల్లాన చంద్రశేఖర్, ఎంవివి సత్యనారాయణ ప్రశ్నకు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

రూ.689 కోట్లు విడుదల చేస్తాం

ఆంధ్రప్రదేశ్‌కు జిఎస్‌టి పరిహారం నిమిత్తం ఏప్రిల్-జూన్ 2022 కాలానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.689 కోట్లు విడుదల చేస్తామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ మొత్తం నెలవారీ సెస్ వసూలు బదిలీ, క్రెడిట్ పరిహార నిధి నుంచి విడుదల చేస్తామని వైసిపి ఎంపి బాలశౌరి ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

ఇ-శ్రమ్ పోర్టల్‌లో 79,07,981 మంది నమోదు


అసంఘటిత రంగ కార్మికుల నిమిత్తం తీసుకొచ్చిన ఇ-శ్రమ్ పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 79,07,981 మంది నమోదు చేసుకున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. వైసిపి మిథున్‌రెడ్డి ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

12 పెట్రోలియం శాఖ పిఎస్‌యుల్లో 5,460 ఖాళీలు

పెట్రోలియం, సహజ వాయువులు మంత్రిత్వశాఖ కింద మొత్తం 12 పిఎస్‌యులు పని చేస్తున్నాయని, అందులో 5,460 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. లోక్‌సభలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అడిగిన పశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023 జనవరి 20 నాటికి 3,641 ఖాళీలకు సంబంధించి అపాయింట్‌మెంట్ లెటర్లను అందించినట్లు తెలిపారు. మొత్తం 5,640 ఖాళీలు ఉండగా.. అందులో ఎగ్జిక్యూటివ్ స్థాయి పోస్టులకు 3,533 ఖాళీలు, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 1,927 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అత్యధికంగా ఒఎన్‌జిసి (ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్)లో ఎక్కువ ఖాళీలు ఉన్నాయని, ఎగ్జిక్యూటివ్‌లో 1,669 ఖాళీలు, నాన్-ఎగ్జిక్యూటివ్‌లో 922 ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

తెలంగాణ బడ్జెట్ రూ.2,90,396 కోట్లు

- అసెంబ్లీలో 2023-24 పద్దు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి హరీశ్‌రావు
- ఏప్రిల్ ఒకటి నుంచి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర 2023-24 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,90,396 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలను సభ ముందుంచారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి ప్రధాన శాఖలకు స్వల్ప వ్యత్యాసంతో గతేడాది కేటాయింపులే దక్కాయి. బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతికి ఈసారి కూడా నిధులు కేటాయించలేదు. రూ.90 వేల వరకు వ్యవసాయ రుణాలు ఈ ఏడాది మాఫీ కానున్నాయి. ఆ మేరకు నిధులు కేటాయించారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి రూ.3 లక్షల ఆర్థిక సహాయానికి ఈ బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయింపు జరిగింది. కల్యాణలక్ష్మి, రైతుబంధు, మత్స్యశాఖ, విద్యుత్తు సబ్సిడీ, బియ్యం పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు గతంలో కంటే నిధుల కేటాయింపు పెరిగింది. అభివృద్ధి నిధులు నేరుగా స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. ఏప్రిల్ ఒకటి నుంచి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం రాష్ట్ర హక్కులను తొక్కిపెట్టినా ఆర్థిక క్రమశిక్షణ, పటిష్టమైన విధానాలతో రాష్ట్రం సమ్మిళిత వృద్ధి సాధించిందన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం కేంద్రం సగటును మించిందని తెలిపారు.

కాపు రిజర్వేషన్లపై హైకోర్టుకు 'చేగొండి'

ప్రజాశక్తి - అమరావతి

మేనిఫెస్టోల్లోని హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వలేమని, కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే కేసులో హైకోర్టు స్పష్టం చేసింది. కాపులకు రిజర్వేషన్లు అమలు చేయడం లేదంటూ దాఖలైన కేసులో జస్టిస్ రావు రఘునందర్‌రావు ఆదేశాలు జారీ చేశారు. పిటిషన్‌లో సిఎం వైఎస్ జగన్‌ను వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా చేర్చడాన్ని హైకోర్టు అభ్యంతరం చెప్పింది. ప్రతివాది జాబితాలో సిఎం పేరును తొలగించాలని పిటిషనరైన మాజీ మంత్రి చేగొండి హరిరామజోగయ్యను ఆదేశించింది. రిట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శులను ప్రతివాదులుగా చేశారు. నెంబర్ కేటాయింపు జరిగితే మంగళవారం హైకోర్టు విచారణ చేయనుంది.

ఇంకా పడని జీతాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆరో తేదీ వచ్చినా ఇంకా అనేక శాఖల ఉద్యోగులకు జీతాలు పడలేదు. కేవలం ఆర్థిక, ప్రణాళిక, రెవెన్యూ, సాధారణ పరిపాలన, శాసనసభ ఉద్యోగులకు మాత్రమే జీతాల చెల్లింపులు జరిగినట్లు తెలిసింది. దీంతో సచివాలయంలోని విభాగాధిపతుల సంఘం నేతలు సోమవారం ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి ఆదినారాయణను కలిసి సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. జీతాల చెల్లింపుల్లో జాప్యం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రధానంగా పలు రుణాలపై చెల్లించాల్సిన నెలవారీ వాయిదాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బ్యాంకుల నుంచి నోటీసులు వచ్చే పరిస్థితి ఉందని వివరించినట్లు తెలిసింది. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు వచ్చేలా చూడాలని కోరినట్లు ఆ సంఘం అధ్యక్షులు రంగస్వామి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన నం. 19//2022/టి.ఓ/నిట్ నం.71 నుండి 81 తేది: 02.02.2023 గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గములలో 11 పనులకు అంచనా విలువ: రూ.86.25 లక్షలతో యం.పి.లాడ్స్ (యల్.యస్) గ్రాంటు కింద మంజూరైన పనులకు టెండర్లు 10.02.2023 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
(పి.ఆర్) పి.ఐ.యు. డివిజన్, గుంటూరు.

DIPRNo.7780/CL/ADVT/1/1/2021-22

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. No. 828 OF 2022

Between :
Kotak Mahindra Bank Limited, D.No.38-8-17, M.G. Road, Opp. AIR, Vijayawada - 520010 ..... **APPLICANT BANK**

And

To,
D.1 Peram Venkata Samabasiva Reddy., D.No. 1-14, Nadigadda, Narsingapadu, Nakirakallu, Guntur- 522615.

D.2 Peram Venkateswara Reddy, D.No. 1-14, Nadigadda, Narsingapadu, Nakirakallu, Guntur-522615. ..... **DEFENDANTS**

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D.1 & D.2 BY WAY OF PAPER PUBLICATION

D.1 Peram Venkata Samabasiva Reddy, D.No. 1-14, Nadigadda, Narsingapadu, Nakirakallu, Guntur- 522615.
D.2 Peram Venkateswara Reddy, D.No. 1-14, Nadigadda, Narsingapadu, Nakirakallu, Guntur-522615.

1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **10-02-2023.** You are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/ Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this the 10th day of January, 2023.

Signature of the Officer
Authorised to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. No. 981 OF 2022

Between :
Kotak Mahindra Bank Limited, D.No.38-8-17, M.G. Road, Opp. AIR, Vijayawada - 520010 ..... **APPLICANT BANK**

And

To,
D.1 Koyya Yellamma,, D.No.9-25-23, Yadava Puram, Kothapet, Vijayawada(Urban), Krishna District-520001.
D.2 Koyya Ramana, D.No.9-25-23, Yadava Puram, Kothapet, Vijayawada(Urban), Krishna District-520001.
D.3 Doddi Ganesh, D.No.3-1-112/6, Ramu Quarry, Kabela Road, Krishna District, Vijayawada-520012. ..... **DEFENDANTS**

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D.1 & D.3 BY WAY OF PAPER PUBLICATION

D.1 Koyya Yellamma, D.No.9-25-23, Yadava Puram, Kothapet, Vijayawada(Urban), Krishna District-520001.
D.3 Doddi Ganesh, D.No.3-1-112/6, Ramu Quarry, Kabela Road, Krishna District, Vijayawada-520012.

1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **10-02-2023.** You are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/ Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this the 10th day of January, 2023.

Signature of the Officer
Authorised to issue summons

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిసులా బిజినెస్ పార్కు, గణపతురావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400 013, సంప్రదించాల్సి నం.(022)66069383.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.
ఏదైతే టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క ఆధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యయనం చేస్తూ రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతల(లు)/హామీదారు(లు) (ఒక్కరు లేదా "పత్రం రాసి ఇచ్చినవారిని పరిగణించే వారందరిని)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) జాబితా దిగువ ఇవ్వడమైనది, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం చెల్లించుటకు, సంబంధిత నోటీసు యొక్క తేది నుండి 60 రోజులలోగా, వివరాల ప్రకారం దిగువన ఇవ్వడమైనది. సదరు నోటీసుల కాపీలు రిజిస్టర్డ్ పోస్ట్ ఎ.డి. ద్వారా పంపించడం జరిగింది మరియు దిగువసంతకందారుడుతో అందుబాటులో ఉంటుంది మరియు సదరు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు), కాబట్టి వారి కోరిక మేరకు, సాధారణ కార్యాలయ వేళలో దిగువ సంతకందారుడి నుండి సంబంధిత కాపీని పొందవచ్చు.
పైదానికి అనుసందానంగా, ఇక్కడ నోటీసు ఇవ్వడమేమనగా, మరొక సారి, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లోను అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్‌లు/వ్రాతపూర్వాకాలు చదువుతూ, చెల్లింపులు మరియు/లేదా తెలుసుకున్న తేది నుండి దిగువ కాలమ్ (డి) లో పేర్కొన్న సంబంధిత తేది నుండి దిగువ వివరించిన వడ్డీతో కలపుకొని సంబందిత పేర్లకు ఎదురుగా దిగువ గుర్తించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/లు తేది నుండి 60 రోజులలోగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించవలెను, ఒకవేళ, సదరు లోన్ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లు రాసి ఇచ్చినవారు(లు) ద్వారా అమలు జరిగినట్లయితే. లోను తిరిగిచెల్లించుటకు బకాయిల కొరకు సెక్యూరిటీగా ఉంచబడింది, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు) చే టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు దిగువ సెక్యూర్డ్ ఆస్తు(లు) తాకట్టుపెట్టబడింది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	బాధ్యులు/చట్టబద్ద వారసులు/చట్టబద్ద ప్రతినిధుల పేరు	దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఏ తేది
6	TCHHL080300010 0005135 & TCHIN0803000100086594	శ్రీ. వి. వెంకటేశ్వరరావు (రుణగ్రహీత) శ్రీమతి. కసిమల రజని కుమారి (సహ రుణగ్రహీత)	31.01.2023 నాటికి రూ.15,34,666/- (పదిహేను లక్షల ముప్పై నాలుగు వేల ఆరు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)	31.01.2023 & 04.12.2022

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా-500072, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ రెసిడెన్షియల్ సైట్ పరిధిలో 155 చ.గజాలు లేదా 129.60 చ.మీటర్లు. తో కలిసి ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ మరియు ఆర్.ఎస్.నం.385/3 కొండపల్లి బేరింగ్ డో.నం.29-198, మూల్యాంకనం నం.4207 లో ఉన్న 1వ అంతస్తు రెసిడెన్షియల్ భవనం అందులో అన్నీ సౌలభ్య హక్కులు, వీరభతిని వెంకటేశ్వరరావు పేరు మీద ఉన్న రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.5909/2018 మరియు క్రింది విధమైన హద్దులు: సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: చెరుకు నరసింహ అండ్ సన్స్ యొక్క స్థలం, పడమర: హరిజనుల పేరిట ప్రభుత్వం ద్వారా అప్పగించబడిన ఆస్తి, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్డు.

*తదుపరి వడ్డీతో, అదనంగా వడ్డీ సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన మరింత ప్రత్యేకంగా వివరించిన రేటు వద్ద, అదనపు వ్యయాలు, ఖర్చులు, చార్జీలు వగైర చెల్లించవలసిన మరియు/లేదా తెలిసినమేర తేదివరకు అనుభవించినవి. ముందు చెప్పి టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించుటకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు) విఫలంచెందినట్లయితే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) ఎదురుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ తదుపరి చర్యలు సిద్ధమవుతుంది మరియు ఖర్చులు మరియు తదుపరి పర్యావసనాలకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) వర్తించే నియమాలకు మొత్తం బాధ్యత వహిస్తారు.
బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఏవిధంగాను అమ్ముట, విక్రయించుట లేదా ఇతర ఏ రకంగాను ముందు చెప్పిన సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) బదిలీ చేయడం చట్టం క్రింద నిషేదించబడింది. చట్టం యొక్క నిబంధనలను లేదా దానిపై చేసిన నిబంధనలను ఉల్లంఘించే లేదా ప్రోత్సహించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

తేది: 07.02.2023,
ప్రదేశం: ముంబై.

సం/- ఆధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. కొరకు

రవాణారంగ కార్మికులకు

సమగ్ర కార్మిక చట్టం చేయాలి

- ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశ ఉత్పాదక రంగంలో కీలకమైన రవాణా రంగం కార్మికులకు సమగ్ర కార్మిక చట్టం తీసుకురావాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. విజయవాడలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన సోమవారం సదస్సు జరిగింది. సిఐటియు రాష్ట్ర నాయకులు కె దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆర్ లక్ష్మయ్య మాట్లాడారు. ప్రతిఏటా రవాణా రంగం నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూ.మూడు లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుంటే, అందులో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం రూ.20 వేల కోట్లను ఖర్చు చేయాలని కోరితే కేటాయింపులు చేయకపోవడం అన్యాయమని అన్నారు. రవాణా రంగంలో ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారో అనే లెక్కలు కూడా కేంద్ర ప్రభుత్వం వద్ద లేకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పనిచేసే రవాణా రంగ కార్మికులకు సమగ్ర కార్మిక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసేలా భారాలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రమాద బీమా, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, రోడ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్, టోల్ ట్యాక్స్ ఇన్సూరెన్స్ రేట్లు పెంచడం ద్వారా లారీ రంగం కుదేలైపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా రంగంలో కీలక పాత్ర వహిస్తున్న లారీ రంగాన్ని నిర్వీర్యం చేయటం సహించరానిదన్నారు. రవాణా రంగాన్ని కాపాడుకునేందుకు కార్మికులతో కలిసి తమ సంఘం పోరాటాలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. కమర్షియల్ వెహికల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెనుమత్స అప్పలరాజు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. మోటార్ కార్మికులకు ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రభుత్వాల నుంచి ఎటువంటి నష్టపరిహారం అందకపోవటంతో ఆ కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఆర్ లక్ష్మయ్య

'హాజరు'పై స్పెషల్ డ్రైవ్

- 100 శాతం ఎఫ్ఆర్ఎస్‌తోనే..

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ముఖ ఆధారిత హాజరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటికీ అనేకమంది ఉద్యోగులు ఎఫ్ఆర్ఎస్ కోసం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోలేదని గుర్తించింది. తప్పనిసరిగా యాప్ ద్వారానే హాజరు నమోదు చేయాలని నిర్దేశించినప్పటికీ ఫలితం పెద్దగా కనిపించకపోవడంతో ఇకపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించింది. ఆయా శాఖలకు చెందిన కార్యదర్శులు, శాఖాధిపతులు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని నిర్దేశించింది. సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, జిల్లా కార్యాలయాల్లో జనవరి ఒకటి నుంచి, ఇతర కార్యాలయాల్లోని ఉద్యోగులు జనవరి 16 నుంచి ముఖ ఆధారిత హాజరు నమోదు చేయాలని గతంలోనే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. చాలామంది ఉద్యోగులు అయిష్టంగానే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోగా, మిగిలిన వారు ఇప్పటికీ అందుకు దూరంగానే ఉండడంతో ఇకపై వంద శాతం యాప్ డౌన్‌లోడ్ చేయాలన్న భావనతో ప్రత్యేక డ్రైవ్ తప్పదన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది.

సిఎఫ్ఎంఎస్‌లోనే ఎఫ్ఆర్ఎస్‌కోసం ప్రత్యేకంగా ఒక సైట్‌ను కూడా ఏర్పాటుచేసినప్పటికీ ఉద్యోగుల్లో స్పందన లేకపోవడాన్ని ప్రభుత్వం సీరియస్‌గానే పరిగణిస్తున్నట్లు తెలిసింది. తాజాగా నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో ఉన్నతాధికారులతోపాటు, ఆయా శాఖల నోడల్ అధికారులు కూడా వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని సాధారణ పరిపాలనశాఖ తన ఆదేశాల్లో స్పష్టం చేసింది.

సాగుదారులందరికీ పట్టాలివ్వాలని ధర్నా

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి కలెక్టరేట్ ఎదుట రైతులు సోమవారం ధర్నా చేశారు. తొలుత ఎనుములపల్లి గణేష్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు రైతులు, రైతు కూలీలు ర్యాలీ చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట బైటాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమస్యను అధికారులకు తెలియజేసేందుకు కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ మాట్లాడుతూ.. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, చిలమత్తూరు, హిందూపురం మండలాల పరిధిలో ఎన్నో ఏళ్లుగా పేద రైతులు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరందరికీ సాగు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కబ్జాదారులు, అధికార పార్టీ నాయకులు వేలాది ఎకరాలను స్వాధీనం చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పేద రైతులకు మాత్రం పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు రావడంలేదని తెలిపారు. సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ బసంత్ కుమార్ ఆందోళనకారుల వద్దకు వచ్చి అర్జీలు స్వీకరించారు. అర్హులైన సాగుదారులకు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో, రైతులు, రైతు కూలీలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, రైతులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు


అన్నెం వెంకటేశ్వర్లు , సాంబులు

వృద్ధ దంపతుల ఆత్మహత్య

ప్రజాశక్తి - ముప్పాళ్ల (పల్నాడు జిల్లా)

వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం దమ్మాలపాడులో సోమవారం చోటుచేసుకుంది. మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మాలపాడు గ్రామానికి చెందిన అన్నెం వెంకటేశ్వర్లు (72), సాంబులు (67) దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. ఇటీవల పెద్ద కుమారుడు మాస్తాన్‌రావు కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. తండ్రి మరణాన్ని తట్టుకోలేక డిగ్రీ చదువుతున్న అతని కుమారుడు లీలాప్రసాద్ నరసరావుపేటలో రైలు కిందపడి ఆత్మహత్యచేసుకున్నారు. కొడుకు, మనవడు చనిపోవడం, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో వృద్ధ దంపతులు సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు

9న అదాని ఆర్థిక కుంభకోణంపై రౌండ్‌టేబుల్

గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశ సంపదను తన బినామీ కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, దేశానికి ముప్పుగా పరిణమించాయని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 9న అదాని ఆర్థిక కుంభకోణంపై విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో ఉదయం 10:30 గంటలకు రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి రాజకీయ పార్టీలు, కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థి సంఘాలను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. No. 863 OF 2022

Between :
Kotak Mahindra Bank Limited, D.No.38-8-17, M.G. Road, Opp. AIR, Vijayawada - 520010 ..... **APPLICANT BANK**

And

To,
D.1 Movva Narasimha Rao #54-16-3/3A, Loyala Gardens, Opp. Loyala Main Gate, Vijayawada- 520008.

D.2 Bala Krishna Koya, D.No. 54-13/4-8a,Plot No. 448, Road No-8, Near Paritala Omkar Kalyana Mandapam, Srinivasa Nagar Bank, Colony, Vijayawada (URBAN)- 520008 ..... **DEFENDANTS**

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D.1 BY WAY OF PAPER PUBLICATION

D.1 Movva Narasimha Rao #54-16-3/3A, Loyala Gardens, Opp. Loyala Main Gate, Vijayawada- 520008.

1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **15-02-2023.** You are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/ Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this the 17th day of January, 2023.

Signature of the Officer
Authorised to issue summons

సవరించిన ఫారం జి (1వ విస్తరణ)
కెవిఆర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తపరచుట కొరకు ఆహ్వానం
విజయనగరం జిల్లా, ఆం.ప్ర. వద్ద పేపర్ తయారిలో ఆపరేటింగ్
(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ (ఇన్‌సాల్వెన్సీ రీసోల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేష్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	పాన్/సిఐఎన్/ఎల్ఎల్‌పి నం.తోపాటు కార్పొరేటర్ డెటర్ పేరు	**కెవిఆర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, CIN: U17119TG1999PTC032640**
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	47-11-3, ఈశ్వర హెూమ్స్, 5వ అంతస్తు, ద్వారకానగరు, విశాఖపట్నం-530016
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	NA
4.	మెజారిటీ ఫిక్స్‌డ్ అసెట్స్ ఉన్న ప్రదేశ వివరాలు	సరసనపల్లి గ్రామం, రేగిడి ఆముదాలవలస మండలం, విజయనగరం జిల్లా, ఏ.పి.
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవల ఇన్స్టాల్డ్ సామర్థ్యం	ఇన్స్టాల్డు క్యపాసిటీ 100టిపిడి లేదా 30000టిపిఏ.
6.	గత ఆర్థిక సం॥లో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/సేవల నాణ్యత& విలువ	NIL
7.	ఉద్యోగుల/పని వారి సంఖ్య	NIL
8.	ప్రాసెస్ యొక్క సంధర్భాల కొరకు రుణధాతల జాబితాలు, సంబంధిత తేదీలు, గతంలో అందుబాటులోని రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికలు (షెడ్యూలుతో)తోసహా తదుపరి వివరాలు లభించుట:	rpkvrindustries@gmail.com
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2)(హెచ్) క్రింద రీసొల్యూషన్ దరఖాస్తుల కొరకు అర్హత లభించునది:	rpkvrindustries@gmail.com
10.	ఆసక్తి వ్యక్తపరుచట స్వీకరణ కొరకు చివరి తేది	14-02-2023
11.	సదరు రీసొల్యూషన్ దరఖాస్తుల ప్రొవిజనల్ జాబితా జారీచేయు తేది	16-02-2023
12.	ప్రొవిజనల్ లిస్టుకు అభ్యంతరాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	18-02-2023
13.	ఇఓఐ దాఖలుచేయుటకు ప్రక్రియ ఇమెయిల్ ఐడి	rpkvrindustries@gmail.com

ప్రదేశం: హైదరాబాద్
తేది: 07.02.2023

మలిగి మధుసూధన రెడ్డి
రిసొల్యూషనల ప్రొఫేషనల్
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AA1/11427/02/021123/104707, Valid till: 02-11-2023
మెసర్సు కెవిఆరు ఇండస్ట్రీసు ప్రైవేటు లిమిటెడు తరపున
ఎంఎంఆరు లైను కార్పొ, 4వ అంతస్తు, హెచ్చుఎసుఆరు ఇడెను,
క్రీము స్టోను ప్రక్కన, రోడ్డు నం.2, బంజారాహిల్సు, హైదరాబాదు,
తెలంగాణ-500034

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Registered Office: Laurus Enclave, Plot Office 01, E.Bonangi Village, Parawada Mandal, Anakapalli District - 531 021, Andhra Pradesh
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana
Phone: +91 40 6659 4333; **Fax:** +91 40 6659 4320 | **Email:** secretarial@lauruslabs.com; **Website:** www.lauruslabs.com
Corporate Identity Number: L24239AP2005PLC047518

POSTAL BALLOT NOTICE

NOTICE is hereby given pursuant to the provisions of Section 110, and other applicable provisions of the Companies Act, 2013, as amended (the "Act"), read together with the Companies (Management and Administration) Rules, 2014, as amended (the "Management Rules"), General Circular Nos. 14/2020 dated April, 8, 2020, 17/2020 dated April 13, 2020, 20/2020 dated May 5, 2020, 22/2020 dated June 15, 2020, 33/2020 dated September 28, 2020, 39/2020 dated December 31, 2020, 10/2021 dated June 23, 2021, 20/2021 dated December 8, 2021, 3/2022 dated May 5, 2022 and 10/2022 dated December 28, 2022, issued by the Ministry of Corporate Affairs, Government of India (the "MCA Circulars"), Secretarial Standard on General Meetings issued by the Institute of Company Secretaries of India and any other applicable law, rules and regulations (including any statutory modification(s) or re-enactment(s) thereof, for the time being in force), that the resolution for the reappointment of Dr. Chunduru Venkata Lakshmana Rao (DIN 06885453) as Executive Director of the Company for further period of 5 years from March 08, 2023 is proposed to be passed by the members of the Company (as on the Cut-off Date) ("Members"), through postal ballot (the "Postal Ballot") only by way of remote e-voting ("e-voting") process.

In compliance with Regulation 44 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended (the "LODR Regulations") and pursuant to the provisions of Sections 108 and 110 of the Act read with the rules framed thereunder, the manner of voting on the proposed resolution is restricted only to e-voting i.e., by casting votes electronically. In compliance with the MCA Circulars, the postal ballot notice and instructions for e-voting have been sent to the members, whose names appear in the Register of members/ depositories as at closing hours of business on Friday, February 03, 2023 (Cut-off Date) **by e-mail** to those members who have registered their email address with the Company/Depository Participant(s).

The Postal Ballot Notice along with explanatory statement is placed in the website of the Company at www.lauruslabs.com and on the websites of BSE at www.bseindia.com, NSE at www.nseindia.com and NSDL at www.evoting.nsdl.com.

The Company has engaged the services of **National Securities Depository Limited ('NSDL')** for the purpose of providing remote e-voting facility to its Members. The instructions for remote e-voting are appended to the Postal Ballot Notice. Members are requested to read the instructions in the 'Notes' of this postal ballot notice for casting their vote electronically.

The remote e-voting facility will be available during the following voting period:

Voting Start Date & Time	Voting End Date & Time
Wednesday, February 08, 2023 at 09.00 A.M. (IST)	Thursday, March 09, 2023 at 05.00 P.M. (IST)

The Board has appointed M/s. RPR & Associates, (Membership No. FCS 5783) (CP No. 5360) Practicing Company Secretaries, as the scrutinizer ("Scrutinizer") for conducting the postal ballot through e-voting process in a fair and transparent manner.

The Scrutinizer will submit his report to the Chairman of the Company or any other person duly authorized by him, after completion of the e-voting. The Scrutinizer's decision on the validity of votes cast will be final. The results shall be declared on or before Saturday, March 11, 2023, and communicated to the Stock Exchanges, Depositories and RTA. The results will also be displayed on the Company's website www.lauruslabs.com.

Helpdesk for Shareholders holding securities in demat mode for any technical issues related to login through Depository i.e. NSDL and CDSL:

Login type	Helpdesk details
Shareholders holding securities in demat mode with NSDL	Email: evoting@nsdl.co.in or call at toll free no.: 1800 1020 990 and 1800 22 44 30
Shareholders holding securities in demat mode with CDSL	Email: helpdesk.evoting@cdslindia.com or contact at 022- 23058738 or 022-23058542-43

By Order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date: 06.02.2023

Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary & Compliance Officer

సంపాదకీయం


'అప్పర్ భద్ర' ఆందోళన

కర్ణాటక నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు ముందు వెనక చూడకుండా కేంద్రం మొన్నటి బడ్జెట్‌లో రూ.5,300 కోట్లు కేటాయింపులు చేసి రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. కేంద్ర బిజెపి చర్య వెనక రానున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న కుచ్చిత బుద్ధి దాగుందన్నది బహిరంగ రహస్యం. కర్ణాటక బిజెపి ప్రభుత్వం అడిగిందే తడవు జలసంఘం, ట్రిబ్యునల్ వంటి సంస్థలను, దిగువ రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలను పట్టించుకోకుండా అప్పర్ భద్రకు కేంద్రం ఆగమేఘాలపై జాతీయ హోదా కల్పించడమూ ఎన్నికల స్టంటే. అప్పర్ భద్రపై బిజెపి స్పీడుతో దిగువనున్న తెలుగు రాష్ట్రాలు ఉలికిపాటుకు గురయ్యాయి. మన రాష్ట్రంలో రాయలసీమ జిల్లాల రైతాంగం, ప్రజానీకం ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే తుంగభద్ర నుంచి దిగువకు సరిగ్గా నీరు రాక ఇబ్బందులు పడుతున్న వారు తమ పరిస్థితేంటని మధన పడుతున్నారు.

అప్పర్ భద్ర ప్రాజెక్టు ప్రధానోద్దేశం 29.5 టిఎంసిలను భద్ర జలాశయం ఎగువన తోడిపోసి కర్ణాటకలో నాలుగు కరువు పీడిత జిల్లాల్లో ఐదున్నర లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడం. ఈ ప్రాజెక్టును బచావత్ ట్రిబ్యునల్ తిరస్కరించింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇంకా అమల్లోకి రాలేదు. అయినప్పటికి కర్ణాటక బిజెపి సర్కారు 2020 నుంచి అప్పర్ భద్రను నిర్మిస్తోంది. విభజన చట్టంలో జాతీయ హోదా కల్పించబడ్డ మన పోలవరానికి సవాలక్ష కొర్రీలు వేస్తున్న మోడీ ప్రభుత్వం వివాదాస్పద అప్పర్ భద్రకు మాత్రం బడ్జెట్‌లో నిధులివ్వడం 'రాజకీయ'మే. పోలవరానికి ఎప్పుడో పాత అంచనాల మేరకే నిధులిస్తామని అప్పర్ భద్రకు మాత్రం తాజా అంచనాలకనుగుణంగా నిధులివ్వడం ఎన్నికల విన్యాసమే. ప్రత్యేక హోదాపైనా బిజెపిది అదే తీరు. ఎ.పి.కి హోదా లేదని, అదే నోటితో పుదుచ్చేరి, బీహార్ ఎన్నికల్లో హోదా పాట పాడింది. ఉచిత పథకాలు వద్దేవద్దంటున్న మోడీ, ముందటి యు.పి. ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ చేస్తామని, అధికారంలోకొచ్చాక తుంగలో తొక్కారు. ఈ పూర్వరంగంలో రూ.21 వేల కోట్ల వ్యయంకాగల అప్పర్ భద్రకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు చూపించడం వెనకబడ్డ నాలుగు కర్ణాటక జిల్లాల్లో ఓట్లు పొందడానికే తప్ప నిజంగా కరువు ప్రాంతాలపై ప్రేమతో కాదు.

తుంగభద్ర ప్రాజెక్టుపై అనావృష్టి ప్రాంతం రాయలసీమ ప్రజల బతుకు ఆధారపడి ఉంది. హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, కెసి కెనాల్ కింద ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో 8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కర్ణాటక, ఎ.పి. ఉమ్మడి ప్రాజెక్టు తుంగభద్రలో మనకు కేటాయించిన 72 టిఎంసిలను ఏనాడూ మనం వాడుకోలేదు. సరిపడా నీరు లేక కాల్వలకు పూర్తి స్థాయిలో నీళ్లొచ్చింది లేదు. అందుబాటులో ఉన్న నీటిలో దామాషా నిష్పత్తిలో ఇచ్చిన నీరు సైతం చివరికంతా రానేలేదు. ప్రస్తుత పరిస్థితి ఇంత దయనీయంగా ఉండగా అప్పర్ భద్రతో నీటిని పైనే తోడేస్తే తుంగభద్ర డ్యామ్‌కు నీరు రాక సీమలో సాగు ప్రశ్నార్థకమవుతుంది. శ్రీశైలానికి తుంగభద్ర నుంచి వరద నీరు రాకపోతే హంద్రీ-నీవా, ఎస్‌ఆర్‌బిసి, పోతిరెడ్డిపాడు, తెలుగుగంగ ఆయకట్టుకు ప్రమాదం ఏర్పడుతుంది. నదీ జలాల విషయంలో రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తినప్పుడు పరిష్కరించాల్సింది కేంద్రమే. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను విస్మరించడమే కాకుండా, కేంద్రమే రాష్ట్రాల మధ్య తంపులు పెట్టడం దారుణం. అప్పర్ భద్రపై ఎ.పి. ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్తానంటోంది. గత ఏడాది ఫిబ్రవరిలోనే జలశక్తి శాఖ హైపవర్ స్టీరింగ్ కమిటీ అప్పర్ భద్రకు జాతీయ హోదా సిఫారసు చేయగా ఇరిగేషన్ డిపార్టుమెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు గొంతెత్తి కేంద్రాన్ని నిలదీయకపోవడం ప్రభుత్వ లొంగుబాటు ధోరణిని తెలుపుతుంది. ఎక్కడైనాకాని వెనకబడ్డ కరువు ప్రాంతాలకు నీరివ్వడాన్ని ఎవ్వరూ తప్పుపట్టరు. రాజకీయాలు, ఎన్నికల ప్రయోజనాల కోసం మరొకరిని ఎండబెడతామనడం అన్యాయం. న్యాయపోరాటంతోపాటు బిజెపి కుయుక్తులను ఎండగట్టి రాష్ట్ర ప్రభుత్వం అందరినీ కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలి.

మహనీయుల మాట




అత్యధిక శాతం జనాభా నిరుపేదలుగా వున్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

- ఆడమ్ స్మిత్



మౌలిక సమస్యను విస్మరించిన 2023-24 కేంద్ర బడ్జెట్

ప్రజా ప్రభాతం



ప్రభాత్ పట్నాయక్

ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థలో కొట్టవచ్చినట్టు కనిపించే లక్షణం వాస్తవ వినిమయంలో పెరుగుదల అత్యంత హీన స్థాయిలో ఉండడమే. 2019-20 నుండి 2022-23 మధ్య కాలంలో తలసరి వాస్తవ వినిమయంలో పెరుగుదల 5 శాతం కన్నా తక్కువగానే ఉంది. ఇది జిడిపి వృద్ధి రేటు కన్నా తక్కువ. కరోనా మహమ్మారి దెబ్బ నుండి కోలుకున్న తర్వాత వాస్తవ వినిమయంలో కొద్దిపాటి పెరుగుదల కనిపించింది. ఐతే అది ప్రధానంగా పెట్టుబడులు పెట్టడం ఫలితంగా వచ్చిన పెరుగుదల తప్ప వినిమయదారుల నుండి వచ్చినది కాదు. ఇటువంటి పెరుగుదల ఎక్కువ కాలం పాటు నిలిచేది కాదు. ఉత్పత్తి సామర్ధ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడం కాని, మౌలిక వసతులను సంపూర్ణంగా ఉపయోగించుకో గలగడం కాని జరగదు (కారణం: వస్తు వినియోగం పెరగకపోతే అదనంగా ఉత్పత్తి చేయవలసిన అవసరం రాదు. అప్పుడు పూర్తి స్థాపక సామర్ధ్యాన్ని ఉపయోగించడం వీలుకాదు.). దీని ఫలితంగా బ్యాంకులకు రుణాలు సకాలంలో తిరిగిరావు. పారుబకాయిలు పెరుగుతాయి. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం నిలిచిపోతుంది. పైగా దేశ ఆర్థిక వ్యవస్థ మనుగడ కూడా ప్రమాదంలో పడిపోతుంది. ఇక రెండవ అంశం: ఆర్థిక వృద్ధి అనేదే మౌలికంగా సామాన్య ప్రజానీకపు జీవన ప్రమాణాలు మెరుగుపడడం కోసం. ఆ ప్రజల కొనుగోలుశక్తి పెరగనప్పుడు ఈ ఆర్థికవృద్ధి లక్ష్యానికే అర్థం లేకుండా పోతుంది.

అందువలన 2023-24 బడ్జెట్ ముందు ప్రధానంగా ఉండదగిన లక్ష్యం ఆర్థిక వ్యవస్థలో వినిమయాన్ని పెంపొందించడం. అది జరగాలంటే ప్రజా సంక్షేమ రంగాల్లో కేటాయింపులను పెంచాలి. ఉదాహరణకు: ఒకపక్కన దేశంలో ఎఫ్‌సిఐ వద్ద ఆహారధాన్యాల నిల్వలు అలాగే పడివున్నాయి, కాని దేశంలో పేద ప్రజానీకం ఆకలితో కొట్టుమిట్టాడుతున్నారు. వాళ్ళ దగ్గర కొనుగోలుశక్తి లేకపోవడమే దీనికి కారణం. అప్పటికే వాళ్ళు ఆరోగ్య సంరక్షణకి, గృహ వసతికి, బిడ్డల చదువులకు తమవద్దనున్న కొనుగోలుశక్తిని ఖర్చు చేసివున్నారు. అందుచేత వారి కొనుగోలుశక్తిని పెంచాలి. అంటే సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కాని ఈ బడ్జెట్ ఆ పని చేయలేదు సరికదా, సంక్షేమ రంగాలకు గతంలో ఉండిన కేటాయింపులకు సైతం కోతలు పెట్టింది. ఆ విధంగా మిగిల్చిన ధనాన్ని పెట్టుబడి వ్యయాన్ని పెంచడానికి అందుబాటులోకి తెచ్చింది. ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను రూ.60,000 కోట్లకు తగ్గించడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఒక దశాబ్దం క్రితం నాటి కేటాయింపు స్థాయికి ఆ పథకాన్ని తీసుకొచ్చింది.



2023-24 బడ్జెట్ ముందు ప్రధానంగా ఉండదగిన లక్ష్యం ఆర్థిక వ్యవస్థలో వినిమయాన్ని పెంపొందించడం. అది జరగాలంటే ప్రజా సంక్షేమ రంగాల్లో కేటాయింపులను పెంచాలి. ఉదాహరణకు: ఒకపక్కన దేశంలో ఎఫ్‌సిఐ వద్ద ఆహారధాన్యాల నిల్వలు అలాగే పడివున్నాయి. కాని దేశంలో పేద ప్రజానీకం ఆకలితో కొట్టుమిట్టాడుతున్నారు. వాళ్ళ దగ్గర కొనుగోలుశక్తి లేకపోవడమే దీనికి కారణం. అప్పటికే వాళ్ళు ఆరోగ్య సంరక్షణకి, గృహ వసతికి, బిడ్డల చదువులకు తమ వద్దనున్న కొనుగోలుశక్తిని ఖర్చు చేసివున్నారు. అందుచేత వారి కొనుగోలుశక్తిని పెంచాలి. అంటే సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కాని ఈ బడ్జెట్ ఆ పని చేయలేదు సరికదా, సంక్షేమ రంగాలకు గతంలో ఉండిన కేటాయింపులకు సైతం కోతలు పెట్టింది.

2021-22లో ఆ పథకానికి కేటాయించినది రూ.1,12,000 కోట్లు! పైగా కొత్త నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పనులు జరిగినట్టు దాఖలాలను ఇంటర్నెట్ ద్వారా రికార్డు చేయాల్సి వుంది. గ్రామీణ భారతంలో అత్యధిక ప్రాంతంలో ఆ ఇంటర్నెట్ సౌకర్యం లేదు. దీనిని బట్టి ఈ పథకాన్నే మొత్తంగా ఎత్తేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని స్పష్టం ఔతోంది.

దేశంలో 81 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ఆహారధాన్యాలను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రభుత్వం చాలా గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. కాని 2022-23 బడ్జెట్‌తో పోల్చితే ఈ సారి ఆహార సబ్సిడీకి కేటాయింపుల్లో 31 శాతం తగ్గించారు. అలా తగ్గించినదాంట్లో 5 కిలోల ఉచిత ఆహారధాన్యాలను అందించడం అంటే తక్కిన పేదలకు అందాల్సిన ఆహార సబ్సిడీలో మరింత ఎక్కువగా కోత పెట్టడమే. కొందరు పేదల కడుపులు కొట్టి తక్కిప పేదలకు పెట్టడమే. గ్రామీణాభివృద్ధి రంగానికి కేటాయింపులు తగ్గించారు. విద్య, వైద్యం రంగాలకు కేటాయింపుల్లో నామమాత్రపు పెరుగుదల చూపించారు. కాని పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఫలితంగా ఈ రంగాలు వాస్తవంగా గతం కన్నా తక్కువ కేటాయింపులనే పొందనున్నాయి.

ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో వినిమయాన్ని పెంచడానికి వ్యతిరేకతను ప్రదర్శించింది. అంటే పేదలపట్ల వ్యతిరేకతను ప్రదర్శించింది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ వ్యయం పెరుగుదల రేటు జిడిపిలో వృద్ధిరేటు కన్నా తక్కువగా ఉండబోతోంది. ప్రభుత్వ వ్యయం అంటే అందులో రాష్ట్రాలకు చేసే కేటాయింపులు కూడా కలిసే వుంటాయి. 2022-23లో ప్రభుత్వ వ్యయం (సవరించిన అంచనాల ప్రకారం) 15.3 శాతం. అదే 2023-24లో 14.9 శాతం మాత్రమే ఉండబోతున్నది. దాదాపు అదే మోతాదులో ద్రవ్యలోటు కూడా 6.4 శాతం నుండి 5.9 శాతానికి తగ్గనుంది.

వినిమయాన్ని పెంచడానికి ఈ ప్రభుత్వం ఎంత విముఖంగా ఉందో అది రాష్ట్రాలకు చేసే వనరుల బదలాయింపులో కూడా కనిపిస్తోంది. 2021-22లో రూ.4,60,575 కోట్లు రాష్ట్రాలకు బదలాయించారు. అదే 2022-23లో రూ.3,67,204 కోట్లు మాత్రమే కేటాయించారు. కాని సవరించిన అంచనాలు చూస్తే వాస్తవంగా బదలాయించినది రూ.3,07,204 కోట్లు మాత్రమే. ఈ ఏడాది తగ్గిన మొత్తాన్ని కూడా కలిపి 2023-24లో అదనంగా కేటాయించవలసివుండగా, వాస్తవంగా రూ.3,59,470 కోట్లు మాత్రమే కేటాయించారు (ఇక ఇందులో వాస్తవంగా ఎంత బదలాయిస్తారో మరి?). రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు బాధ్యత వహిస్తాయి. ఎప్పుడైతే వాటికి కేటాయింపుల్లో కోత పడిందో, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజాసంక్షేమం విషయంలో వెనకాడతాయి. ఆర్థిక వసరులను ఈ విధంగా కావాలనే కేంద్రం చేతుల్లో మరింత ఎక్కువగా ఉంచుకోవడం ద్వారా ఫెడరల్ వ్యవస్థను కేంద్ర బడ్జెట్ మరింత బలహీనపరుస్తోంది.

కేంద్ర ప్రభుత్వ వ్యయాన్ని జిడిపితో పోల్చినప్పుడు తగ్గించిన ఈ బడ్జెట్ పెట్టుబడి వ్యయంలో బాగా పెంపును చూపించింది. ఈ బడ్జెట్ లో పెట్టుబడి వ్యయం రూ.7.5 లక్షల కోట్ల నుండి రూ.10 లక్షల కోట్లుకు పెరిగింది. ఆ విధంగా చేయడం వలన దేశాన్ని పీడిస్తున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సమర్ధించుకున్నారు. కాని ఆర్థికమంత్రి గారు ఈ సందర్భంలో నాలుగు మౌలికాంశాలను మరిచిపోయినట్టున్నారు. మొదటిది: అదే మొత్తాన్ని ప్రజాసంక్షేమానికి ఖర్చు చేసినా దానివలన దాదాపు అదేస్థాయిలో ఉపాధి కల్పన జరుగుతుంది. రెండవది: ఆ విధంగా ప్రజాసంక్షేమానికి ఖర్చు చేయడం వలన నేరుగా శ్రామిక ప్రజలు లబ్ధి పొందుతారు. బడ్జెట్‌కు ముందురోజే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే శ్రామికుల వేతనాలు వాస్తవంగా తగ్గిపోయాయని అంగీకరించింది. సంక్షేమానికి ఖర్చు పెంచితే ఆ లోపాన్ని సరిచేయగలుగుతారు. మూడవది: ప్రజా సంక్షేమానికి చేసే ఖర్చు ఆర్థిక వ్యవస్థ మీద చేసిన ఖర్చుకి మించి కొన్ని రెట్లు ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. అదే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు చేస్తే ఆ విధమైన ప్రభావం ఉండదు. అంటే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు పెంచడం కన్నా సంక్షేమం మీద ఖర్చు పెంచితే (ప్రస్తుత పరిస్థితుల్లో) ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఎక్కువ ఉపాధి కల్పన జరుగుతుంది. నాలుగవది: పెట్టుబడి వ్యయం కోసం కేటాయించిన దాంట్లో ఎక్కువభాగం యంత్రాల, టెక్నాలజీల కొనుగోళ్ళ కోసం విదేశాలకు తరలిపోతుంది. ఆ మేరకు ఉపాధి కల్పన జరగకుండా ఉంటుంది.

ప్రస్తుత నయా ఉదారవాద శకంలో దిగుమతుల మీద ఆధారపడడం బాగా పెరిగిపోయింది. దానివలన మన దేశంలో యంత్రాల తయారీ, టెక్నాలజీ అభివృద్ధి స్తంభించిపోయాయి. అందుచేత పెట్టుబడి వ్యయాన్ని పెంచినంత మాత్రాన దేశంలో ఉపాధి కల్పన జరిగిపోతుందని భ్రమపడకూడదు. దేశీయంగా ఆ పెట్టుబడి వ్యయాన్ని వినియోగించగలిగిన పరిస్థితి ఉంటే మనదేశంలో ఉపాధి కల్పన పెరుగుతుంది. అంతేకాని విదేశీ దిగుమతులకోసం పెట్టుబడి వ్యయాన్ని ఎక్కువ కేటాయిస్తే ఉపాధి అదనంగా పెరిగేది చాలా స్వల్పమే. నిజంగా ఉపాధి కల్పనను పెంచాలని అనుకుంటే ఆర్థికమంత్రి విదేశీ దిగుమతుల నుండి దేశీయ ఉత్పత్తులకు మరింత ఎక్కువ రక్షణ కల్పించి వుండాల్సింది. కాని దానికి పూర్తి విరుద్ధంగా ఆమె దిగుమతి సుంకాలను చాలా వాటి మీద తగ్గించారు. ఇంతా చేసి ఇదంతా ఉద్యోగాల కల్పన కోసమేనని సమర్ధించుకోవడం కేవలం మోసకారితనం మాత్రమే.

ఇప్పుడు బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయాన్ని బాగా పెంచినందువలన దిగుమతులు పెరుగుతాయి. దాని ఫలితంగా విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు మరింత పెరుగుతుంది. మన రూపాయి విలువను ఎంత తగ్గించినా, ప్రపంచ వ్యాప్త ఆర్థిక మాంద్యం కారణంగా ఎగుమతులలో వృద్ధి లేదు. గత మూడు మాసాల కాలానికి లెక్క వేస్తే మన విదేశీ చెల్లింపులలో లోటు జిడిపిలో 4 శాతాన్ని మించిపోయింది. ఈ పరిస్థితుల్లో ప్రజా సంక్షేమానికి కేటాయింపులను గనుక బాగా పెంచివుంటే ఒకే దెబ్బకు మూడు పిట్టలను ఈ ప్రభుత్వం కొట్టగలిగి వుండేది. ఒకటి: ప్రజల కొనుగోలు శక్తిని పెంచివుండేది. రెండు: ఉపాధి కల్పన పెరిగివుండేది. మూడు: విదేశీ చెల్లింపుల లోటును అదుపులో ఉంచగలిగేది. కాని ఆ మార్గాన్ని ఈ ప్రభుత్వం ఎంచుకోలేదు.

ఇంకొక విషయాన్ని కూడా ఇక్కడ చెప్పాలి. దేశంలో ఆదాయాల్లో, సంపదలో అసమానతలు బాగా పెరిగిపోయాయి. అందువలన సంపన్నులు కట్టే పన్నులు బాగా పెరుగుతాయి. జిడిపితో పోల్చితే పన్నులద్వారా వచ్చే ఆదాయం లో పెరుగుదల ఉండాలి. ఒకవేళ సంపద పన్ను విధించి వుంటే ఈ పెరుగుదల ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఆ విధంగా చేయకపోయినప్పటికీ, పన్నురాబడి గణనీయంగా పెరగాలి. కాని, ఈ బడ్జెట్‌లో ఆదాయాన్ని పెంచే చర్యలను వేటినీ ప్రతిపాదించలేదు.


కొన్ని వేతన తరగతుల వారికి ఆదాయపు పన్నులో రాయితీలను ఈ బడ్జెట్‌లో ప్రకటించారు. కొంత ఆదాయాలు పొందుతున్నవారికి రాయితీలను ప్రకటించిన ఈ ప్రభుత్వం అంతకన్నా తక్కువ స్థాయి ఆదాయాలు వస్తున్న పేదలకు సంక్షేమంలో కోతలు పెట్టడాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? ఇది ప్రభుత్వ వక్ర దృష్టికి అద్దం పడుతోంది.

మౌలిక వసతుల కల్పన కోసం చేసే ఖర్చు నేరుగా ఆశ్రిత పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చుతుంది. అందుకే ఆ క్రోనీలకు మౌలిక వసతుల కల్పన అంటే అంత ఆసక్తి. ఈ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను మొత్తంగా ముందుకు తీసుకుపోయే ఆలోచనతో లేదు. కార్మికవర్గ ప్రయోజనాలు అసలే దాని దృష్టిలో లేవు. ఆశ్రిత పెట్టుబడిదారుల ప్రయోజనాలకే పెద్ద పీట వేసింది. దానికే ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.

(సరళానువాదం)

సమస్య

గిరిజన ప్రాంతాల్లో హైడ్రో బాంబు



బోనంగి చిన్నయ్య పడాల్

అల్లూరి జిల్లా చింతపల్లి మండలం ఎర్రవరం, అనంతగిరి మండలం పెదకోట, చిట్టంపాడు, గుజ్జెలి ప్రాంతాల్లో సుమారు 5500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. దీనివల్ల పచ్చని అడవి జలసమాధి అయ్యే ప్రమాదముంది. ఆంధ్రప్రదేశ్ నూతన పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెట్ క్యాప్)ను నోడల్ ఏజెన్సీగా ఏర్పాటు చేసి కార్పొరేట్ కంపెనీలకు అటవీ సంపదను దోచిపెట్టడానికి ఆ ప్రాంతాల్లో 8 డ్యామ్‌లు నిర్మించనున్నారు.

గిరిజన ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణానికి నెట్‌క్యాప్ సంస్థను నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. ఇంధనశాఖ వారు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే ప్రాంతాల్లో గత 2 సంవత్సరాలుగా రహస్యంగా సర్వే నిర్వహించారు. పర్యాటకులు, పోలీసులు, అటవీశాఖ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తదితర పేర్లతో ఫీజబిలిటీ రిపోర్టు రూపొందించడానికి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించారు. కమ్యూనికేషన్‌లో వెనుకబడిన గిరిజన ప్రాంతంలో సెల్ టవరు ఏర్పాటు చేస్తామని గిరిజనులకు మాయమాటలు చెప్పి సర్వే నిర్వహించారు.

మోడీ రాకతో హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రకటన

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో డిసెంబర్ మొదటి వారంలో పర్యటించారు. ఆ తర్వాతే జగన్ క్యాబినెట్ అదానీ గ్రీన్ ఎనర్జీకి హైడ్రో పవర్ ప్రాజెక్టు అప్పగించాలని నిర్ణయించింది. 2023 బడ్జెట్‌లో నేషనల్ గ్రీన్ ఎనర్జీకి రూ.19,500 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రహదారి, భూమి ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పించాలని, ప్రాజెక్టు ఏర్పాటుకు కొనుగోలు చేసే నిర్మాణ యంత్రాల సామాగ్రిపై 100 శాతం జిఎస్టీ మినహాయింపు ఇవ్వాలని కార్పొరేట్ సంస్థల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది. సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంలో భాగంగా పంపు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టుకు అవసరమైన ప్రోత్సాహకాల కోసం కార్పొరేట్ సంస్థలు తహతహలాడుతున్నాయి.



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో డిసెంబర్ మొదటి వారంలో పర్యటించారు. ఆ తర్వాతే జగన్ క్యాబినెట్ అదానీ గ్రీన్ ఎనర్జీకి హైడ్రో పవర్ ప్రాజెక్టు అప్పగించాలని నిర్ణయించింది. 2023 బడ్జెట్‌లో నేషనల్ గ్రీన్ ఎనర్జీకి రూ.19,500 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రహదారి, భూమి ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పించాలని, ప్రాజెక్టు ఏర్పాటుకు కొనుగోలు చేసే నిర్మాణ యంత్రాల సామాగ్రిపై 100 శాతం జిఎస్టీ మినహాయింపు ఇవ్వాలని కార్పొరేట్ సంస్థల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది.

గిరిజన జీవనం విధ్వంసం

హైడ్రో ప్రాజెక్టు ప్రాంతంలో అటవీ వ్యవసాయ ఉత్పత్తులు సేకరించుకొని గిరిజనులు జీవిస్తున్నారు. కాఫీ, పైనాపిల్, కమలా, బత్తాయి, జీడిమామిడి, చింతపండు మొదలగు ఉత్పత్తులే ప్రధాన ఆర్థిక వనరులు. పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి దిగువ ఎగువ డ్యామ్‌లు నిర్మాణం ద్వారా అటవీ, పోడు, సాగు భూములు జలసమాధి కానున్నాయి. 10 పంచాయితీ పరిధిలలో సుమారు 20 వేల ఎకరాలు, 97 గ్రామాల్లో 15 వేల మంది ప్రజలు నిర్వాసితులవుతారు. ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు దిగువ ప్రాంతాన తాండవ రిజర్వాయరు, పెదకోట దిగువ ప్రాంతాన రైవాడ రిజర్వాయర్ కింద సాగు, తాగునీరును వినియోగస్తున్న వారు వేలాది మంది వున్నారు.

ఎస్టీ కమిషన్ అనుమతి లేదు

భారత రాజ్యాంగం గిరిజన హక్కులు, చట్టాలకు రక్షణ కవచంగా ఉంది. 5వ షెడ్యూల్డ్ ఏరియాలో మేజర్, మైనర్ ప్రాజెక్టుల నిర్మాణానికి జాతీయ ఎస్టీ కమిషన్ అనుమతి పొందాలని ఆర్టికల్ 338లో పేర్కొంది. హైడ్రో పవర్ ప్రాజెక్టు 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. కానీ రాజ్యాంగ నిబంధనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటించలేదు.

అటవీ, గిరిజన చట్టాల ఉల్లంఘన

ఫారెస్టు, షెడ్యూల్డు ప్రాంతంలో ప్రత్యేకమైన చట్టాలున్నాయి. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం అటవీ ప్రాంతంలో అటవీయేతర కార్యకలాపాలకు అటవీ హక్కుల కమిటీ ఆమోదం తప్పనిసరి. కానీ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల్లో సర్వే నిర్వహణకు గాని, నిర్మాణానికి గాని సుమారు 15 అటవీ హక్కుల కమిటీల నుండి ప్రభుత్వం అనుమతి పొందలేదు. పంచాయితీ రాజ్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ (పీసా) చట్టం నిబంధనలు-2011 ప్రకారం పీసా కమిటీలను 2014లో ప్రభుత్వం నియమించింది. వాటి కాలపరిమితి 5 సంవత్సరాలు మాత్రమే. 2019 చివరి నాటికి పీసా కమిటీ కాలపరిమితి పూర్తయినప్పటికీ నేటికీ పునరుద్ధరణ చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగానే గిరిజన ప్రాంత సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్ర పాలకులు చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వం పీసా కమిటీని పునరుద్ధరించి గ్రామసభ ఆమోదం తప్పనిసరిగా పొందవలసి వుంది. గిరిజన శాసన సభ్యులతో రాజ్యాంగం ద్వారా నియమితమైన గిరిజన సలహా మండలి (టిఏసి)లో కూడా చర్చించలేదు. గిరిజన మంత్రి చైర్మన్‌గా వుంటూ మౌనం వహిస్తున్నారు. పాడేరు ఎమ్మెల్యే, టిఏసి సభ్యురాలు భాగ్యలక్ష్మి సైతం వైసిపి ప్రజాప్రతినిధుల సమావేశంలో కార్పొరేట్ సంస్థలకు మద్దతు ఇవ్వాలని కోరడం దారుణం.

బాక్సైట్ తరహాలో హైడ్రో పవర్ ప్రాజెక్టు

నాడు చంద్రబాబు, వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఎపిఎండిసి ని నోడల్ ఏజెన్సీగా ఏర్పాటు చేసి బాక్సైట్ దోచిపెట్టడానికి రస్‌అల్‌ఖైమాతో అక్రమ ఒప్పందం చేసుకున్నారు. అయితే గిరిజన హక్కులు, చట్టాలతో పాటు తమ అస్తిత్వాన్ని రక్షించుకోవడానికి గిరిజనులు నిర్వహించిన పోరాటాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తలొగ్గింది. 'జి.ఓ నెం.97 రద్దుపై అంతర్జాతీయ న్యాయ స్థానంలో విచారణ కొనసాగుతోంది. బాక్సైట్ ఒప్పందం గిరిజన హక్కులు, చట్టాలకు విరుద్ధమ'ని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే జి.ఓ నెం.97 రద్దు సందర్భంగా ప్రకటించారు. గిరిజన మనోభావాలను వైసిపి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. నేడు అదే ప్రభుత్వం 2022 డిసెంబర్ 13న హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. అదానీ గ్రీన్ ఎనర్జీ, షిరిడి సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ కడప వారికి అప్పనంగా గిరిజన ప్రాంత సహజ సంపదను దోచిపెడుతున్నారు.

పాఠాలు నేర్వరా!

జోలాపుట్, మాచ్‌ఖండ్, సీలేరు తదితర ప్రాంతాల్లో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సుమారు 25 వేల మంది గిరిజనులు నిరాశ్రయులయ్యారు. సర్వస్వం కోల్పోయారు. మైదాన ప్రాంతాల్లో వలస కూలీలుగా మారిపోయారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని రావికమతం, వి.మాడుగుల, దేవరాపల్లి తదిరత నాన్‌షెడ్యూల్డ్ ఏరియా ప్రాంతాల్లో వలస వెళ్లారు. ఉద్యోగం కావాలని స్థానిక గిరిజనులు పోరాడుతున్నారు. పవర్ ప్రాజెక్టు పక్క గ్రామాలకు కూడా ప్రభుత్వం విద్యుత్ అందించలేదు. ఉపాధి కల్పన, అభివృద్ధి పేరుతో మోసపూరిత ప్రకటనలను ప్రభుత్వం మానుకోవాలి.

ప్రజా ఉద్యమంతోనే ...

గిరిజనుల మనోభావాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్టును రద్దు చేయాలని ఇప్పటికే గిరిజన సంఘం ఉద్యమం నిర్వహిస్తున్నది. కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఉద్యమంలో కలిసి వస్తున్నాయి. గిరిజన ప్రయోజనాలు కాపాడడానికి, జీవన వైవిధ్య రక్షణకు, హక్కులు, చట్టాల పరిరక్షణకు విశాల ఐక్య ప్రజాఉద్యమమే శరణ్యం.

(వ్యాసకర్త : హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ కన్వీనర్, సెల్ : 9440896147)

జనవాక్యం

అదానీ వ్యవహారం చర్చించాల్సిందే

భారతీయ పారిశ్రామికవేత్త అదానీ వ్యవహారం నేడు దేశాన్ని కుదుపుతోంది. పార్లమెంటు ఉభయసభలు ఆ వ్యవహారంపై చర్చ కోసం పట్టుబడుతున్న ప్రతిపక్షాలు, అవసరం లేదంటున్న అధికార పక్షాల వైఖరి వల్ల ఏ చర్చలూ జరగకుండానే వాయిదాలు పడుతున్నాయి. స్టాక్ మార్కెట్ విపరీతమైన కుదుపులకు లోనవుతుంది. అదానీ సంస్థల్లో షేర్ల ధరలు పతనంతో కోట్లాది రూపాయలు ఆవిరౌతున్నాయి. ఆ షేర్లలో మదుపుపెట్టిన కోట్లాది మంది నష్టపోతున్నారు. దేశ సంపద ఆవిరి అవ్వడమే కాకుండా విదేశీ, స్వదేశీ మదుపరుల్లో మన మార్కెట్‌పై నమ్మకం సడలే అవకాశం ఉంది. అది ఆర్థిక వ్యవస్థకు మరింత చేటు. అదానీ వ్యవహారంలో మనలాంటి సామాన్యులకు తెలిసినదానికన్నా తెలియనిదే ఎక్కువ. అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ అదానీ పరిశ్రమల విలువ ఎదుగుదలలో కుంభకోణం ఉంది అంటూ కొన్ని ఆధారాల్ని బయటపెట్టింది. ఈ దేశపు చట్టాలకు వ్యతిరేకంగా విదేశాల్లో కొన్ని షెల్ కంపెనీలను ఏర్పరిచి, వాటి ద్వారా లావాదేవీలు జరిపి,షేర్ ధరల్ని ఇబ్బడి ముబ్బడిగా (ఓవర్ వేల్యూ) పెంచి, మళ్ళీ వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి మరింతగా రుణాల్ని పొందినట్టు ఆరోపణ. తద్వారా గోరంత హామీ చూపించి కొండంత రుణాలు పొందినట్టు అభియోగం. ఈ తరహా కార్యకలాపాల్ని నియంత్రించాల్సిన సెబీ గానీ, పర్యవేక్షించిన సంస్థలు గానీ జవాబు చెప్పాల్సిన తీవ్ర అభియోగాలు. అదానీ సంస్థలు కూడా తీర్చాల్సిన సందేహాలు. ఆయా జవాబుదారీ వ్యవస్థలు సమాధానాలతో ముందుకు రానంతవరకూ ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజాధనం లక్షల కోట్ల మేరకు ఆవిరి అయిపోతుంది. బ్యాంకులు మునిగిపోవడమే కాకుండా మదుపరుల విశ్వాసం కోల్పోయి మార్కెట్ కూడా నష్టపోతుంది. ప్రభుత్వం స్పందించాలి. నిజానిజాలు తేల్చేలా చర్యలు తీసుకోవాలి.

- డా.డి.వి.జి.శంకర రావు, మాజీ ఎంపీ, పార్వతీపురం.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

భారీగా పెరిగిన 71మంది ఎంపిల ఆస్తులు

- 2009నాటితో పోల్చితే పెరుగుదల 286 శాతం
- మొదటి..రెండు స్థానాల్లో బిజెపి ఎంపీలు : ఎడిఆర్ నివేదిక



న్యూఢిల్లీ : 2009 తర్వాత ఎంపీగా గెలిచినవారిలో 71 మంది ఆస్తులు, సంపదను పెద్ద మొత్తంలో పోగేసుకున్నారని 'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. ఆస్తుల్లో సగటు పెరుగుదల 286శాతముందని నివేదిక పేర్కొంది. ఆస్తులు భారీ ఎత్తున పెంచుకున్న వారిలో బీజేపీ ఎంపీలు రమేశ్ చందప్ప, పి.సి.మోహన్ మొదటి, రెండు స్థానాల్లో ఉన్నారని నివేదిక పేర్కొంది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రమేశ్ చందప్ప ఆస్తులు 2009లో రూ.1.18కోట్లు. 2014నాటికి రూ.8.94 కోట్లు కాగా, 2019నాటికి తన ఆస్తులు రూ.50.14కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో ఆయన పేర్కొన్నారు. ఈ గణాంకాల ప్రకారం ఆయన ఆస్తుల్లో పెరుగుదల 4189శాతముందని నివేదిక విశ్లేషించింది.

కర్నాటకలోని బీజాపూర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన చందప్ప 2016-19 మధ్యకాలంలో కేంద్ర సహాయమంత్రిగా ఉన్నారు. ఆస్తుల్లో భారీ పెరుగుదల ఉన్న టాప్-10 ఎంపీల్లో కర్నాటకకు చెందిన మరో ఎంపీ పి.సి.మోహన్ రెండోస్థానంలో ఉన్నారు. బెంగుళూరు సెంట్రల్ స్థానం నుంచి గెలుపొందిన ఆయన తనకు రూ.5.37 కోట్ల ఆస్తులున్నాయని 2009లో ప్రకటించారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం, 10ఏండ్లలో ఆస్తుల విలువ రూ.75.55కోట్లకు చేరుకుంది. ఆస్తులు, సంపద పెరుగుదల 1306శాతముందని నివేదిక అభిప్రాయపడింది. అలాగే బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీ ఆస్తులు రూ.4.92 కోట్ల నుంచి రూ.60.32 కోట్లకు పెరిగింది. శిరోమణి అకాలీదళ్ ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ ఆస్తులు రూ.60.31 కోట్ల నుంచి రూ.218 కోట్లకు చేరుకుంది. ఎన్సీపీ నాయకురాలు సుప్రియాసూలే ఆస్తులు రూ.51 కోట్ల నుంచి రూ.140కోట్లకు పెరిగింది. ఇలా 71మంది ఎంపీల ఆస్తుల్లో సగటు పెరుగుదల 286శాతముందని ఏడీఆర్ విశ్లేషించింది.

6,650 మంది ఉద్యోగులపై వేటు వేయనున్న డెల్ కంపెనీ

వాషింగ్టన్ : ప్రముఖ టెక్ కంపెనీ డెల్ టెక్నాలజీస్ సుమారు 6,650 ఉద్యోగులను తొలగించనున్నట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదిక సోమవారం తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీ శ్రామికశక్తిలో ఈ తొలగింపు 5 శాతం ఉండనున్నట్లు వెల్లడించింది. భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొనడంతో కంపెనీ పరిస్థితులు క్షీణిస్తున్నాయని.. దీంతో ఈ చర్యలు తీసుకోవాల్సివచ్చిందని డెల్ వైస్ ఛైర్మన్, కో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ క్లార్క్ పేర్కొన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. 2022 నాలుగవ త్రైమాసికంలో వ్యక్తిగత కంప్యూటర్(పిసి) షిప్‌మెంట్లు 37 శాతం పడిపోయాయని ఐడిసి తెలిపింది. 2021లో ఇదే సమయంలో ప్రధాన కంపెనీలతో పోలిస్తే.. డెల్ 37 శాతం క్షీణత నమోదైంది. డెల్ కన్నా ముందు 'హెచ్‌పి' గత నవంబరులో 6,000 మందిని, సిస్కో సిస్టమ్స్ 4,000 మందిని తొలగించాయి.

ఐక్య పోరాటాలతో 'ఉక్కు'ను కాపాడుకుంటాం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ఐక్య పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో - కన్వీనర్ జె.అయోధ్యారామ్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 725వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ సిఐఎస్‌ఎఫ్ విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పరిరక్షణ విషయమై కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. రచయిత్రి దేవి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పోరాటం ఉక్కు చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని తెలిపారు. రచయితల తరఫున ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని అన్నారు. ఉక్కు దీక్షలకు ప్రజా రచయితల వేదిక (ప్రవే) జాతీయ అధ్యక్షురాలు మల్లేశ్వరి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాత్యాయని విద్మహే, ప్రముఖ వకీలు జహూరా, శాంతి ప్రబోధ, అరుణ జ్యోతి, తిరునగరి దేవకి మద్దతు తెలిపారు.

ఈక్వెడార్ ఎన్నికల్లో 80.74 శాతం ఓటింగ్

క్విటో : ఈక్వెడార్ ఎన్నికల్లో 80.74 శాతం ఓటింగ్ నమోదైంది. ఆదివారం జరిగిన మునిసిపల్, స్థానిక ఎన్నికలు, ప్రజాభిప్రాయ సేకరణలో 80.74 శాతం మంది ఓటింగ్‌లో పాల్గొన్నారని ఈక్వెడార్ నేషనల్ ఎలక్టోరల్ కౌన్సిల్ (సిఎన్ఇ) అధ్యక్షులు డయానా అటమైంట్ ప్రకటించారు. ఈ ఎన్నికల రోజు అధిక శాతం పోలింగ్‌తో విజయవంతంగా ముగిసిందని ఎన్నికల సంఘం కమాండ్ పోస్ట్ నుండి చేసిన ప్రసంగంలో అటమైంట్ తెలిపారు. ఎన్నికలు ముగిసిన అనంతరం ఐదుగంటల సమయంలో ఈ ప్రకటన చేశారు. ఓట్ల లెక్కింపు రెండు గ్రూపులుగా జరుగుతుందని, మొదటిది మేయర్, గవర్నర్ పదవుల కోసం, రెండవది రెఫరెండం లెక్కింపు అని అన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే 'అప్పర్ భద్ర'

- 13న కలెక్టరేట్ వద్ద నిరసన
- ఎపి రైతు సంఘం రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి




రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కె.ప్రభాకర్‌రెడ్డి, హాజరయిన మేధావులు, ఆయా సంఘాలు, పార్టీల నాయకులు

కర్ణాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.5300 కోట్లు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 13న కర్నూలు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన సోమవారం కర్నూలులోని కార్మిక కర్షక భవన్‌లో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు తుంగభద్ర ప్రధాన వనరు అని, అప్పర్ భద్రకు నిధులు కేటాయించడం ఈ మూడు జిల్లాల సాగునీటి వనరులను దెబ్బతీయటమేనని తెలిపారు. ఇది ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించడమే తప్ప మరొకటి కాదన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే అప్పర్ భద్రకు నిధులు కేటాయించారని పేర్కొన్నారు. రాయలసీమ అభివృద్ధికి నిధులు ఇవ్వకపోగా తుంగభద్రను ఎడారిగా మార్చే కుట్రను మోడీ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాబోయే కాలంలో మూడు జిల్లాల్లోని పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకుని కార్యాచరణతో ముందుకెళ్లాలని సూచించారు. రైతు సంఘం సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో బిజెపికి చిత్తశుద్ధిలేదని అన్నారు. ఆర్థికవేత్త మన్సూర్ రెహమాన్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో 14 కరువు జిల్లాలున్నా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కర్ణాటకకు నిధులు కేటాయించారని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ అప్పర్ భద్రకు నిధులు కేటాయించడంపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.మహేశ్వరరెడ్డి, రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురు శేఖర్, కాంగ్రెస్ నాయకులు పోతుల శేఖర్, జనసేన నాయకులు హర్షద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెవి.నారాయణ, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగన్న తదితరులు పాల్గొని మాట్లాడారు.

ఆశా మాలవ్యకు రూ.10 లక్షలు ప్రోత్సాహకం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



సైకిల్‌పై దేశాన్ని చుట్టి వస్తున్న మధ్యప్రదేశ్‌లోని రాజఘర్ జిల్లా నతారామ్ గ్రామానికి చెందిన పర్వాతారోహకురాలు ఆశా మాలవ్య సిఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె లక్ష్యం నెరవేరాలని ఆకాంక్షించిన సిఎం రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆశా మాలవ్య మాట్లాడుతూ.. మహిళా భద్రత, మహిళా సాధికారత అంశాలను విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు దేశ వ్యాప్తంగా ఒంటరిగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆమె సిఎంకు వివరించారు. దేశంలో మహిళలకు పూర్తి భద్రత ఉందని, ప్రపంచానికి చెప్పాలనుకుంటున్నానని అన్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం దిశ యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. తాను తిరుపతి నుంచి రాష్ట్రంలో ప్రవేశించానని, తనకు ప్రత్యేక రక్షణ కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, సిఎంఒ అధికారులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ICICI Bank
రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్‌హల్లి హొసూర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం.	రుణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారులు యొక్క పేర్లు మరియు లోన్ ఎకౌంట్ నెంబరు	ఆస్తుల యొక్క అడ్రస్/ సెక్యూర్ ఆస్తులు/అమలు చేసిన ఆస్తులు	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	ఎన్. ప్రభాకర్‌రెడ్డి/బి మాధవీలత/ డో.నం.లు. 125 సి ఎ 130 ఎ బి2 131 సి ఎ 131 సి బి రావిపాడు పంచాయతీ నరసరావుపేట నుండి నకరికల్లు రాష్ట్ర హైవే డో.నం.లు. 125 సి ఎ 130 ఎ బి2 131 సి ఎ 131 సి బి రావిపుడి జీల్ డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్ గుంటూరు-522601/ **LBGTR00005334351/ LBNAR00005179887**	ఆస్తి యొక్క షెడ్యూల్: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, దిట్టో ఉపజిల్లా, నరసరావుపేట మండలంలో రావిపాడు గ్రామం మరియు రావిపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ ఏరియా డో.నం.125/సి-ఎ విస్తీర్ణం ఎసి. 0.42 సెంట్లు, డో.నం.130/ఎ-బి2 విస్తీర్ణం ఎసి. 1.96 సెంట్లు, డో.నం.131/సి-ఎ విస్తీర్ణం ఎసి. 0.73 సెంట్లు, డో.నం.131/సి-బి విస్తీర్ణం ఎసి. 0.51 సెంట్లు. నాలుగు డో.నం. స్థలం కలిగి ఉన్న ఎసి. 0.62 సెంట్లు. స్థలం హద్దులు: తూర్పు: దొడ్డ ఏడుకొండలు యొక్క స్థలం, దక్షిణం: వల్లూరు నసరయ్య యొక్క స్థలం, పడమర: యద్దనపల్లి చిన్న అంతయ్య యొక్క స్థలం, ఉత్తరం: హై వే రోడ్డు. ఈ సరిహద్దుల స్థలం విస్తీర్ణం ఎసి. 3.62 సెంట్లు. లేదా 1.465 హెక్టార్లు.	10.11.2022 Rs. 1,47,74,691/-	08.09. 2022

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 07 ఫిబ్రవరి, 2023,
ప్రదేశం: గుంటూరు.
ఆధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

Canara Bank
A Government of India Undertaking
Syndicate
ఏఆర్ఎం శాఖ, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీసు బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026. ఫోన్: 040-27725259, 27725260/83/85,
E MAIL : cb2752@canarabank.com

అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూలు 8(6)& 6(2)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన సిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని అధీకృత అధికారి, ఏఆర్ఎం శాఖ చేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది మరియు మెసర్స్ జ్యోతి టొబాకో కంపెనీ నుండి కెనరా బ్యాంకుకు బాకీయున్న మొత్తాలు 31.01.2023 నాటికి (కాంట్రాక్చువల్ బకాయిలతో) రూ.10,48,45,982.36 పై.లు (రూపాయలు పది కోట్ల నలభై ఎనిమిది లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై రెండు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) లను రికవరీచేయుట కొరకు 22.02.2023న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే" పద్ధతిన విక్రయించబడుతుంది. దాని యజమానులు& హామీదారులు 1. శ్రీ ధూళిపాల శ్రీనివాస రావు (ప్రొప్రైటర్), తండ్రి కీ॥శే॥ డి. వేంకటేశ్వర్లు, 2. శ్రీమతి ధూళిపాల మహాలక్ష్మి (భార్య, కీ॥శే॥ శ్రీ ధూళిపాల వేంకటేశ్వర్లు యొక్క చట్టబద్ద వారసులు(హామీదారు), 3. శ్రీ ధూళిపాల శ్రీనివాస రావు (కుమారుడు, కీ॥శే॥ శ్రీ ధూళిపాల వేంకటేశ్వర్లు యొక్క చట్టబద్ద వారసులు (హామీదారులు) 4. శ్రీ ధూళిపాల శంకర్ (కుమారుడు, కీ॥శే॥ శ్రీ ధూళిపాల వేంకటేశ్వర్లు యొక్క చట్టబద్ద వారసులు (హామీదారులు) 5. శ్రీమతి ధూళిపాల మహాలక్ష్మి (హామీదారు) భర్త కీ॥శే॥ డి. వేంకటేశ్వర్లు.

ఇ-వేలం తేది& సమయం: 22.02.2023, ఉ॥ 11.30గం.ల నుండి మ॥ 12.30గం.లు వరకు
(అమ్మకం ముగించు వరకు ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేది: 20.02.2023 సా॥ 5:00గం.లు.

ఆస్తి వివరాలు& పూర్తి వివరణ:


ప్రత్తిపాడు రిజిస్ట్రార్ పరిధిలో సేల్ డీడ్ పత్రం నం.59/2011 తేది: 05.01.2011 ప్రకారం కీ॥శే॥ శ్రీ ధూళిపాల వేంకటేశ్వర్లు పేరున ఉన్న, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, చౌడవరం గ్రామం& గ్రామపంచాయతి-పిన్-522019 వద్ద ఎన్‌హెచ్-5 దగ్గర, 4700చ.గ.ల విస్తీర్ణంతో ఐటిసి బొమ్మిడాల గోడౌన్ వెనుక వైపున గల సర్వే నం.95లో ఎసి షీట్ షెడ్& ఇతర సివిల్ పనులతో ల్యాండ్ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: పొలిమేర డొంక, దక్షిణం: బి.రాజా శ్రీనివాస్ ఆస్తి, తూర్పు: రామినేని రామకృష్ణ ఆస్తి, పడమర: శంకర్ డొంక.

రిజర్వు ధర: రూ.1,19,60,000/- ధరావత్తు (ఇఎండి): రూ.11,96,000/-

బ్యాంకుకు తెలిసి నంత వరకు రుణభారాలు ఏవీ లేవు., అయితే బిడ్డరుదారులు ఆస్తిపై రుణభారాలు & టైటిల్ గురించి స్వంత విచారణ జరుపుకోవలెను మరియు ఇ-వేలంలో పాల్గొనవలెను. అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు దయచేసి కెనరా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఇవ్వబడిన "ఇ-వేలం" లింకును చూడండి లేదా సంప్రదించండి: అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఏఆర్ఎం శాఖ వారిని ఫోన్: 040-27725283, 27725285 పై ఏదేని పని దినమున పనివేళల్లో సంప్రదించవచ్చును.

గమనిక: ఎ) రిజర్వు ధరలో 10% ధరావత్తు మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఏఆర్ఎం శాఖ పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపేనా డిపాజిట్‌చేయవలెను లేదా కెనరా బ్యాంక్, ఏఆర్ఎం శాఖ, హైదరాబాద్ **ఖాతా నం.209272434 (ఇంటర్‌బ్యాంక్ ట్రాన్స్‌ఫర్‌గా చెల్లించు విధానంను ఎంపికచేయండి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: సిఎన్ఆర్‌బి0002752** యొక్క ఖాతాకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్‌చేయవలెను. బి) **ఆస్తిని అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో 09.02.2023న ఉ॥ 11:00గం.లు మరియు సా॥ 4:00గం.ల మధ్య పరిశీలించవచ్చును.** సి) పై పేర్కొన్నట్లుగా రిజర్వు ధర తో మొదలు వేలం ప్రారంభమవుతుంది. బిడ్డరుదారులు తమ ఆఫర్లను రూ.1,00,000/-ల గుణాంకాలల్లో వారి ఆఫర్లను మెరుగుపరుచుకోవచ్చును. గరిష్ట బిడ్ (రిజర్వు ధరకు పై బడి)ను దాఖలుచేస్తారో అట్టి బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది. సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా దాని ఆమోదం ప్రాతిపదికన, గెలుపొందిన బిడ్డరుదారు పేరున అమ్మకం ఆమోదించబడుతుంది. డి) **వేలం ప్రదేశం: కెనరా బ్యాంక్, ఏఆర్ఎం శాఖ, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీసు బిల్డింగ్, ఎంసిహెచ్ నం: 10-3-163 & 10-3-163/ఎ, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500 026.**

తేది: 04.02.2023, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



రైతులతో కలిసి భోజనం చేస్తున్న మిర్చి యార్డు చైర్మన్

మిర్చి యార్డులో రైతులకు ఉచిత భోజనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో రైతులకు ఉచిత భోజన పథకాన్ని యార్డ్ చైర్మన్ చంద్రగిరి ఏసు రత్నం సోమవారం ప్రారంభించారు. యార్డులో రైతులు, కమిషన్ ఏజెంట్లు, హమాలీలు, ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. రైతులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేస్తామన్నారు. తాము తరచుగా భోజనం నాణ్యతను తనిఖీ చేస్తామని, ఏమైనా తేడా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, యార్డు కార్యదర్శి ఐ. వెంకటేశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్రిక్తతలు రెచ్చగొట్టవద్దు !

అమెరికాను కోరిన చైనా

బీజింగ్ : అమెరికా గగనతలంలో ఎగురుతున్న చైనా మానవ రహిత బెలూన్‌ను కూల్చివేయడంపై చైనా సోమవారం స్పందించింది. చైనా ప్రయోజనాలను దెబ్బ తీసే చర్యలు చేపట్టవద్దని లేదా ఉద్రిక్తతలను పెచ్చరిల్లేలా చేయవద్దని అమెరికాను చైనా కోరింది. ఆ మానవ రహిత బెలూన్ పౌర ప్రయోజనాలకు ఉద్దేశించినదేనని, ప్రమాదవశాత్తూ అమెరికా గగనతలంలోకి ప్రవేశించిందని చైనా పేర్కొంది. అమెరికా పాల్పడిన ఈ చర్యను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, నిరసన తెలియజేస్తోందని చైనా ఉప విదేశాంగ మంత్రి జీ ఫెంగ్ పేర్కొన్నారు. చైనాలోని అమెరికా ఎంబసీ వ్యాఖ్యలకు స్పందనగా ఈ ప్రకటన వెలువడింది. తాజా పరిణామాలను, అక్కడి పరిస్థితిని చైనా ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని పేర్కొంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు సుస్థిరపడేందుకు ఇండోనేషియాలోని బాలీలో ఇరు దేశాల నేతలు సమావేశమైనప్పటి నుండి చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతి తాజాగా అమెరికా తీసుకున్న చర్య వల్ల తీవ్రంగా దెబ్బతిందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. గతంలో ఇరు దేశాల మధ్య వున్న ఉద్రిక్తతలను మరింత పెచ్చరిల్లలా చేయవద్దని పేర్కొంది.

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
VISTAAR FINANCE
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.59& 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎం, 2వ స్టేజి, బెంగళూరు 560076. www.vistaarfinance.com

అనుబంధం 4 (రూలు 8(1) చూడండి
స్వాధీనతా ప్రకటన (స్థిరాసి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది 20.05.2022 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, **రుణగ్రహీతలు శ్రీ/శ్రీమతి బోయిజు కాలకోటి & శ్రీ/శ్రీమతి స్వరూపారాణి కాలకోటి** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా వాస్తవంగా చెల్లించు వరకు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **రుణ ఖాతా నం. 0176ఎస్‌బిఎంఎల్00608 పై 12.05.2022 నాటికి రూ.51,16,360.19పై.లు (రూపాయలు యాభై ఒక లక్షల పదహారు వేల మూడు వందల అరవై మరియు పందొమ్మిది పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **6 ఫిబ్రవరి 2023న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** వాస్తవంగా చెల్లించు వరకు తదుపరి వడ్డీడ& ఇతర చార్జీలు మొ॥వాటితోసహా **12.05.2022 నాటికి రూ.51,16,360.19పై.లు (రూపాయలు యాభై ఒక లక్షల పదహారు వేల మూడు వందల అరవై మరియు పందొమ్మిది పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించుటకులోబడి ఉంటుంది. రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలకు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తి వివరణ: ఐటం నం.1: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, మంగళగిరి మున్సిపల్ ఏరియా, వార్డు నం.5, డోర్ నం.5-560, డి.నం.207/1 లో గల 252చ.గ.ల విస్తీర్ణపు సైటు గల ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు: తత్గారామ్ సుధ్స్ సైట్, పడమర: బుల్లా నారాయణ రావు సైటు మరియు నందిగామ వసంత రావు సైటు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: కొలకోటి జాన్ బాబు సైటు.

ఐటెం నం.2: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, మంగళగిరి మున్సిపల్ ఏరియా, వార్డు నం.5, డోర్ నం.5-559ఎ, డి.నం.209/1సి, అసెస్మెంట్ నం.1023008581 లో గల ఆర్‌సిసి రూఫ్ట్ గ్రౌండ్ & మొదటి అంతస్తు భవనముతో 100.5చ.గ.లు లేదా 84.02చ.మీ.ల విస్తీర్ణపు సైటు గల స్థిక ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: బొకిరాల జయ రావు సైటు, ఉత్తరం: బేతపుడి సామేలు, దక్షిణం: కొలకోటి బిక్షుతులు సైటు.

తేది: 06.02.2023
ప్రదేశం: గుంటూరు
అధీకృత అధికారి
విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

ఎయు విసి అక్రమాలపై విచారణ జరపాలి

- విద్యార్థి, యువజన, అభ్యుదయ సంఘాల ఐక్యవేదిక డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్‌రెడ్డి అక్రమాలపైనా, విద్యార్థి, ఉద్యోగ, అధ్యాపక, ప్రజా వ్యతిరేక విధానాలపైనా ఉన్నత స్థాయి విచారణకు కమిషన్ నియమించాలని, వర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని విద్యార్థి, యువజన, అభ్యుదయ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. విశాఖలోని విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేదిక తరుపున ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు, ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు, ఎయు ప్రొగ్రెసెవ్ ఫోరం నాయకులు డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్ మాట్లాడారు. వైస్ ఛాన్సలర్ ప్రసాద్‌రెడ్డి పాలనలో ఆంధ్రా యూనివర్సిటీ అప్రతిష్ట పాలవుతోందన్నారు. విసి విధానాలకు వంత పాడేవారినే పాలకమండలి సభ్యులుగా నియమించుకున్నారని తెలిపారు. ఎయును ఒక వ్యాపార కేంద్రంగా మార్చేశారని విమర్శించారు. వర్సిటీ భూములను విసి తన సొంత మనుషులకు లీజుల పేరిట అప్పగిస్తూ వర్సిటీ భవిష్యత్తును మంటగల్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హెరిటేజ్ కోర్సులకు కూడా మితిమీరిన ఫీజులు పెంచారన్నారు. ఇప్పటికే కొన్ని మెస్‌లను పూర్తిగా ప్రయివేటు వ్యక్తులకు అప్పగించారని తెలిపారు. ఎయును పేదలకు దూరం చేసి, పెద్దలకు చేరువ చేస్తున్నారని విమర్శించారు. మహరాణిపేటలోని ఎయు హాస్టల్ స్థలాన్ని అమ్మేసే దిశగా విసి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రతిభావంతులైన సుమారు 20 మంది కాంట్రాక్ట్, 260 మంది గెస్ట్ ఫ్యాకల్టీలను అక్రమంగా తొలగించారని తెలిపారు. సమావేశంలో పిఎస్ఎఫ్ నాయకులు కె.దేవ, టిఎస్ఎఫ్ నాయకులు శోభన్ కుమార్, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

విక్టోరియా గౌరి నియామకంపై నేడే సుప్రీం అత్యవసర విచారణ

- కొలీజియంకు కొన్ని పరిణామాలు తెలియవన్న చంద్రచూడ్




న్యూఢిల్లీ : న్యాయవాది విక్టోరియా గౌరీని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని కొలీజియం చేసిన సిఫార్సును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం అత్యవసర విచారణ జరపనుంది. ఆమె విద్వేష ప్రసంగానికి పాల్పడ్డారని పేర్కొంటూ కొంతమంది న్యాయవాదుల బృందం ఈ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అత్యవసరంగా విచారణ జరపాలని కోరింది. విక్టోరియా గౌరీని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని జనవరి 17వ తేదీన సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో కొలీజియంకు కొన్ని 'పరిణామాలు' తెలియవని ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ బహిరంగ కోర్టులో ప్రకటించారు. జ్యుడీషియల్ నియామకాలకు సంబంధించి పారదర్శకతను పాటించే క్రమంలో చంద్రచూడ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 13మంది న్యాయవాదులను హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించినట్లు న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్‌చేసిన వెంటనే చంద్రచూడ్ ప్రకటన వెలువడింది. 24గంటల్లోగా ఈ విచారణ చేపట్టాలని ఆయన కోరారు. తొలుత ఈ కేసును ఈ నెల 10న విచారించాలని చంద్రచూడ్ భావించారు, కానీ కేంద్ర మంత్రి రిజిజు మధ్యాహ్నం 12.12 గంటల సమయంలో ఈ నియామకాల గురించి ట్వీట్ చేయగానే సీనియర్ న్యాయవాది రాజు రామచంద్రన్, లాయర్ల బృందానికి ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాది సంచితా అయిన్ చూశారు. వారు వెంటనే మధ్యాహ్నం 1.20గంటల కల్లా చంద్రచూడ్‌ను కలుసుకుని ఈ కేసును అసాధారణ రీతిలో అత్యవసరంగా విచారించాల్సి వుందని అభ్యర్థించారు. ఆ వెంటనే ఆ పిటిషన్‌పై మంగళవారం అత్యవసర విచారణకు ఆదేశించారు. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదన ఆధారంగా కొలిజియం సిఫార్సులు చేసిందని, ఆ తర్వాత కొన్ని పరిణామాలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

శ్రీసిటీలో బ్లూ స్టార్ ప్లాంటు ప్రారంభం

- రూ.350 కోట్ల పెట్టుబడి
- 750 ఉద్యోగాల కల్పన

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో



ప్రముఖ ఎసి ఉత్పత్తుల కంపెనీ బ్లూ స్టార్ తన నూతన ప్లాంటును శ్రీసిటీలో ప్రారంభించింది. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ త్యాగరాజన్ మాట్లాడుతూ.. ఏడాదికి 3 లక్షల రూమ్ ఎసి యూనిట్ల తయారీ సామర్థ్యంతో జనవరిలో లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. రూ.350 కోట్ల పెట్టుబడితో తొలి దశ కార్యకలాపాలు మొదలయ్యాయని అన్నారు. ప్రస్తుతం 750 ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఈ కొత్త ప్లాంటుతో రూమ్ ఎసి తయారీ సామర్థ్యం 6 లక్షల యూనిట్లకు చేరిందన్నారు. మరో రూ.200 కోట్లతో శ్రీసిటీలోని ప్లాంటును విస్తరిస్తామన్నారు. ఇందుకోసం శ్రీసిటీలో మరో 40 ఎకరాలు స్థలం కొనుగోలు చేశామన్నారు. మూడో దశ పెట్టుబడులు, విస్తరణతో మొత్తం 2,000 ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2027 నాటికి 12 లక్షల యూనిట్ల సామర్థ్యానికి చేర్చనున్నామన్నారు. ప్రస్తుతం తమకు దేశంలో 7 ప్లాంట్లు ఉన్నాయన్నారు. ఎగుమతుల ద్వారా 110 మిలియన్ డాలర్ల రెవెన్యూ వస్తుందన్నారు. మూడేళ్లలో 250 మిలియన్ డాలర్ల ఎగుమతులను చేరాలని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. భారత ఎసి మార్కెట్‌లో బ్లూ స్టార్‌కు 13.5 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25 కల్లా 15 శాతం మార్కెట్ వాటా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దేశంలో 80 లక్షల ఎసి అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. చైనా 2006లోనే ఈ మార్క్‌ను చేరిందన్నారు. ఎసి రంగంలో భారత్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. గతేడాది రూ.6000 కోట్ల టర్నోవర్ నమోదు చేశామని, ఈ ఏడాది రూ.8000 కోట్ల రెవెన్యూ అంచనా వేస్తున్నామని అన్నారు. తమ పోర్టుఫోలియోలో 75 రకాల ఎసిలు ఉన్నాయన్నారు. తమ ఎసిలు రూ.29,900 నుంచి ప్రారంభమవుతాయన్నారు.

Chola
Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: నం.2, దేర్ హౌస్, 1వ అంతస్తు, ఎన్ ఎస్ సీ బోస్ రోడ్, చెన్నై-600001.

ఇ-వేలం విక్రయ నోటీసు (ఇ-బిడ్డింగ్ అమ్మకం ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణంగా ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడినట్లు, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా వివరించిన విధంగా స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్ తాకట్టు ఆస్తులు (సిఐఎన్: L65993TN1978PLC007576) "ఎక్కడ ఉన్నాయో అక్కడే ", "ఏమి ఉన్నాయో వాటినే ", మరియు "ఏది ఉంటే అదే " పద్ధతి లో ఇ-వేలం ద్వారా 09.03.2023 మ.2.00గం. నుండి సా.4.00గం. వరకు (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులు టెండర్ డాక్యుమెంట్ యొక్క నిబంధనలు) విక్రయించబడతాయి. సెక్యూర్ క్రెడిటార్‌కు అసాధారణ మొత్తం ప్రిన్సిపల్, బకాయిలు (పెరిగిన ఆలస్య ఛార్జీలతో సహా) మరియు వాస్తవ చెల్లింపు తేదీ వరకు వడ్డీతో పాటు రుణ ఒప్పందం ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీ, బకాయి రికవరీ కోసం.

	[A]	[B]	[C]	[D]	[E]&[F]	[G]
క్ర. సం	లోన్ ఎకౌంట్ నం. రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు) యొక్క పేర్లు	ఓ/ఎస్ కారణంగా రికవర్‌అయిన బకాయిలు(సెక్యూర్డ్ డెబ్ట్)	స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరణ	స్వాధీనత రకం	రిజర్వు ధర (లో) ధరావత్తు మొత్తం (లో)	వేలం యొక్క తేది మరియు సమయం
1.	లోన్ అగ్రిమెంట్ నం.: **HL01GUT000009855** విజయలక్ష్మి కర్పూరపు, డో.నం.2-173, 1వ లైన్ రెడ్డిపాలెం, పెద్ద రామాలయం వద్ద గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509, 2) బ్రంహయ్య కర్పూరపు, డో.నం.2-173, 1వ లైన్ రెడ్డిపాలెం, పెద్ద రామాలయం వద్ద గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509.	21.01.2022 నాటికి రూ. 26,60,708.96/- (ఇరవై ఆరు లక్షల అరవై వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)	గుంటూరు జిల్లా, తాడికొండ ఉపజిల్లా, తాడికొండ మండలం, లామ్ గ్రామ పంచాయతీ, లామ్ గ్రామం, డో.నం.125, బయటకు ఎసి. 6-15 సెంట్లు. అనగా ఎసి. 0-87 3/4 సెంట్లు, లేదా 4247 చ.గజాలు. తో శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ అపార్ట్‌మెంట్లతో డో.నం.9-135 హద్దులు: తూర్పు: గుంటూరు అమరావతి రోడ్డు-47 లింకులు, దక్షిణం: ఉమ్మనేని కృష్ణ కుమారి మరియు ఇతరుల యొక్క స్థలం-120 లింకులు, మరలా తూర్పు: ఉమ్మనేని కృష్ణకుమారి మరియు ఇతరుల స్థలం-210 లింకులు, మరలా దక్షిణం: డో.నం.124 యొక్క స్థలం-322 లింకులు, పడమర: ఉమ్మనేని కృష్ణకుమారి మరియు ఇతరుల యొక్క స్థలం 254 లింకులు., ఉత్తరం: విప్పాల సుధాకరరెడ్డి యొక్క స్థలం-439 లింకులు. పై సరిహద్దులు అవిభక్త మరియు పేర్కొనబడని పరిధిలో 43-7 చ.గజాలు. లేదా 36-53 చ.మీటర్లు. ఎ షెడ్యూల్ లో 4247 చ.గజాలు. లేదా 3551-04 చ.మీటర్లు. మరియు ప్లింత్ ఏరియాతో కూడిన డబుల్ బెడ్‌రూం 960 చ.అడుగులు (కామన్ ఏరియాతో సహా) సెమీ ఫినిష్డ్ తో శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ అపార్ట్‌మెంట్ యొక్క బ్లాక్ నం.12 యొక్క ఫ్లాట్ నం.212 తో హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ మరియు కామన్ కారిడార్, పడమర: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ స్పేస్. ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.215 మధ్య శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ యొక్క బ్లాక్ నం.12 యొక్క 1వ అంతస్తు వద్ద సదరు ఫ్లాట్ సరిహద్దులతో అన్నీ ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు, కామన్ పార్కింగ్, కామన్ సౌకర్యాలు, కామన్ కారిడార్, లిఫ్ట్, వాటర్ కనెక్షన్, కరెంట్ కనెక్షన్, డ్రైనేజి కనెక్షన్ మరియు మొదలైనవి, స్టిల్ట్ ఫ్లోర్ వద్ద వాటితో ఒక కార్ పార్కింగ్.	భౌతిక స్వాధీనం	రూ. 25,00,000/- (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే), రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	09.03.2023, మ.02.00గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (ప్రతి ఒక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులు టెండర్ పత్రం యొక్క నిబంధనలు)

1. *** ఆస్తి యొక్క తనిఖీ తేదీ: 07.03.2023
2. ** కనిష్ట బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: 10,000/-
3. * బిడ్/ఇఎమ్‌డి/పాల్గొనడానికి అభ్యర్థన లేఖ యొక్క సమర్పణ తేదీ: 08.03.2023 సా.5గం.లకు ముందు

విక్రయం యొక్క నియమాలు మరియు షరతుల కోసం దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన లింక్‌ని అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.in సూచించండి.
ఉద్దేశించబడిన బిడ్డర్లు శ్రీ. బీరం గంగాధరం, అతని మొబైల్ నం.8885630656, ఇ మెయిల్ ఐడి: gangadharamsr@chola.murugappa.com ని సంప్రదించండి.

ప్రదేశం: గుంటూరు,
తేదీ: 06.02.2023
ఆధీకృత అధికారి,
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.





పేక మేడల్లా కూలిన భవనాలు

మృత్యుఘోష!

- టర్కీ, సిరియాల్లో భూకంప బీభత్సం
- 2,600మందికి పైగా మృతి
- వేలమంది క్షతగాత్రులతో నిండిన ఆస్పత్రులు
- శిథిలాల దిబ్బలుగా మారిన నగరాలు
- ప్రపంచ దేశాల ఆపన్న హస్తం



మృత్యుంజయురాలు

డమస్కస్ : మృత్యువు విరుచుకుపడుతున్న వేళ ఒక చిన్నారి మృత్యుంజయురాలైంది. వేలాది మంది విగత జీవులుగా మారిన శిథిలాల మధ్యే ఒక చిన్నారిని సజీవంగా గుర్తించారు. భూకంపంతో శిథిల నగరంగా మారిన సిరియాలోని అజాజ్ పట్టణంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. భూకంపం తర్వాత సహాయ చర్యలు చేపట్టిన సిబ్బందికి కూలిపోయిన భవనాల మధ్య నుంచి ఏడుపు వినిపించడంతో అప్రమత్తమయ్యారు. శిథిలాలను ఒకదాని తరువాత మరొక దానిని తొలగించారు. ఈ క్రమంలో రెండు రాళ్ల మధ్య ఇరుక్కుపోయిన చిన్నారి కనిపించింది. ఆమెను జాగ్రత్తగా బయటకు తీశారు. శరవేగంతో అంబులెన్స్‌లోకి చేర్చారు. వెంటనే ఆమెకు వైద్య సిబ్బంది ప్రాథమిక సహాయం అందించి ఆస్పత్రికి తరలించారు. ఆ చిన్నారి తల్లిదండ్రుల విషయం తెలియరాలేదు. అయితే ఒకదాని తరువాత ఒకటిగా మృతదేహాలు బయటపడుతున్న వేళ ఒక చిన్నారి అతి తక్కువ గాయాలతో సజీవంగా బయట పడటం సహాయ సిబ్బందితోపాటు స్థానిక ప్రజల్లో నూతన ఆశలను రేకెత్తించింది. ఇటువంటి సంఘటనలు టర్కీలోనూ కొన్ని వెలుగులోకి వచ్చాయి.

టర్కీ, సిరియాల్లో ప్రకృతి ప్రళయ తాండవం చేసింది. సోమవారం తెల్లవారు జామున అందరూ గాఢ నిద్రలో వున్న సమయంలో ఈ విషాదం చోటు చేసుకోవడంతో మృతుల సంఖ్య చాలా ఎక్కువగానే వుంది. టర్కీలో ప్రధాన నగరాలన్నీ శిథిలాల దిబ్బలుగా మారిపోయాయి. మొత్తంగా 10 ప్రావిన్సుల్లో భూకంపం అల్లకల్లోలాన్ని సృష్టించింది. టర్కీ, సిరియా రెండు దేశాల సరిహద్దుల్లో సంభవించిన ఈ శక్తివంతమైన భూకంపంలో రెండు దేశాలకు చెందిన 2,600మందికి పైగానే మరణించినట్లు సమాచారం అందుతోంది. వేలాది మంది గాయపడ్డారు. క్షతగాత్రులతో ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి.


ఇస్తాంబుల్ : టర్కీ కాలమానం ప్రకారం తెల్లవారు జామున 4.17గంటలకు భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.8గా నమోదైంది. ఆగ్నేయ టర్కీలోని గజియాన్‌తెప్ నగరానికి సమీపంలో 17.9 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం నమోదైంది. దీంతో దక్షిణ టర్కీ, ఉత్తర, వాయవ్య సిరియాల్లో పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం చోటు చేసుకుంది. తొలిసారి భూమి కంపించిన కొద్ది గంటల వ్యవధిలోనే మళ్లీ 7.7 తీవ్రతతో రెండోసారి భూమి తీవ్రంగా కంపించింది. మొత్తంగా 50సార్లు శక్తివంతమైన ప్రకంపనలు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ కారణంగా ప్రమాదం తీవ్రత బాగా ఎక్కువగా వుందని చెప్పారు. దశలవారీగా వస్తున్న ప్రకంపనలతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. టర్కీ రాజధాని అంకారా, ఇరాకీ కుర్దిస్తాన్ నగరమైన ఇర్బిల్, గ్రీన్‌లాండ్, లెబనాన్, సైప్రస్, ఇజ్రాయిల్ వరకు వరకు ఈ ప్రకంపనల ప్రభావం తెలిసిందని డానిష్ భౌగోళిక సంస్థ ప్రకటించింది.

అందరూ నిద్ర పోతున్న సమయం కావడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు వచ్చే వీలు కూడా లేక చాలామంది శిథిలాల కిందనే చిక్కుకుపోయారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం వుందని భావిస్తున్నారు. మంచుతో నిండిపోయిన వీధుల్లోకి పైజమాలతో పరిగెత్తుకుంటూ వచ్చినవారు తమ వారి కోసం ఆ శిథిలాల్లో అత్యంత దయనీయంగా వెతుకులాడుతున్నారు. ఎక్కడ చూసినా పరిస్థితి భయానకంగా వుందని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. భూకంప కేంద్రమైన గజియన్‌తెప్, ఖహ్రామన్మారస్ ప్రాంతాల మధ్య భారీగా విధ్వంసం చోటు చేసుకుంది. మొత్తంగా ఆ ప్రాంతమంతా రాళ్లు, రప్పలు, శిథిలాలతో నిండిపోయింది. సిరియాతో గల సరిహద్దు పొడవునా దాదాపు అన్ని పెద్ద నగరాల్లోని పరిస్థితి అలాగే వుంది. కచ్చితంగా ఎంతమంది చనిపోయారో సంఖ్య వెల్లడించడం కూడా కష్టమేనని ఖహ్రామన్మారస్ గవర్నర్ ఒమర్ ఫరూక్ తెలిపారు. నష్టం, విధ్వంసం మాటల్లో చెప్పడానికి వీల్లేనంతలా వుందని వ్యాఖ్యానించారు. 13వ శతాబ్దం నాటి ప్రఖ్యాత మసీదు పాక్షికంగా కూలిపోయింది. 92మంది నివసిస్తున్న 14 అంతస్తుల భవనం పేకమేడలా కూలిపోయింది. క్షతగాత్రులతో నిండిపోయిన ఆస్పత్రులు, జరిగిన నష్టాన్ని తెలియజేసేలా ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

1999 నుండి టర్కీ భూకంపాలు

ప్రపంచంలో అత్యంత క్రియాశీలంగా ఉన్న భూకంప జోన్లలో టర్కీ కూడా ఒకటి. రిక్టర్ స్కేల్‌పై 7.8 తీవ్రతతో సోమవారం నాటి భూకంపం చోటుచేసుకుంది. 1999తరువాత ఈ స్థాయి తీవ్రతతో భూకంపం రావడం ఇదే మొదటిసారి.

1. ఫిబ్రవరి 2023 కారామన్మారస్ మృతులు : 2,000+ తీవ్రత 7.8
2. ఆగస్టు 199, ఇస్తాంబుల్ మృతులు : 17,500 తీవ్రత : 7.6
3. నవంబర్ 1999, డూజ్‌సే మృతులు : 845 తీవ్రత : 7.2
4. అక్టోబర్ 2011, వాన్ మృతులు : 644 తీవ్రత : 7.2



5. అక్టోబర్ 2020 ఇజ్మీర్ మృతులు : 117 తీవ్రత : 7.0
6. జనవరి 2020 ఇలాజిగ్ మృతులు : 41 తీవ్రత : 6.8
7. మే 2003 బిన్‌కాల్ మృతులు : 167 తీవ్రత : 6.4
8. మార్చి 2010 ఇలాజిగ్ మృతులు : 42 తీవ్రత 6.1

వణికిన టర్కీ

ఒక్కరోజే మూడు సార్లు భూ కంపం రావడంతో టర్కీ వణికింది. సోమవారం ఉదయం 4:17 గంటలకు ప్రధాన భూకంపం వచ్చింది. ఇది రిక్టర్ స్కేలుపై 7.8 తీవ్రతతో నమోదైంది. ఆ తర్వాత మధ్యాహ్నం 1:24, సాయంత్రం 6 గంటల సమయంలో మరో రెండు భూ కంపాలు చోటుచేసుకున్నాయి. ఇవి రిక్టర్ స్కేలుపై 7.5, 6.0 తీవ్రతతో నమోదయ్యాయి. ఇవి కాక 50 దాకా ప్రకంపనలు వచ్చాయి. దీంతో ప్రజానికం వణికిపోయారు.

విషాదాన్ని సమైక్యంగా ఎదుర్కొందాం : టర్కీ అధ్యక్షుని విజ్ఞప్తి

టర్కీలో 1651మంది మరణించారని, ఐదు వేల మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డొగన్ ప్రకటించారు. ఈ విషాద సమయంలో ప్రజలందరూ సమైక్యంగా వుంటూ, సంయమనంతో వ్యవహరించాలని ఎర్డొగన్ విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంత త్వరలో ఈ విపత్తు ప్రభావం నుండి మనం బయటపడగలమని ఆశిస్తున్నట్లు చెప్పారు. కాగా, సిరియాలో ప్రభుత్వ, రెబల్స్ నియంత్రణా ప్రాంతాల్లో దాదాపు 968మంది వరకు మరణించారని ఆ దేశ మీడియా, వైద్య వర్గాలు తెలిపాయి. మరోపక్క శీతాకాలం, పైగా మంచు విపరీతంగా కురుస్తుండడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. భూకంపం కారణంగా ఈ ప్రాంతంలోని మూడు విమానాశ్రయాలు పనికిరాకుండా పోయాయని, దాంతో కీలకమైన సహాయ పంపిణీ ఇబ్బందవుతోందని అధికారులు తెలిపారు.

సాయమందిస్తాం

టర్కీ, సిరియాల్లో చోటు చేసుకున్న మహా విషాదం పట్ల ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఆ రెండు దేశాలకు అవసరమైన సాయాన్ని అందిస్తామంటూ ముందుకొచ్చాయి. భారత్, అమెరికా, యురోపియన్ యూనియన్, రష్యా, ఫ్రాన్స్, స్వీడన్ సహా పలు దేశాలు ఇప్పటికే తమ వంతు సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపాయి. టెంట్లు సహా సహాయక సామాగ్రిని, మందులను పంపిస్తామని హామీ ఇచ్చాయి. టర్కీకి చేయగలిగిన సాయమంతా చేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ప్రస్తుతం ఆ దేశం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన విషాదాన్ని ఎదుర్కొనడానికి అవసరమైన రీతిలో సాయపడతామని హామీ ఇచ్చారు. జాతీయ విపత్తు సహాయక దళాల (ఎన్‌డిఆర్‌ఎఫ్)ను, వైద్య నిపుణులను తక్షణమే పంపాలని ప్రధాని ప్రిన్సిపల్ కార్యదర్శి పి.కె.మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్ణయించింది. కేబినెట్ కార్యదర్శి, సంబంధిత మంత్రిత్వ శాఖల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భూకంపాల్లో భారీ సంఖ్యలో మరణాలు సంభవించడం పట్ల భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కూడా సంతాపం ప్రకటించారు.

భూకంప ప్రాంతాల్లో హృదయ విదారక దృశ్యాలు





చేదు అనుభవాన్ని మిగిల్చిన భుజ్-కచ్ భూకంపం !

అహ్మదాబాద్ : 2001 జనవరి 26న భారత 52వ గణతంత్ర దినోత్సవం రోజున సంభవించిన భుజ్-కచ్ భూకంపం ఆ ప్రాంత ప్రజలకు చేదైన అనుభవాన్ని మిగిల్చింది. గుజరాత్ రాష్ట్రం లోని కచ్ జిల్లాకు చెందిన బాచావు తాలూకాలోని ఛోబారి గ్రామానికి నైఋతి దిశలో 9కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం వుంది. స్కేలుపై దీని తీవ్రత 7.7 నమోదైంది. ఈ భూకంపంలో 20వేల మందికి పైగా మరణించారు. 1,67,000 మంది గాయాలపాలయ్యారు. సుమారు నాలుగు లక్షల గహాలు ధ్వంసమయ్యాయి. కచ్ ప్రాంతంలో మొత్తంగా 12,300మంది చనిపోయారు. భూకంప కేంద్రానికి సుమారు 20 కి.మీ దూరంలో ఉన్న భుజ్ ప్రాంతం బీభత్సంగా నష్టపోయింది. బచావూ, అంజర్ ప్రాంతాలలో కూడా నష్టం జరిగింది. ఈ ప్రాంతంలో వందల గ్రామాలు నేలమట్టమయ్యాయి. లక్షలాది కట్టడాలు ధ్వంసమయ్యాయి. అహ్మదాబాదులో అనేక బహుళ అంతస్తుల భవనాలు నేలమట్టమైనాయి, వందల సంఖ్యలో ప్రజలు మరణించారు. కచ్ ప్రాంతంలో 60 శాతం వరకు ఆహారం, నీటి సరఫరా వ్యవస్థలు నాశనమయ్యాయి. జిల్లాలో సుమారు 90 శాతం ఇళ్లు నాశనం అయ్యాయి. భుజ్ సివిల్ హాస్పిటల్ కు తీవ్ర నష్టం కలిగింది. భారత సైనికదళం అత్యవసర సహాయం అందించింది. అంతర్జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ కూడా సాయాన్ని అందించింది. భుజ్ లో తాత్కాలిక రెడ్ క్రాస్ హాస్పటల్‌ను నిర్మించి వైద్యసేవలనందించారు.

ఇవి భారత్‌ను వణికించాయి

1. 1819- కచ్ భూకంపం
2. 1897- అసోం భూకంపం
3. 1904- బీహార్-ఎపాల్ భూకంపం
4. 1950- అసోం భూకంపం
5. 1976- కొయనా భూకంపం (మహారాష్ట్ర)
6. 1992- ఉత్తరకాశీ భూకంపం (ఉత్తరాఖండ్)
7. 1993- లాతూర్ భూకంపం (మహారాష్ట్ర)
8. 2001- భుజ్ భూకంపం (గుజరాత్)

ప్రతి ఏడాది సుమారు 10 లక్షల వరకు భూకంపాలు సంభవిస్తున్నట్లు అంచనా వేస్తున్నారు.

2014-19 మధ్య సంభవించిన భూకంపాలు

1. 2014, ఆగస్టు 3న చైనాలో లూడియానా ప్రావిన్స్‌లో 6.1 తీవ్రతతో సంభవించిన భూకంపంలో 756 మంది మరణించారు
2. 2015, ఏప్రిల్ 25- నేపాల్ భూకంపం- 7.8 తీవ్రత- 9,624 మంది మరణించారు
3. 2016, ఏప్రిల్ 16- ఈక్వెడార్ భూకంపం- 7.8 తీవ్రత- 139 మంది మరణించారు.
4. 2017, నవంబర్ 12- ఇరాన్-ఇరాక్ భూకంపం- 7.3 తీవ్రత- 1232 మంది మరణించారు.
5. 2018, సెప్టెంబర్ 28- సులవేశి భూకంపం, సునామీ (ఇండోనేషియా)- 7.5 తీవ్రత- 5,239 మంది మరణించారు.
6. 2019, ఏప్రిల్ 22- లుజాన్ భూకంపం (ఫిలిప్పైన్స్)- 6.1 తీవ్రత- 53 మంది మరణించారు.

ఐదు పీడకలలు

న్యూఢిల్లీ : ఐదు భూకంపాలు మానవాళికి పీడకలలుగా మిగిలాయి. ఇప్పటికి కూడా వాటిని తలుచుకుంటే భయంతో వణికిపోయేవారెందరో..

రికార్డుల్లో నమోదైన అతిపెద్ద భూకంపం

1960 మే 22న చిలీలోని బయో-బయో ప్రాంతంలో 9.5 తీవ్రతతో భూమి దాదాపు 10 నిమిషాలు కంపించింది. రికార్డుల్లో నమోదైన భూకంపాల్లో ఇదే అతిపెద్దది. సముద్రంలో 25 మీటర్ల ఎత్తున ఏర్పడ్డ రాకాసి అలలు దక్షిణ చిలీ, హవాయి, జపాన్, ఫిలిప్పీన్స్, తూర్పు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తీరాలను తాకాయి. ఈ భూకంపం, సునామీల్లో చనిపోయిన వారి సంఖ్య 1,000 నుంచి 6,000 మధ్య ఉంటుంది. దాదాపు 400కోట్ల డాలర్ల ఆస్తినష్టం చోటు చేసుకొంది.

పండగరోజున వణికించి

1964 అలాస్కాలో భారీ భూకంపం వచ్చింది. ఆ రోజు గుడ్‌ఫ్రైడే. రిక్టర్ స్కేలుపై 9.2 తీవ్రతతో 4.38 నిమిషాలు భూమి కంపించింది. ఇప్పటి వరకు నమోదైన భూకంపాల్లో రెండో అతిపెద్దది. చాలా చోట్ల భూమి చీలిపోయింది. ఇళ్లు, ఇతర నిర్మాణాలు నేలమట్టం అయ్యాయి. భూకంపానికి తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ భూకంపం నుంచి పుట్టిన సునామీ అలల కారణంగా 131 మంది మరణించారు. సునామీ అలలు పెరూ, మెక్సికో, జపాన్, న్యూజిలాండ్ దేశాలను తాకాయి.

సుమత్రా భూకంపం ఓ పీడకల

2004 డిసెంబర్ 26వ తేదీన సుమత్రా తీరంలోని సముద్ర ప్రాంతంలో 9.1 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. రెక్టార్ స్కేలుపై నమోదైన మూడో అతిపెద్ద భూకంపం ఇదే. ఈ భూకంపం నుంచి పుట్టిన అలలు 14 దేశాల తీరాలను అతలాకుతలం చేసి మొత్తం 2,27,898 మంది ప్రాణాలను బలిగొంది. మానవ చరిత్రలో చవిచూసిన అతిపెద్ద ఉపద్రవాల్లో ఇది కూడా ఒకటి. భూకంపం వచ్చిన రెండు గంటలకు రాకాసి అల ఒకటి భారత్‌లో అండమాన్-నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాలను తాకింది. కేరళలో దీని ప్రభావం కనిపించింది. రెండు నుంచి ఐదు సునామీ అలలు తీరాలను తాకినట్లు రికార్డులు పేర్కొంటున్నాయి.

2011లో జపాన్‌లో భూకంపం

జపాన్ చరిత్రలో అతిపెద్ద భూకంపం 2011లో నమోదైంది. టొహొకు వద్ద 9.1 తీవ్రతతో భూకంపం వచ్చింది. దీంతో దాదాపు



40 మీటర్ల ఎత్తుతో భయంకరమైన సునామీ అలలు విరుచుకుపడ్డాయి. దాదాపు 15,500 మంది మరణించారు. 4.5లక్షల మంది నిరాశ్రయులైపోయారు. ఇక ఫుకుషిమా అణు రియాక్టర్ ధ్వంసమై ప్రజలను బెంబేలెత్తించింది. 1986 నాటి చెర్నోబిల్ అణు విద్యుత్ ప్లాంటు దుర్ఘటన తరవాత ఇది రెండో అతిపెద్ద అణుప్రమాదం. ఈ ఘటన తర్వాత 12 లక్షల టన్నుల రేడియోధార్మిక జలాలను అక్కడకు దూరంగా ఉన్న ఓ ప్రదేశంలో ఉంచిన వెయ్యి ట్యాంకుల్లోకి తరలించారు. ఈ జలాల్లో పెద్ద మొత్తంలో సీజియం, ట్రీటియం, కోబాల్ట్, కార్బన్-12 లాంటి రేడియోధార్మిక ఐసోటోప్‌లు ఉన్నాయి.

వెంటాడి ప్రాణాలు తీసిన రాకాసి అలలు

రష్యాకు చెందిన కమ్చట్కా ద్వీపకల్పంలో 1952లో 9 డిగ్రీల తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. ఇది దాదాపు 18 మీటర్లున్న మూడు భారీ సునామీ అలలను పుట్టించింది. సెవెరో-కురిల్స్క్ ప్రాంతంపై ఇవి పెను ప్రభావం చూపాయి. భూకంపం వచ్చిన వెంటనే ఇక్కడి ప్రజలు ప్రాణభయంతో సమీపంలోని కొండలపైకి పారిపోయారు. దీంతో తొలి సునామీ అల నుంచి తప్పించుకొన్నారు. కానీ, వీరు తిరిగి ఇళ్లకు వచ్చాక రెండో సునామీ అల విరుచుకుపడింది. ఇక్కడ నివసించే మొత్తం 6,000 మందిలో 2,336 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత అప్పటి సోవియట్ ప్రభుత్వం ప్రజలను ఇక్కడి నుంచి ఖాళీ చేయించి వేరే చోట పునరావాసం ఏర్పాటు చేసింది.






సహకరించని వాతావరణం... సహాయక చర్యలకు ఆటంకం!

అంకారా : ఏ మాత్రమూ అనుకూలించని వాతావరణంతో టర్కీ, సిరియాల్లో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దానికి తోడు గంటల వ్యవధిలో శక్తివంతమైన ప్రకంపంనలు వస్తుండడంతో పరిస్థితి మరీ అధ్వానంగా వుంటోందని టర్కీ ఉపాధ్యక్షుడు ఫత్ ఓక్టే వ్యాఖ్యానించారు. అత్యంత తీవ్రంగా వున్న వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ బాధితులకు సహాయక చర్యలు అందించడానికి అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కఠినమైన శీతాకాల పరిస్థితులకు తోడు విద్యుత్, కమ్యూనికేషన్ సంబంధాలు తెగిపోవడం, ఎక్కడ చూసినా అంధకారంతో చాలా క్లిష్టమైన పరిస్థితులనెదుర్కొనాల్సి వస్తోందని అన్నారు. ఎక్కడ చూసినా మంచు లేదా వర్షం, అత్యంత చల్లనైన వాతావరణంలో ఎలాంటి ఆధారం లేకుండా బాధితులు రోడ్లపైనే వుండాల్సి రావడం అతిపెద్ద సవాలుగా వుందని మీడియా పేర్కొంది.

ఐదుగురు సుప్రీం న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం



జస్టిస్ పివి సంజయ్‌కుమార్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న సిజెఐ డివై చంద్రచూడ్

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులుగా కొలీజియం సిఫారసు చేసిన ఐదుగురు న్యాయమూర్తులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మణిపూర్ హైకోర్టు చీఫ్ జస్టిస్ పివి సంజయ్ కుమార్, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పంకజ్ మిత్తల్, పాట్నా హైకోర్టు సిజె జస్టిస్ సంజయ్ కరోల్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ మిశ్రాకు సుప్రీం జడ్జీలుగా పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. ఈ ఐదుగురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం గత ఏడాది డిసెంబర్ 13న సిఫారసు చేయగా.. కేంద్రం దాదాపు రెండు నెలలకు ఆమోదం తెలిపింది. తాజాగా వీరు ఐదుగురు సుప్రీం కోర్టు నూతన న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ కొత్త జడ్జీలతో ప్రమాణం చేయించారు. దీంతో సుప్రీంలో న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరింది.

జస్టిస్ పివి సంజయ్‌కుమార్ నేపథ్యమిదీ.. 1963, ఆగస్టు 14న జన్మించారు. తల్లిదండ్రులు పద్మావతమ్మ, రామచంద్రారెడ్డి. వీరిది కడప జిల్లా. అయితే సంజయ్‌కుమార్ పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. నిజాం కాలేజీలో కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి 1988లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. పి రామచంద్రారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అడ్వకేట్ జనరల్‌గా 1969–82 మధ్య పనిచేశారు. సంజయ్‌కుమార్ 1988లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 2000–03 మధ్య ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. 2008 ఆగస్టులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు జడ్జిగా పదోన్నతి పొందిన ఆయన.. 2010, జనవరి 20న శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. 2019లో పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయిన జస్టిస్ సంజయ్‌కుమార్, 2021, ఫిబ్రవరిలో మణిపూర్ హైకోర్టు సిజె అయ్యారు.

'ఐఎన్ఎస్ విక్రాంత్'పై యుద్ధ విమానం ల్యాండింగ్

న్యూఢిల్లీ: భారత మొట్టమొదటి స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ కీలక మైలురాయి దాటింది. నౌకాదళ స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం గురువారం ఐఎన్ఎస్ విక్రాంత్‌పై తొలిసారి ల్యాండ్ అయింది. ఓ ఫిక్స్‌డ్ వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఈ నౌకపై ల్యాండ్ కావడం కూడా ఇదే తొలిసారి. 'ఐఎస్ఎస్ విక్రాంత్ పై నావికాదళ పైలట్లు తేలికపాటి యుద్ధవిమానాన్ని(నేవీ) విజయవంతంగా ల్యాండ్ చేశారు. దీని ద్వారా ఆత్మనిర్భర్ భారత్ దిశగా నౌకాదళం మరో చారిత్రక మైలురాయి దాటింది' అని భారత నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది.

అదానీకి మరో షాక్!

- స్మార్ట్‌మీటర్ల బిడ్‌ను రద్దు చేసిన యుపి డిస్కమ్
- బిడ్ విలువ రూ.5,400 కోట్లు

న్యూఢిల్లీ : ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడు, బడా కార్పొరేట్ గౌతం అదానీకి మరో షాక్ తగిలింది. స్మార్ట్‌మీటర్ల తయారీకి ఉద్దేశించి గౌతం అదానీ గ్రూప్ దాఖలు చేసిన బిడ్‌ను ఉత్తరప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ రద్దు చేసింది. 75లక్షల స్మార్ట్ మీటర్లను అందించేందుకు అదానీ కంపెనీ రూ.5400 కోట్లకు టెండర్ దాఖలు చేసింది. అనివార్య కారణాల వల్ల ఈ టెండర్‌ను రద్దు చేస్తున్నట్లు మధ్యాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. తాజాగా మరోసారి బిడ్లను ఆహ్వానించింది. ఉత్తరప్రదేశ్‌లోని వేర్వేరు ప్రాంతాలకు విద్యుత్ పంపిణీ చేస్తున్న డిస్కమ్‌లు మొత్తం 2.5 కోట్ల స్మార్ట్‌మీటర్ల కోసం టెండర్లు ఆహ్వానించాయి. దాదాపు రూ.25వేల కోట్లను వెచ్చించి స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు యోగి సర్కార్ సిద్ధమవుతోంది. స్మార్ట్‌మీటర్ల టెండర్‌పై యూపీ విద్యుత్ వినియోగదారుల ఫోరం అభ్యంతరం వ్యక్తం చేసింది. దొడ్డిదారిన విద్యుత్ సంస్థలను ప్రయివేటుకు కట్టబెట్టే కుట్ర అని ఆరోపించింది. మధ్యాంచల్, దక్షిణాంచల్, పూర్వాంచల్, పశ్చిమాంచల్..లోని విద్యుత్ డిస్కమ్‌లు స్మార్ట్ మీటర్లపై టెండర్ ప్రక్రియ చేపట్టాయి. అదానీ గ్రూప్ సహా జీఎంఆర్, ఎల్‌అండ్‌టీ, ఇంటెల్లీ, స్మార్ట్ ఇన్‌ఫ్రా కంపెనీలు బిడ్లు దాఖలు చేశాయి.



అదానీపై చర్యలు తీసుకోవాలంటూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు

న్యూఢిల్లీ : అదానీ ఆర్థిక కుంభకోణాలను హిండెన్‌బర్గ్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో జెపిసి ఏర్పాటు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యాన సోమవారం ఆందోళనలు నిర్వహించారు. ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యాన జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేశారు. జమ్ములో వందలాదిమంది కార్యకర్తలు బారి కేడ్లు తోసుకుంటూ ఆందోళన చేశారు. ప్రతిపక్షాలపై దాడులకు వినియోగిస్తున్న సిబిఐ, ఇడి, ఐటి, సెబీ ఎక్కడున్నాయి? అదానీ ఆస్తులపై దాడులెందుకు చేయరు? అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. మణి పూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఆందోళనలు చేశారు.

మూడోసారి ఢిల్లీ మేయర్ ఎన్నిక వాయిదా

న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ ఎన్నిక మూడోసారి కూడా వాయిదా పడింది. అధికార ఆమ్ ఆద్మీ, ప్రతిపక్ష బిజెపి సభ్యుల మధ్య సభలో మళ్లీ గందరగోళం చెలరేగడంతో మేయర్, డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకోకుండానే సభ వాయిదా పడింది. గతంలో రెండుసార్లు ఎన్నిక వాయిదా పడి మూడోసారి సభ సమావేశమైంది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నామినేట్ చేసిన 10 మంది ఢిల్లీ కౌన్సిలర్లు ఓటు వేసేందుకు అనుమతించడంతో ఆప్ విరుచుకు పడింది. కీలకమైన 18 మంది స్టాండింగ్ కమిటీ సభ్యుల్లో ఆరుగురిని సోమవారం ఎన్నుకోవాల్సి ఉంది. మిగిలిన 12 మందిని జోనల్ ఎలక్షన్స్ ద్వారా ఎన్నుకుంటారు. కీలకమైన ఆరుగురు సభ్యుల ఎన్నికలో మూడు సీట్లు ఆప్ గెలుచుకోనుండగా, బిజెపి రెండు సీట్లు దక్కించుకోనుంది. కీలకమైన ఆరో సీటు విషయంలోనే సభలో గందరగోళం తలెత్తింది. నామినేటెడ్ సభ్యులను ఓటింగ్‌కు అనుమతిస్తే బిజెపికి ఆ సీటు దక్కే అవకాశం ఉంది. దీంతో, ఆప్ నిరసనకు దిగింది. ఢిల్లీ మున్సిపల్ యాక్ట్–1957 ప్రకారం తొలి మున్సిపల్ సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ ఆమ్ ఆద్మీ పార్టీ, బిజెపి మధ్య వాగ్వాదం చోటుచేసుకుని జనవరి 6, 24 తేదీల్లో జరిగిన రెండు సమావేశాలు వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో ఈనెల 6న తిరిగి ఎన్నిక నిర్వహించేందుకు ఎల్జీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. 250 స్థానాలున్న ఢిల్లీ మున్సిపాలిటీకి గత డిసెంబర్ 4న ఎన్నికలు నిర్వహించగా, మేయర్ స్థానాన్ని దక్కించుకునేందుకు అవసరమైన 134 స్థానాలను ఆప్ గెలుచుకుంది. బిజెపి 104 వార్డులు గెలుచుకుంది. ఆప్ తరపున ఢిల్లీ మేయర్ అభ్యర్థిగా షెల్లీ ఒబెరాయ్, బిజెపి తరపున రేఖా గుప్తా పోటీ చేస్తున్నారు.

దళితుల అభ్యున్నతికి కృషి : సజ్జల

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

జగన్ ప్రభుత్వంతోనే దళితుల అభ్యున్నతి సాధ్యపడుతుందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వైసిపి ఎస్‌సి సెల్ కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జునతో కలిసి సజ్జల మాట్లాడారు. రాష్ట్రంలోని దళితులను సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాల్లో ఉన్నతస్థాయికి తీసుకొచ్చేందుకు జగన్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మూడున్నరేళ్లలోనే రూ.48,899 కోట్లను ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించేందుకు త్వరలో రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సామాజిక ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్, ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని కూల్చేయండి : హైకోర్టు

ప్రజాశక్తి–అమరావతి

అక్రమ కట్టడాల విషయంలో ఉపేక్షించేది లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. విజయవాడలో అక్రమంగా మూడో అంతస్తు నిర్మాణం, ఆపై వాటర్ ట్యాంకు నిర్మాణం చేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. వాటిని తక్షణమే కూల్చేయాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. కూల్చివేత ఖర్చులను నిర్మాణదారుల నుంచి రాబట్టాలని కార్పొరేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. చట్ట ప్రకారం నిర్మించిన అంతస్తులకు నష్టం లేకుండా కూల్చాలంది. ఒకవేళ నష్టం జరిగినా అందుకు కార్పొరేషన్‌కు బాధ్యత లేదని జస్టిస్ రవినాథ్ తిల్హరీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అవసరమైతే పోలీసుల సాయం పొందాలని కార్పొరేషన్‌కు చెప్పారు. విచారణను ఈ నెల 27కు వాయిదా వేశారు. విజయవాడ, ఇస్లాంపేట, సయ్యద్ గులాబ్ వీధిలో అక్రమ నిర్మాణాన్ని కూల్చేసేందుకు కార్పొరేషన్ ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలంటూ మీనాకుమారి జైన్, మోనికా సోలంకి మూడేళ్ల క్రితం వేసిన వేర్వేరు వ్యాజ్యాల్లో ఈ ఉత్తర్వులను జారీ చేశారు. గతంలో యథాతథస్థితి ఉత్తర్వులు జారీ చేయగా, అందుకు విరుద్ధంగా మూడో అంతస్తు, ఆపై వాటర్ ట్యాంకు నిర్మించారని కార్పొరేషన్ హైకోర్టు దృష్టికి తెచ్చింది. దీంతో హైకోర్టు న్యాయవాది సి సుబ్యోద్‌ను అడ్వకేట్ కమిషనర్‌గా నియమించి రిపోర్టు తెప్పించుకుంది.

Ref No: DCB/Sec13(2)/Jan'23/525149
Date: 18/01/2023

డిసిబి బ్యాంక్

1. రాంబాబు కోనకల్ల (రుణగ్రహీత)
1/591, ఆర్‌టిసి కాలనీ, కృష్ణా, గుడివాడ, ఆం.ప్ర. పిన్‌కోడ్–521301.
2. వెంకట నాన్‌చారయ్య కోనకల్ల (సహ–రుణగ్రహీత)
1/591, ఆర్‌టిసి కాలనీ, కృష్ణా, గుడివాడ, ఆం.ప్ర. పిన్‌కోడ్–521301.
3.కల్పన కోనకల్ల (సహ–రుణగ్రహీత)
1/591, ఆర్‌టిసి కాలనీ, కృష్ణా, గుడివాడ, ఆం.ప్ర. పిన్‌కోడ్–521301.

సెక్యూర్టైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
సర్/మేడం,
1. మా డిసిబి బ్యాంకు కార్యాలయం: 8–2–120/84, 2వ అంతస్తు, జ్యోతి మజెస్టిక్, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ–500034 యొక్క ఒకరు మీ అభ్యర్థనపై మీకు రుణం మంజూరు చేశారు, వరుసగా మీ పేర్లలో 31.10.2017 & 29.06.2019 & 27.03.2021న బ్యాంకు మరియు మీ మధ్య మరియు తెరిచిన రుణ ఖాతా నం.డిబిఎల్ఎజిఎజి00438270 & డిబిఎల్ఎజిఎజి00486121 & డిబిఎల్ఎజి00525149లోకి రుణ ఒప్పందంలోకి ప్రవేశించి దాని ఆధారంగా మీరు బిఎల్ (ఎబిబి తాకట్టులు)గా, రూ.4,00,000/– (రూపాయలు నాలుగు లక్షలు మాత్రమే) & రూ.3,00,000/– (రూపాయలు మూడు లక్షలు మాత్రమే)& రూ.1,20,000/– (రూపాయలు ఒక లక్ష ఇరువై వేలు మాత్రమే)లను మంజూరు చేయబడినది..
2. వాయిదాలు మరియు రుణం యొక్క పూర్తి మొత్తాలు రుణ మొత్తాలకుగాను మీ నుండి ఇప్పటికీ బకాయిగా 18.01.2023 నాటికి రూ.8,26,816.30పై.లు (రూపాయలు ఎనిమిది లక్షల ఇరువై ఆరు వేల ఎనిమిది వందల పదహారు మరియు ముప్పై పైసలు మాత్రమే)లుగా మీరు డిఫాల్టిచెందారు.

క్ర.సం.	రుణ ఖాతా నం. & ప్రాడక్ట్	రుణ మొత్తాలు రూ.	డిస్బర్స్‌మెంట్ తేది	వడ్డీ రేటు	19.12.2022 నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ)
1.	DBLAGAG00438270 & Business Loan	4,00,000/-	31/10/2017	18.00%	3,78,760.72/-
2.	DBLAGAG00486121 & Business Loan	3,00,000/-	29/06/2019	18.00%	3,28,116.58/-
3.	DBLAGAG00525149 & Business Loan	1.,20,000/-	27/03/2021	9.25%	1,19,939.00/-
	Total	8,20,000/-			8,26,816.30/-

3. సదరు రుణం క్రింద ఆర్థిక క్రమశిక్షణను గమనించుటలో మీరు వరసగా డిఫాల్టిలు చెందినందున, సమయానుసారం రిజర్వు బ్యాంక్ చేత జారీచేయబడిన మార్గదర్శకాలు మరియు ఆదేశాలతో అనుసరించి మీ రుణఖాతాలు 04 జనవరి, 2023న నాన్ పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి.
4. మీరు జాగ్రత్త వహించవలసింది ఏమనగా, సదరు రుణం మంజూరు కొరకు, ఆస్తి యొక్క షెడ్యూలులో మరింత వివరంగా పేర్కొన్నట్లు, తాకట్టుపెట్టిన దిగువ పేర్కొన్న ఆస్తి వివరాలు, మీ యొక్క నం.2 చే స్వంతమైన ఆస్తిపై తాకట్టుద్వారా మాకు హామీచూపారని గ్రహించండి.
5. గుడివాడ ఎస్ఆర్ఓ, గుడివాడ, ఆర్‌టిసి కాలనీ, ప్లాట్ నం.87, డోర్ నం.1/591 వద్దగల దానిపై ఇంటితోపాటు సైటు 389చ.గ.లు = 325.24చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.ఆర్ఎస్ నం.296 యొక్క ఆస్తి మొత్తం.
6. ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60(అరవై) రోజుల కాలవ్యవధిలో పూర్తిగా మీ బకాయిలు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ పై ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి "సెక్యూర్డ్ యాక్ట్"గా పిలువబడును) యొక్క సెక్షన్ 13 క్రింద చర్యలు తీసుకొందుము.
7. దిగువ వాటితోపాటు ది సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క సెక్షన్ 13 క్రింద మాకు అందుబాటులోని అధికారాలు: (1) సెక్యూర్డ్ అసెట్ రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు హక్కులతోసహా సెక్యూర్డ్ అసెట్ స్వాధీనంకు హక్కులు ఉంటాయి. (2) మీచేత బదిలీచేయబడినప్పటికీ బదిలీచేయబడిన సెక్యూర్డ్ అసెట్ రియలైజేషన్‌లో అన్ని హక్కులతె ట్రాన్స్‌ఫెరీలో మాకు వెస్ట్ ద్వారా సెక్యూర్డ్ అసెట్ యొక్క ఏవేని బదిలీ మరియు సెక్యూర్డ్ అసెట్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు హక్కులతోపాటు సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ చేపట్టబడును.
8. పై పేర్కొన్న హక్కులతో రియలైజ్ అయిన మొత్తాలు, మొదటగామాచేత వెచ్చించిన మా ఉద్దేశ్యంలో అన్ని ఖర్చులు (లీగల్ ఖర్చులు మరియు లాయర్ ఫీజులు& వ్యయాలుతోసహా) చార్జీలు మరియు వ్యయాలకు వర్తింపజేయబడును మరియు రెండవది ఈ నోటీసు తేది నుండి వాస్తవ రియలైజేషన్ తేదీ వరకు మా బకాయిల డిస్‌చార్జీలలో వర్తింపజేయును మరియు మిగిలిన మొత్తాలు మీకు చెల్లించబడుతుంది.
9. ఈ నోటీసు జారీ తేది తరువాత మీరు మా ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలలో స్వాధీనంతో లేదా దానిలోని కొంత భాగాన్ని కూడా మీరు బదిలీచేయలేరు.
10. మేము మీకు ఇది కూడా తెలియజేయునది ఏమనగా, ఒకవేళ మీ బాకీలుతో సదరు సెక్యూర్డ్ అసెట్ యొక్క అమ్మకం ప్రక్రియలతో సంతృప్తిచెందని పక్షంలో మీ నుండి మిగతా మొత్తాల రికవరీ కొరకు, సరైన కోర్టు సమక్షంలో మీ పై (ఉమ్మడిగా మరియు విడివిడిగా) చర్యలను మేము తీసుకొందుము.
11. దయచేసి గమనించండి: 18.01.2023 నాటికి మాకు మీ నుండి బకాయిగా మొత్తాలు రూ.8,26,816.30పై.లు (రూపాయలు ఎనిమిది లక్షల ఇరువై ఆరు వేల ఎనిమిది వందల పదహారు మరియు ముప్పై పైసలు మాత్రమే) మరియు సదరు తేదీ నుండి పూర్తిగా చెల్లించు తేదీ వరకు (నెలవారిగా) కాంట్రాక్చువల్ నియమాల ప్రకారం ఖర్చులు మరియు తదుపరి వడ్డీతోపాటు మీ నుండి (ఉమ్మడిగా మరియు విడివిడిగా) దానిని రికవరీచేయు అధికారాలు కలిగియున్నాము.

షెడ్యూలు ఆస్తి:
ఎస్ఆర్ఓ గుడివాడ, గుడివాడ, ఆర్‌టిసి కాలనీ, ప్లాట్ నం.87, డోర్ నం.1/591 వద్దగల ఆర్ఎస్ నం.296 లో దానిపై ఇల్లు మరియు సైటు విస్తీర్ణం 389చ.గ.లు = 325.24చ.మీ.ల విస్తీర్ణంతో యొక్క ఆస్తి మొత్తం మరియు సరిహద్దులు:
తూర్పు: ప్లాట్ నం.79, దక్షిణం: ప్లాట్ నం.88, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.86.
మీకు ధన్యవాదాలు
ఇట్లు,
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

ఈస్ట్ కోస్ట్ రైల్వే

కుర్దారోడ్ డివిజన్ నందలి 60 SLRలు మరియు 11 VPలు వేలం

PLAలు వివరములు

వ.నెం.	రైలు నెం. & CC టన్నులలో	నుండి - వరకు	లాటు ముగింపు సమయం
1	18463-18464 & (24 T)	భువనేశ్వర్ - బెంగుళూరు (రౌండు ట్రిప్)	22.02.2023, 1130 గంటలు
2	22866-22864 & (24 T)	పూరీ-లోకమాన్యతిలక్ టెర్మినస్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1140 గంటలు
3	12898-12897 & (24 T)	భువనేశ్వర్ - పాండిచ్చేరి (రౌండు ట్రిప్)	22.02.2023, 1150 గంటలు
4	12880-12879 & (24 T)	భువనేశ్వర్-లోకమాన్యతిలక్ టెర్మినస్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1200 గంటలు
5	12815-12816 & (24 T)	పూరీ-ఆనందవిహార్ టెర్మినల్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1210 గంటలు
6	12843-12844 & (24 T)	పూరీ-అహ్మదాబాద్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1220 గంటలు
7	12875-12876 & (24 T)	పూరీ-ఆనంద విహార్ టెర్మినల్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1230 గంటలు
8	18477-18478 & (23 T)	పూరీ- యోగనగరి హృషికేష్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1240 గంటలు
9	12830-12829 & (24 T)	భువనేశ్వర్ - చెన్నై సెంట్రల్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1250 గంటలు
10	12805-12806 & (24 T)	భువనేశ్వర్ - ఆనంద విహార్ టెర్మినల్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1300 గంటలు
11	12146-12145 & (24 T)	పూరీ-లోకమాన్య తిలక్ టెర్మినస్ (రౌండు ట్రిప్)	22.02.2023, 1310 గంటలు
12	22882 & (3.9 T)	భువనేశ్వర్ - పూణె	23.02.2023, 1100 గంటలు
13	20861 & (3.9 T)	పూరీ - అహ్మదాబాద్	23.02.2023, 1110 గంటలు
14	22974 & (3.9 T)	పూరీ - గాంధీదాం	23.02.2023, 1120 గంటలు
15	22910 & (3.9 T)	పూరీ - వల్సాద్	23.02.2023, 1130 గంటలు
16	12898 & (3.9 T)	భువనేశ్వర్ - పాండిచ్చేరి	23.02.2023, 1140 గంటలు
17	18419 & (3.9 T)	పూరీ - జయానగర్	23.02.2023, 1150 గంటలు
18	12281 & (3.9 T)	భువనేశ్వర్ - న్యూ ఢిల్లీ	23.02.2023, 1200 గంటలు
19	18449 & (3.9 T)	పూరీ - పాట్నా జంక్షన్	23.02.2023, 1210 గంటలు
20	22827 & (3.9 T)	పూరీ - సూరత్	23.02.2023, 1220 గంటలు
21	12146 & (3.9 T)	పూరీ - లోకమాన్య తిలక్ టెర్మినస్	23.02.2023, 1230 గంటలు
22	12845 & (3.9 T)	భువనేశ్వర్ - బెంగుళూరు కంటోన్మెంట్	23.02.2023, 1240 గంటలు
23	20817 & (3.9 T)	భువనేశ్వర్ - న్యూ ఢిల్లీ	23.02.2023, 1250 గంటలు
24	17479 & (4 T)	పూరీ - తిరుపతి	23.02.2023, 1300 గంటలు
25	17479 & (4 T)	పూరీ - తిరుపతి	23.02.2023, 1310 గంటలు
26	20472 & (3.9 T)	పూరీ - బికనీర్	23.02.2023, 1320 గంటలు
27	22833 & (3.9 T)	భువనేశ్వర్ - కృష్ణరాజపురం	23.02.2023, 1330 గంటలు
28	12994& (3.9 T)	పూరీ - గాంధీదాం	23.02.2023, 1340 గంటలు
29	22871 & (3.9 T)	భువనేశ్వర్ - తిరుపతి	23.02.2023, 1350 గంటలు
30	20819 & (3.9 T)	పూరీ - ఓఖా	23.02.2023, 1400 గంటలు
31	22836 & (3.9 T)	పూరీ - షాలిమార్	23.02.2023, 1410 గంటలు
32	22879 & (3.9 T)	భువనేశ్వర్ - తిరుపతి	23.02.2023, 1420 గంటలు
33	12888 & (3.9 T)	పూరీ - షాలిమార్	23.02.2023, 1430 గంటలు
34	20918 & (3.9 T)	పూరీ - ఇండోర్	23.02.2023, 1440 గంటలు
35	20896 & (3.9 T)	భువనేశ్వర్ - రామేశ్వరం	23.02.2023, 1450 గంటలు
36	18447 & (3.9 T)	భువనేశ్వర్ - జగదల్‌పూర్	23.02.2023, 1500 గంటలు
37	12822 & (3.9 T)	పూరీ - షాలిమార్	23.02.2023, 1510 గంటలు
38	22840 & (3.9 T)	భువనేశ్వర్ - రూర్కెలా	23.02.2023, 1520 గంటలు
39	18417 & (4 T)	పూరీ - గుణుపూర్	23.02.2023, 1530 గంటలు
40	18417 & (4 T)	పూరీ - గుణుపూర్	23.02.2023, 1540 గంటలు
41	12880 & (3.9 T)	భువనేశ్వర్ -లోకమాన్య తిలక్ టెర్మినస్	23.02.2023, 1550 గంటలు
42	22811 & (3.9 T)	భువనేశ్వర్ - న్యూ ఢిల్లీ	24.02.2023, 1100 గంటలు
43	22202 & (3.9 T)	పూరీ - సీల్దా	24.02.2023, 1110 గంటలు
44	22805 & (3.9 T)	భువనేశ్వర్ - ఆనంద విహార్ టెర్మినల్	24.02.2023, 1120 గంటలు
45	22823 & (3.9 T)	భువనేశ్వర్ - న్యూ ఢిల్లీ	24.02.2023, 1130 గంటలు
46	20837 & (4 T)	భువనేశ్వర్ - జునాగడ్ రోడ్	24.02.2023, 1140 గంటలు
47	20837 & (4 T)	భువనేశ్వర్ - జునాగడ్ రోడ్	24.02.2023, 1150 గంటలు
48	12819 & (3.9 T)	భువనేశ్వర్ - ఆనంద విహార్ టెర్మినల్	24.02.2023, 1200 గంటలు
49	12815 & (3.9 T)	పూరీ - ఆనంద విహార్ టెర్మినల్	24.02.2023, 1210 గంటలు
50	18452 & (3.9 T)	పూరీ - హటియా	24.02.2023, 1220 గంటలు
51	12875 & (3.9 T)	పూరీ - ఆనంద విహార్ టెర్మినల్	24.02.2023, 1230 గంటలు
52	22819 & (4 T)	భువనేశ్వర్ - విశాఖపట్నం	24.02.2023, 1240 గంటలు
53	22819 & (4 T)	భువనేశ్వర్ - విశాఖపట్నం	24.02.2023, 1250 గంటలు
54	18126 & (4 T)	పూరీ - రూర్కెలా	24.02.2023, 1300 గంటలు
55	18126 & (4 T)	పూరీ - రూర్కెలా	24.02.2023, 1310 గంటలు
56	11020 & (3.9 T)	భువనేశ్వర్ - ఛత్రపతి శివాజి టెర్మినస్	24.02.2023, 1320 గంటలు
57	18410 & (4 T)	పూరీ - షాలిమార్	24.02.2023, 1330 గంటలు
58	18410 & (4 T)	పూరీ - షాలిమార్	24.02.2023, 1340 గంటలు
59	22819 & (4 T)	భువనేశ్వర్ - విశాఖపట్నం	24.02.2023, 1350 గంటలు
60	18425 & (3.9 T)	పూరీ - దుర్గ్	24.02.2023, 1400 గంటలు
61	12843 & (3.9 T)	పూరీ - అహ్మదాబాద్	24.02.2023, 1410 గంటలు
62	12801 & (3.9 T)	పూరీ - న్యూ ఢిల్లీ	24.02.2023, 1420 గంటలు
63	12896 & (3.9 T)	పూరీ - షాలిమార్	24.02.2023, 1430 గంటలు
64	18477 & (4 T)	పూరీ - యోగ నగరి హృషికేష్	24.02.2023, 1440 గంటలు
65	18477 & (4 T)	పూరీ - యోగ నగరి హృషికేష్	24.02.2023, 1450 గంటలు
66	20823 & (3.9 T)	పూరీ - అజ్మీర్	24.02.2023, 1500 గంటలు
67	18304 & (4 T)	పూరీ - సంబల్‌పూర్	24.02.2023, 1510 గంటలు
68	18022 & (4 T)	కుర్దా రోడ్ - ఖరగ్‌పూర్	24.02.2023, 1520 గంటలు
69	20857 & (3.9 T)	పూరీ - సాయినగర్ షిర్డి	24.02.2023, 1530 గంటలు
70	22890 & (3.9 T)	పూరీ - దిఘా	24.02.2023, 1540 గంటలు
71	12074 & (3.9 T)	భువనేశ్వర్ - హౌరా	24.02.2023, 1550 గంటలు

ముందు / వెనుక: VP (వ.నెం. 1 నుండి 11 కొరకు), R-1 (వ.నెం. 12, 13, 15, 17, 18, 19, 20, 21, 24, 26, 30, 35, 39, 41, 47, 50, 52, 54, 58, 60, 61, 64, 66 కొరకు), F-1 (వ.నెం. 14, 16, 22, 23, 25, 27, 28, 29, 31, 32, 33, 34, 36, 37, 38, 40, 42, 43, 44, 45, 46, 48, 49, 51, 55, 56, 57, 59, 62, 63, 65, 67, 68, 69, 70, 71 కొరకు), & F-2 (వ.నెం. 53 కొరకు), **ఫ్రీక్వెన్సీ: 7 రోజులు** (వ.నెం. 1, 8, 30, 37, 38, 39, 40, 46, 47, 50, 52, 53, 54, 55, 57, 58, 59, 60, 62, 64, 65, 67 68, 71 కొరకు). **1 రోజు,** (వ.నెం. 2, 3, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 44, 56, 63, 69, 70 కొరకు). **2 రోజులు,** (వ.నెం. 4, 5, 41, 42, 48, 66 కొరకు), **3 రోజులు,** (వ.నెం. 7, 43, 51 కొరకు), **4 రోజులు,** (వ.నెం. 6, 45, 49, 61 కొరకు). **5 రోజులు,** (వ.నెం. 24, 25 కొరకు). **లాటు ప్రారంభ సమయం:** 22.02.2023న 1100 గంటలు (వ.నెం. 1 నుంచి 11 వరకు), 23.02.2023న 1030 గంటలు (వ.నెం. 12 నుంచి 41 వరకు), & 24.02.2023న 1030 గంటలు (వ.నెం. 42 నుంచి 71 వరకు), **కనీస పెంపుదలు: 0.20%,** (వ.నెం. 1 నుంచి 70 వరకు) 100.20% (వ.నెం. 71 కొరకు), **లాటు స్టేటస్:** (వ.నెం. 12 నుంచి 71 వరకు) డ్రాఫ్ట్ క్యాటలాగ్‌లో కొత్తవి.

PR-968/N/22-23 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్/ కుర్దారోడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంధ్రా Andhra / కార్పొరేషన్ Corporation)
ఇబ్రహీంపట్నం శాఖ,
ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా–521456.
ఫోన్: 0866-2882268.

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇబ్రహీంపట్నం శాఖ.** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది. 25-11-2022** న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి **రూ.24,66,084.16** పై **(అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై ఆరు వేల ఎనభై నాలుగు రూపాయల పదహారు పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ చెల్లించవలసినదిగా ఋణగ్రహీత మరియు హామీదారులను కోరియున్నారు. **1) మెస్సర్స్ అంజనాద్రి పాలిమర్స్ & యం.ఎఫ్.జి.యస్, మేనేజింగ్ పార్ట్‌నర్స్ పల్లపోతు బాలాజీ,** ప్లాట్ నెం.13, ఐ.డి.ఏ కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం–521228. **2) శ్రీ పల్లపోతు బాలాజీ (మేనేజింగ్ పార్ట్‌నర్), 3) శ్రీ పల్లపోతు బ్రహ్మాజీ (పార్ట్‌నర్), 4) శ్రీ పి.వి.శివ రామాంజనేయులు (హామీదారు),** డి.నెం. 12-52, పోస్ట్ ఆఫీస్ రోడ్డు, కొండపల్లి మున్సిపాలిటి, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా–521228.. సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు **తేది. 04-02-2023** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** వారికి బకాయి **రూ.24,66,084.16** పై మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు
కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటి, ఇబ్రహీంపట్నం మండలం, ఆర్.యస్.నెం.144/1బి లో ఎకరం 0.21 సెంట్ల భూమి శ్రీ పి.వి. శివ రామాంజనేయులు గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** పల్లపోతు జగన్‌మోహన్‌రావు గారి భూమి, **దక్షిణం:** డొంక రోడ్డు, **పడమర:** చెల్లు రాధాకృష్ణమూర్తి గారి భూమి, **ఉత్తరం:** పల్లపోతు జగన్‌మోహన్‌రావు గారి భూమి.

తేది : 04-02-2023 సం/– అధీకృత అధికారి
ప్రదేశం : ఇబ్రహీంపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డిసిబి బ్యాంక్

అక్నాలెడ్జిమెంట్ డ్యూతో రిజిష్టర్డు పోస్టు/స్పీడ్ పోస్టు ద్వారా
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు
రెఫరెన్స్: డిసిబి/సెక్షన్ 13(2)/జనవరి–23/433053 తేది: 27.01.2023
టు,

1. శ్రీ సుబ్రమయ్య బోయెల్ల (మరణించారు) వారి కుమారుడు/కూతురు/భార్య
మరియు ఇతర తెలిసిన& తెలియని చట్టబద్ధ వారసులు,
చట్టబద్ధ ప్రతినిధులు, సక్సెస్సర్స్& అసైన్ ఆఫ్
చిరునామా: 7–6–905, వసంతరాయపురం, గుంటూరు, ఆం.ప్ర., పిన్‌కోడ్–522002.
2. శ్రీసుబ్రమయ్య బోయెల్ల (మరణించారు)
మరియు ఇతర తెలిసిన& తెలియని చట్టబద్ధ వారసులు,
చట్టబద్ధ ప్రతినిధులు, సక్సెస్సర్స్& అసైన్ ఆఫ్,
చిరునామా: 6–3–89, అరుందల్‌పేట, 3/5, గుంటూరు, ఆం.ప్ర. పిన్‌కోడ్–522002.
3. కీ॥శే॥ సుబ్రమయ్య(మరణించారు)
మరియు ఇతర తెలిసిన& తెలియని చట్టబద్ధ వారసులు,
చట్టబద్ధ ప్రతినిధులు, సక్సెస్సర్స్& అసైన్ ఆఫ్
చిరునామా: ఫ్లాట్ నం.403, మూడవ అంతస్తు, రేయిన్‌బో రిడ్జ్, డోర్ నం.238/బి1, 238/సి1, 239/ఎ1& 240/సి, పెదపాకలూరు, ప్లాట్ నం.లు6&7, ఆర్‌టిఒ ఆఫీసు దగ్గర, ఇన్నర్ రింగ్ రోడ్, పెదపాకలూరు, గుంటూరు–522004, ఆం.ప్ర.
4.శ్రీమతి శ్రీదేవి బోయెల్ల (సహ–రుణగ్రహీత)
చిరునామా: 7–6–905, వసంతరాయపురం, గుంటూరు, ఆం.ప్ర., పిన్‌కోడ్–522002.
5. శ్రీమతి శ్రీదేవి బోయెల్ల (సహ–రుణగ్రహీత)
చిరునామా: 6–3–89, అరుందల్‌పేట, 3/5, గుంటూరు, ఆం.ప్ర. పిన్‌కోడ్–522002.
6. శ్రీమతి శ్రీదేవి బోయెల్ల (సహ–రుణగ్రహీత)
చిరునామా: ఫ్లాట్ నం.403, మూడవ అంతస్తు, రేయిన్‌బో రిడ్జ్, డోర్ నం.238/బి1, 238/సి1, 239/ఎ1& 240/సి, పెదపాకలూరు, ప్లాట్ నం.లు6&7, ఆర్‌టిఒ ఆఫీసు దగ్గర, ఇన్నర్ రింగ్ రోడ్, పెదపాకలూరు, గుంటూరు–522004, ఆం.ప్ర.

రెఫరెన్స్: ఖాతా నం.డిఏహెచ్ఎల్ఎన్ఎఎల్00433053 ఆధారంగా కీ॥శే॥ శ్రీ సుబ్రమయ్య బోయెల్ల మరియు శ్రీమతి శ్రీదేవి బోయెల్ల ద్వారా పొందిన రుణం/క్రెడిట్ సదుపాయం ఉమ్మడిగా.
సర్/మేడం,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి సదరు చట్టం యొక్క నియమాల క్రింద డిసిబి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు వ్యవహరిస్తున్నారు.
1.డిసిబి బ్యాంక్ లిమిటెడ్ ఉమ్మడిగా కీ॥శే॥ శ్రీ సుబ్రమయ్య బోయెల్ల (రుణగ్రహీత) మరియు శ్రీమతి శ్రీదేవి బోయెల్ల (సహ–రుణగ్రహీత) కు క్రెడిట్/లోన్ సదుపాయంగా మంజూరుచేయబడిన మొత్తాలు తేది 05.08.2017 నాటికి మంజూరేన లేఖ ఆధారంగా రూ.21,409 కనీస ప్రీమియంతో కలిపి, రూ.24,55,000/– (రూపాయలు ఇరువై నాలుగు లక్షల యాభై ఐదు వేలు మాత్రమే) మరియు నంబరు డిఏహెచ్ఎల్ఎన్ఎఎల్00433053 గల రుణ ఖాతా తెరిచి మరియు డిసిబి బ్యాంక్ లిమిటెడ్‌తో రుణ ఒప్పందంలోకి ప్రవేశించిన కీ॥శే॥ శ్రీ సుబ్రమయ్య బోయెల్ల (రుణగ్రహీత) మరియు శ్రీమతి శ్రీదేవి బోయెల్ల (సహ–రుణగ్రహీత) పేర్కొన్న నియమాలు& నిబంధనలను అంగీకరించినారు.
2. పై సదరు రుణ సదుపాయాలను మంజూరుచేసి మరియు రుణగ్రహీత మరియు సహ–రుణగ్రహీతలు ఉమ్మడిగా పొందినారు. రుణగ్రహీత మరియు సహ–రుణగ్రహీత అవసరాల దృష్ట్యా, వా రు ఇవ్వబడిన ఇన్సూరెన్స్ యొక్క వారి అభిప్రాయం ద్వారా ఇన్సూరెన్స్ కవరేజి క్రింద వారి రుణం హామీ కొరకు ఉమ్మడిగా డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం పొందినారు మరియు రుణ మొత్తాలకు సమానంగా ఇన్సూరెన్స్ ప్రీమియం రుణగ్రహీత మరియు సహ–రుణగ్రహీత చేత డిస్బర్స్ అయినవి. వారికి తెలిసిన కారణాల కొరకు 3 సం॥లు ప్రారంభంలో రుణగ్రహీత& సహ–రుణగ్రహీతచేత ఇన్సూరెన్స్ కవరేజి పొందినారు.
3. సమయానికి అంగీకరించిన వాయిదా మొత్తాన్ని చెల్లించనందున, రుణగ్రహీత సహ–రుణగ్రహీతల రుణం సమయానుసారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాలు మరియు ఆదేశాలతో అనుసరించి 05 సెప్టెంబర్ 2022న నాన్ పెర్ఫామింగ్ అసెట్ గా వర్గీకరించబడినవి మరియు మొత్తాలు దిగువ చూపినట్లు బ్రేకప్ దానిపై తదుపరి వడ్డీ& చార్జీలుతో బ్యాంకు బ్యాలెన్స్ ఇప్పటికి 27.01.2023 నాటికి రూ.23,67,894.64పై.లు (రూపాయలు ఇరువై మూడు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల తొంబై నాలుగు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే)

క్ర.సం.	రుణ ఖాతా నం. & ప్రాడక్ట్	రుణ మొత్తాలు రూ.	డిస్బర్స్‌మెంట్ తేది	వడ్డీ రేటు	27.01.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ)
1.	DAHLNAL00433053 & Home Loan	24,55,000/-	09/08/2017	11.32%	Rs. 23,67,894.64/-

4. [illegible]
5. [illegible]
6. [illegible]
7. [illegible]
8. [illegible]
9. [illegible]
10. [illegible]

షెడ్యూలు ఆస్తి: [illegible]

మీకు ధన్యవాదాలు
ఇట్లు,
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम एक परिवार एक बैंक
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం.59ఎ–21–7/3, హై స్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఏపి–520007, టెలి: 0866–2431225.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన (అనుబంధం–4ఎ)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదవబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేనగా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేయబడిన స్థిరాస్తులును బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోన్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది, మరియు పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు బకాయి వున్న మిగతా బాకీని రికవర్‌చేయుట కొరకు (అమ్మకం తేది) **22.02.2023**న "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు వాటిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు అనునవి ఇందు దిగువ ఇచ్చిన విధంగా ఉన్నవి

క్ర.సం	రుణగ్రహీతలు, హామీదారుల పేరు & సంబంధిత బ్రాంచి	05.08.2021 నాటికి బకాయి మొత్తాలు	తెలిసిన రుణభారాలతో స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ	స్వాధీనత రకం	రిజర్వు ధర	ధరావత్తు (ఇఎండి)	బిడ్ పెంపుదల మొత్తాలు (రూ.లక్షల్లో)
1.	**రుణగ్రహీతలు 1. శ్రీ. దామర్ల శివ కుమార్, తండ్రి. సాంబశివరావు,** డోర్ నం.1–294, పెద్దపరిమి, తూళ్లూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్–522236. **సహ రుణగ్రహీత: శ్రీమతి. దామర్ల నిర్మల, భర్త. శివ కుమార్,** డోర్ నం.1–294, పెద్దపరిమి, తూళ్లూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్–522236. **తూళ్లూరు శాఖ 8919281145 / 8125298737**	**రూ.10,08,336/–** (పది లక్షల ఎనిమిది వేల మూడు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) ప్లస్ 05.08.2021 నుండి వర్తించు రేటుతో అమలుచేయని వడ్డీ/తదుపరి వడ్డీ ప్లస్ పెనల్ వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలు మొ॥నవి.	గుంటూరు జిల్లా, తాడికొండ ఉపజిల్లా, తూళ్లూరు రెవెన్యూ మండలం, పెద్దపరిమి గ్రామం, పెద్ద పరిమి గ్రామానికి సమానమైన డో.నం.372/ఎ, బ్లాక్ నం.3, డో.నం.32 విస్తీర్ణం 91 చ.గజాలు. మరియు క్రింది విధమైన హద్దులు: అక్కల ఇందిర కు చెందిన గోడ 31'–6", దక్షిణం: నేరెళ్ల పులయ్య యొక్క స్థలం 24'–0", తూర్పు: పంచాయతీ బజార్ 30'–0", పడమర: మున్నంగి కృష్ణారెడ్డి యొక్క ఇంటి గోడ 29'–3".	భౌతికం	రూ. 20,12,400/– (ఇరవై వేల పన్నెండు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)	రూ. 2,01,240 (రెండు లక్షల ఒక వేల రెండు వందల నలభై రూపాయలు మాత్రమే)	రూ. 10,000/– (పది వేల రూపాయలు మాత్రమే)

ఇ–వేలం తేదీ: 22.02.2023 న మ.1గం.ల నుండి సా.5.00గం.ల మధ్య, చివరి 10 నిమిషాల్లో బిడ్ వేసిన పక్షంలో 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో ఉంటుంది.
ఆస్తుల తనిఖీ: 14.02.2023 & 15.02.2023, ఉ.10.00గం.లు నుండి సా.05.00గం.ల మధ్య
బిడ్ దరఖాస్తు/కెవైసి పత్రాలు/ధరావత్తు రుజువు మొ॥వాటిని దాఖలుచేయుట కొరకు చివరి తేదీ– ఐబిఎపిఐ –ఇ బిఐకెఆర్ఎవై ప్రమాణాల ప్రకారం
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి బ్యాంకు యొక్క వెబ్‌సైట్ https://www.bankofmaharashtra.in/propsale.asp లో మరియు ఇ–బిఐకెఆర్ఎవై (www.ibapi.in) పై కూడా ఇవ్వబడిన లింకును పరిశీలించండి.
తేది: 06.02.2023, ఆధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम एक परिवार एक बैंक
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం.59ఎ–21–7/3, హై స్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఏపి–520007, టెలి: 0866–2431225.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన (అనుబంధం–4ఎ)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదవబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకపు ప్రకటన.
[illegible]

క్ర.సం	రుణగ్రహీతలు, హామీదారుల పేరు & సంబంధిత బ్రాంచి	05.08.2021 నాటికి బకాయి మొత్తాలు	తెలిసిన రుణభారాలతో స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ	స్వాధీనత రకం	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తాలు
1.	రుణగ్రహీతలు 1. మెసెర్స్. శ్రీ లక్ష్మీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్, [illegible]	రూ.56,19,743/– [illegible] 22.03.2022 [illegible]	[illegible]	భౌతికం	[illegible]	[illegible]	రూ. 10,000/– [illegible]

ఇ–వేలం తేదీ: 22.02.2023 న మ.1గం.ల నుండి సా.5.00గం.ల మధ్య, చివరి 10 నిమిషాల్లో బిడ్ వేసిన పక్షంలో 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో ఉంటుంది.
ఆస్తుల తనిఖీ: 14.02.2023 & 15.02.2023, ఉ.10.00గం.లు నుండి సా.05.00గం.ల మధ్య
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి బ్యాంకు యొక్క వెబ్‌సైట్ https://www.bankofmaharashtra.in/propsale.asp లో మరియు ఇ–బిఐకెఆర్ఎవై (www.ibapi.in) పై కూడా ఇవ్వబడిన లింకును పరిశీలించండి.
తేది: 06.02.2023, ఆధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర



మీకోసం

మెంతులను రాత్రి నానబెట్టి తర్వాతి రోజు మెత్తగా రుబ్బాలి. ఆ మిశ్రమానికి తేనె కలిపి ముఖానికి రాసుకోవాలి. ఆరిన తర్వాత కడిగేస్తే ముఖం కాంతివంతంగా కన్పిస్తుంది.

జీవన సౌరభం

ప్రపంచం మారాలని కోరుకోవడం కాదు, ఆ మార్పు మనతోనే మొదలైతే ప్రపంచం అదే మారుతుంది.

ఆత్మవిశ్వాసం



అడవిలో చెట్లపొదల్లో నిద్రపోతున్న కుందేలుకు బుస్.. బుస్... మని శబ్దం వినపడింది. కళ్లు తెరిచి పొద బయటకు తల పెట్టి చూసింది. పక్కనే పెద్ద పాము కనపడింది. దానిని చూడగానే పొదల నుంచి కాస్త దూరంగా పరిగెత్తింది. పాము కూడా కుందేలుకు దగ్గరగా వెళ్లింది. కుందేలు దాన్ని చూసి గజగజ వణకసాగింది. పాము కుందేలుతో నిన్నేం చేయను... భయపడకు అంది. కుందేలు అందరూ నువ్వు ప్రమాదకరమని .. కాటేస్తే చనిపోతారని విన్నాను. అందుకే పరిగెడుతున్నా.

దానికి పాము 'నువ్వు విన్నది నిజమే. కానీ అకారణంగా ఎవరినీ కాటు వేయను. నాకు ప్రమాదం ఏర్పడిన సమయంలో మాత్రమే కాటు వేస్తాను.అందరితో సరదాగా ఆడుకోవాలని, మాట్లాడాలని నాకు ఉంటుంది. కానీ నా కోరల్లో విషం వల్ల నన్ను అందరూ శత్రువులా చూస్తున్నారు. ఎవరూ దగ్గరకు రానివ్వరు'. అంటూ బాధపడింది.

పాము మాటలు విన్నాక కుందేలుకు జాలి కలిగింది. ' అయ్యో అలా బాధ పడకు. నీ వల్ల రైతన్నలకు మేలు జరుగుతుంది. పంట నాశనం చేసే ఎలుకలను చంపుతున్నావ్. నీవు చేసే మంచి ఎవరూ చేయలేరు. నువ్వు లేకపోతే ఆహార కొరత ఏర్పడుతుంది.' అంటూ ఆత్మస్థైర్యం కలిగించింది. దాంతో పాము నిజమే కదా! అని ఆలోచనలో పడింది. తన చెడులో కూడా మంచిని చూపించిన కుందేలుకు కృతజ్ఞతలు తెలిపింది.

– తమ్మవరపు వెంకట సాయి సుచిత్ర
94923 09100

తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.





నేను గీసిన బొమ్మ






ఎస్‌డి.అఫ్రిద, 9 వ తరగతి, ముస్తాపురం, నెల్లూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'ప్రత్యేక' బిడ్డలతో కళారూపాలు చేయిస్తోంది..



తక్కువ ఆదాయ కుటుంబం.. ఆపై మానసికంగా ఎదగని మూడేళ్ల కూతురు భారం వెరసి ఆ తల్లిని నగర శివారు తూత్తుకూడి నుండి చెన్నై మహా నగరానికి తరలేలా చేసింది. అలా 2005లో సంకర గోమతి తన మూడేళ్ల బిడ్డ ఇందును ఎత్తుకుని ఊరుగాని ఊరు చేరుకుంది. బిడ్డ బాగోగులు చూసుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవాలన్న ఆమెకు తెలిసిన విద్య, వ్యర్థాలతో కళారూపాలు తయారుచేయడం. ఆ పనినే నమ్ముకుని కొత్త జీవితాన్ని ప్రారంభించింది. అయితే అందరిలా కాదు.. తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పర్చుకుంది. ఇప్పుడామె గారాలపట్టి ఇందు గతేడాది రాష్ట్రపతి చేతులమీదుగా జాతీయ అవార్డు అందుకునే స్థాయికెదిగింది. స్వయం శక్తి విభాగంలో వైకల్య బాధితులకు సాధికరత కల్పించినందుకు అవార్డు అందుకుంటున్న ఇందు 80 శాతం మానసిక వికలాంగురాలు. మాట్లాడలేదు.. సరిగ్గా నడవలేదు.. సాధారణ వ్యక్తిలా ప్రవర్తించలేదు. అటువంటి అమ్మాయిని చూసిన వారంతా గోమతి గురించి ఆరా తీస్తున్నారు. ఇదే ఓ సాధారణ మహిళగా జీవితాన్ని ప్రారంభించిన గోమతి సాధించిన అతిపెద్ద విజయం.

'నేను మొట్టమొదటిసారి చెన్నైకు వెళ్లినప్పుడు చాలా భయం వేసింది. అక్కడ నాకు బంధువులు లేరు. స్నేహితులు లేరు. ఇందు వైద్య చికిత్స కోసమే ఆ నిర్ణయం తీసుకున్నాను' అంటూ ఆనాటి రోజులు గుర్తుచేసుకుంటున్న గోమతి, ప్రకృతిలో సహజంగా లభించే పదార్థాలతో ఉదయిస్తున్న సూర్యుడు, పక్షులు, కొబ్బరిచెట్లు వంటి అందమైన బొమ్మలతో గ్రీటింగులు తయారుచేస్తున్న కూతురును చూసి మురిసిపోతూ ఇంకా ఇలా అంటోంది. 'నేను ఇక్కడికి వచ్చేటప్పుడే స్థిర ఆదాయాన్ని ఏర్పరచుకోవాలనుకున్నాను. మా నాన్న నేర్పిన క్రాఫ్ట్ కళతోనే అది సాధించాలనుకున్నాను. గ్రీటింగు కార్డులు, జ్యూట్ బ్యాగులు, సువాసన వెదజల్లే కొవ్వొత్తులు, సిల్కుదారం నగలు, సాంబ్రాణి వంటివి తయారుచేయడం మొదలుపెట్టాను. స్వయంగా స్కెచ్‌లు వేసుకునేదాన్ని. దానిమీద ఒక్కోసారి కుట్టుమిషను సాయంతో అల్లికలు చేసేదాన్ని. ఆదరణ బాగా రావడంతో ఎంతో ధైర్యం వచ్చింది. నా ఉత్తత్తులను మార్కెటింగ్ చేసుకోవడమే కాక, ఈ విద్య నలుగురికీ నేర్పించాలనుకున్నాను. అలా 2017లో ఎజిల్ కరణ్ ఎంటర్‌ప్రైజెస్' పేరుతో ఓ సంస్థను ప్రారంభించాను' అంటూ తన ప్రయాణ ప్రారంభాలను నెమరువేసుకున్నారు.

కళ కొత్త జీవితాన్నిచ్చింది

గోమతి తన ఆర్ట్ పనుల్లో తీరికలేకుండా గడుపుతూనే కూతురుని కూడా ఆ కళవైపు మళ్లేలా చేసింది. సాధారణ వ్యక్తుల మాదిరే ఇందు కూడా తల్లి చేస్తున్న పనులను గమనిస్తూ ఉండేది. శ్రద్ధగా అమ్మ వేస్తున్న డ్రాయింగులు, క్రాఫ్ట్‌లను కళ్లార్పకుండా చూసేది. అప్పటి వరకు తన కళను ఆదాయ మార్గంగా చూసిన గోమతి ఇందు ప్రవర్తనలో వస్తున్న మార్పును గుర్తించింది. ఇక అప్పటి నుండి ఆదాయంతో పాటు కూతురు నైపుణ్యాభివృద్ధి సాధించడంపై దృష్టి సారించింది. అయితే తన కూతురు ఒక్కత్తే బాగుపడితే చాలనుకోలేదు ఆ తల్లి. మానసిక వైకల్యంతో బాధపడుతున్న పిల్లలందరికీ ఆ కళను నేర్పించాలనుకుంది. ఆ కళ వారికి ఎంతో ఉపశమనంగా మారడమే కాక వారి మానసిక ఎదుగుదలకు కూడా దోహదపడడం చూసి మురిసిపోవాలనుకుంది. అలా సంస్థ తరపున వైకల్యబాధిత పిల్లలందరికీ ఉచితంగా డ్రాయింగు వేయడం, చేతితో పలు రకాల వస్తువులు తయారు చేయడం వంటివి నేర్పించడం మొదలుపెట్టింది. ఇందుతో పాటు తన మరో కొడుకు విఘ్నేష్ కూడా 80 శాతం మనోవైకల్యం ఉన్నవాడే. అతనిని కూడా ఆ కళవైపు మరల్చిన గోమతికి ఉన్నత విద్యనభ్యసిస్తున్న మరో కొడుకు, కూతురు కూడా ఉన్నారు.

శానిటరీ ప్యాడ్ల తయారీ కూడా..

సంస్థ తరపున గోమతి హెర్బల్ శానిటరీ ప్యాడ్లను కూడా తయారుచేసేది. వంద శాతం కాటన్‌తో తులసీ, అలోవెరా, వేప, పసుపు వంటి ఔషధగుణాల వస్తువులతో తయారైన వాటిని కొనేందుకు స్థానికులు ఎంతో ఆసక్తి చూపేవారు. సువాసనలు వెదజల్లే ఆ ఉత్పత్తులను కొనడానికి స్వయంగా వచ్చేవారు. ప్రస్తుతం 20 మంది సభ్యులు ఈ ఉత్పత్తులు తయారుచేస్తున్నారు. భవిష్యత్తులో చిన్నా, పెద్ద అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద వీటిని విక్రయించాలని గోమతి ప్రణాళికలు వేసుకుంటోంది.

ప్రస్తుతం గోమతి తమిళనాడు హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్‌తో పాటు మధురై, తిరుచ్చి, నాగర్‌కోయిల్‌తో సహా పలు జిల్లాల నుండి ఆర్డర్లు అందుకుంటోంది. చాలా చిన్న స్థాయి నుండి ఇంత ఉన్నత స్థాయికి ఎదిగినా తన బిడ్డల్లాంటి వికలాంగ పిల్లలకు సంస్థ తరపున ఆర్ట్ క్రాఫ్ట్‌లో శిక్షణ ఇవ్వడమే చాలా సంతోషాన్నిస్తుంది అంటుంది.

ఇంకా చాలా చేయాలి

ఇందు సాధించిన ఘనత గురించి మాట్లాడుతూ.. 'ఇందు ఇంత ఘనత సాధిస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. ఓ జాతీయ సంస్థలో వైకల్య బాధితుల కోసం 8 ఏళ్లపాటు స్వయం ఉపాధి శిక్షణా తరగతులను నిర్వహించాను. పిల్లలతో పాటు వారి తల్లులకు కూడా శిక్షణ ఇచ్చేదాన్ని. కోవిడ్ వల్ల ఆ తరగతులు ఆగిపోయాయి. ఆ సంస్థ తరపునే ఇందు అవార్డుకు ఎంపికైంది. ఇద్దరు వైకల్యబాధిత బిడ్డల తల్లిగా వారిపట్ల నేను చేసింది చాలా తక్కువ. చేయాల్సింది ఇంకా ఉంది' అంటోంది.

బిడ్డల బాగు కోసం తల్లులు ఎంత దూరమైనా వెళతారు. ఎన్ని కష్టనష్టాలొచ్చిన వెనుదిరగరు. వైకల్యబాధిత పిల్లల తల్లులకు ఆ దారి మరింత జఠిలంగా ఉంటుంది. ఆ ముళ్లదారిలోనే ఆ బిడ్డల భవిష్యత్తుకు బంగారుబాట వేసేవారు ఎంతోమంది. వారందరికీ గోమతి ప్రయాణం మరింత స్ఫూర్తినిస్తుంది.

జుట్టు సంరక్షణ ఇలా..



వాతావరణ ప్రభావం వల్ల చాలామందికి చుండ్రు, వెంట్రుకలు రాలిపోవడం జరుగుతుంది. కొన్ని జాగ్రత్తలు పాటించి ఈ సమస్య నుంచి ఎలా బయటపడవచ్చో తెలుసుకుందాం.

ఉసిరి : జుట్టు రాలే సమస్యతో పాటు చుండ్రుని నివారించడంలో ఉసిరి ఎంతో మేలు చేస్తోంది. ఎండబెట్టిన ఉసిరికాయలను కొబ్బరినూనెలో వేసి వేడి చేయాలి. అది చల్లారాక జుట్టుకు మర్దన చేసుకోవాలి. దీని వల్ల మంచి ఫలితం ఉంటుంది.

కొబ్బరి పాలతో మసాజ్ : పచ్చి కొబ్బరిని తురిమి, మిక్సీలో వేసి గ్రైండ్ చేసి పాలు తీయాలి. ఈ పాల మిశ్రమాన్ని తలకు, జుట్టంతా పట్టించి మసాజ్ చేయాలి. 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో స్నానం చేయాలి. దీనివల్ల జుట్టు మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. జుట్టురాలడం, పొడి బారడం, తలంతా దురదపెట్టడం వంటి సమస్యలూ తలెత్తవు.

పెరుగు, నిమ్మ : ఇంట్లో ఎప్పుడూ అందుబాటులో వుండే పెరుగు, నిమ్మకాయలు జుట్టుకు ఎంతో మేలు చేస్తాయి. ఒక కప్పు పెరుగులో కాస్త నిమ్మరసం కలపండి. తర్వాత మిశ్రమాన్ని తలకు పట్టించాలి. అరగంట తర్వాత షాంపూతో కడిగివేయాలి. నిమ్మరసం చుండ్రును తగ్గించటానికి, పెరుగు జుట్టు మృదుత్వం, మెరుపుదనం కోసం చక్కగా ఉపయోగపడతాయి.

తేనె ఆలివ్ ఆయిల్ మసాజ్ : ఒక గిన్నెలో తేనె, ఆలివ్ నూనెలను సమపాళల్లో పోయాలి. ఇందులో కాస్త దాల్చిన చెక్క పొడి వేయాలి. ఈ మిశ్రమాన్ని క్రమం తప్పకుండా జుట్టుకు అప్లై చేస్తూ ఉంటే జుట్టు ఆరోగ్యంగా తయారవుతుంది.

కలబంద రసం : కలబంద రసం (అలోవెర జెల్) సహజసిద్ధమైన హెయిర్ కండీషనర్‌గా పని చేస్తుంది. దీనిని జుట్టుకు, తలకు బాగా పట్టించి కొద్దిసేపయ్యాక తలస్నానం చేస్తే హెయిర్ ఫోలిసెల్స్ ఓపెన్ అవుతాయి. అవి జుట్టును బాగా సంరక్షిస్తాయి.

'యూనివర్శిటీ' లోగో విడుదల



స్నేహచిత్ర పతాకంపై తాజాగా 'యూనివర్సిటీ' చిత్రం రాబోతోంది. నాలుగు దశాబ్దాలుగా ఆర్. నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో ఈ బ్యానర్‌పై ఇప్పటివరకు 29 చిత్రాలను తెరకెక్కించారు. సోమవారం చిత్రానికి సంబంధించిన లోగోను బ్రహ్మానందం ఆవిష్కరించారు.

'నా బ్యానర్ నుండి వస్తున్న 30వ చిత్రమిది. 'యూనివర్సిటీ' అనేది ఎడ్యుకేషన్ సిస్టమ్ మీద తీసిన సినిమా. భారతదేశంలో విద్య, వైద్యం ఈ రెండూ సేవా రంగాలు అని రాజ్యాంగం చెపుతోంది. ఈ రెండు రంగాలు ప్రైవేట్ పరం కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలి. విద్యార్థులు జాతి సంపద. వారిని కుల మత భేదం లేకుండా ప్రోత్సహించాలి. భారత దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో ఈ సినిమా తీశాను' అని ఈ సందర్భంగా చిత్ర దర్శక, నిర్మాత నారాయణమూర్తి అన్నారు.


'నారాయణమూర్తి 35 సంవత్సరాల క్రితం ఎలా ఉన్నాడో ఇప్పటికి అలానే వున్నాడు. స్నేహాచిత్ర పిక్చర్స్ బ్యానర్ పెట్టి ఎన్నో అద్భుతమైన సినిమాలు తీశారు. సినిమానే ఆయనకు ప్రాణం. కళాత్మక చిత్రాల దర్శకులు, వ్యాపారాత్మక చిత్రాల దర్శకులు మనకు చాలామంది ఉన్నారు. కానీ ప్రజా దర్శకుడు ఆర్. నారాయణ మూర్తి ఒక్కడే.చలన చిత్రం అనే సముద్రం వంక అందరూ చూస్తే, ఆ సముద్రమే చూసే వ్యక్తి ఆర్. నారాయణ మూర్తి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పాటు పడే వ్యక్తి ఆయన. విద్య బ్యాక్ డ్రాప్‌లో ఈ యూనివర్సిటీ సినిమా తీశారు. అప్పటిలా ఇప్పటి చదువు లేదు. ఇవాళ చదువు కొనే రోజులొచ్చాయి. కొన్ని యూనివర్సిటీలు విద్యను వ్యాపారంగా మార్చేశాయి. ఎడ్యుకేషన్ మాఫియాను కూడా నారాయణమూర్తి ఇందులో చూపించారు. ఈ విద్యావ్యవస్థలోని లోపాలు అందరూ తెలుసుకుని మసలు కోవాలి. అందుకోసం ఈ సినిమా చూడండి' అని బ్రహ్మానందం అన్నారు.

'వసంత కోకిల' ట్రైలర్ విడుదల



బాబీ సింహా హీరోగా రమణన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'వసంత కోకిల' సినిమా ట్రైలర్‌ను చిరంజీవి తాజాగా విడుదల చేశారు. తెలుగు, తమిళ, కన్నడ మూడు భాషల్లో ఈ చిత్రం రూపొందుతోంది. కశ్మీర పరదేశీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. మిస్టరీ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమా ఫిబ్రవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. మధుర ఫిల్మ్ ఫ్యాక్టరీ, ఎస్‌ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై రేష్మి సిన్హా, రజనీ తల్లూరి, రామ్ తల్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఆర్య కీలక పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రానికి రాజేష్ మురుగేశన్ సంగీతం అందిస్తున్నారు.

'జైలర్'లో జాకీ ష్రాఫ్ లుక్



తమిళ హీరో రజనీకాంత్ నటిస్తున్న చిత్రం 'జైలర్'. నెల్సన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం నుంచి నటుడు జాకీ ష్రాఫ్ లుక్ విడుదల చేసింది. సినిమాలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని, సోమవారం నుంచి షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం తెలిపింది. 36ఏళ్ల తర్వాత రజనీకాంత్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబుతున్నారు. ఇప్పటికే ఈ సినిమా కాస్ట్‌లో రాజ్‌కుమార్ రావు, మోహన్‌లాల్, సునీల్, రమ్యకృష్ణ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు.

9న 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి' టీజర్



శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'. నాగశౌర్య హీరోగా నటిస్తున్న సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. దాంతో మేకర్స్ టీజర్ విడుదల చేసేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 9న టీజర్ విడుదల చేస్తున్నట్లు రేడియో ద్వారా ప్రకటించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా సగభాగం ఇండియాలో, మరో సగభాగం అమెరికాలో సాగనుంది. మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

'రావణాసుర' ఫస్ట్ పాట విడుదల



హీరో రవితేజ నటిస్తోన్న తాజా చిత్రం 'రావణాసుర'. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ వీడియో సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రం నుంచి 'రావణాసుర ఆంథెమ్'గా సాగే మొదటి పాటను విడుదల చేశారు. సుధీర్ వర్మ దర్శకత్వం చేస్తున్న చిత్రంలో అనూ ఎమ్మాన్యుయేల్, పూజిత పొన్నాడ, దక్షా నగార్కర్, ఫరియా అబ్దుల్లా, మేఘా ఆకాశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. సుశాంత్ విలన్‌గా నటిస్తున్నాడు. అభిషేక్ పిక్చర్స్, రవితేజ టీమ్ వర్క్స్ బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రావు రమేశ్, మురళీ శర్మ, సంపత్ రాజ్, నితిన్ మెహతా కీలక పాత్రలు పోషిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్- భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

బ్యాటర్స్ రాణిస్తేనే..

10నుంచి ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ టోర్నీ

తొలి ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఓటమి



జొహన్నెస్‌బర్గ్: ఎనిమిదవ ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌కు దక్షిణాఫ్రికా ఆతిథ్యమిస్తోంది. ఈ టోర్నమెంట్‌కు దక్షిణాఫ్రికా ఆతిథ్యమివ్వడం ఇదే తొలిసారి. మొత్తం 10జట్లు తలపడే మెగా సంగ్రామంలో భారతజట్టుకు గ్రూప్-2లో చోటు దక్కింది. ఇదే గ్రూప్‌లో పాకిస్తాన్ కూడా ఉండగా.. ఫిబ్రవరి 12న జరిగే తొలి మ్యాచ్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. 10న జరిగే తొలిపోరులో ఆతిథ్య దక్షిణాఫ్రికా జట్టు శ్రీలంకతో పోటీపడ నుంది. ఆస్ట్రేలియా మహిళల జట్టు ఈ టైటిల్‌ను ఏకంగా 5సార్లు చేజిక్కించుకోగా.. ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్లు ఒక్కోసారి టైటిల్‌ను గెలిచాయి. ఇటీవలికాలంలో భారత మహిళల జట్టు అద్భుత ఫామ్‌లో ఉండగా.. తాజాగా అండర్-19 మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను భారత్ గెలుపొందిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. గత సీజన్‌లో భారత్ ఫైనల్ చేరి ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్ గా నిలిచింది. అండర్-19 మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను నెగ్గిన భారతజట్టు కెప్టెన్ షెఫాలీ వర్మతో పాటు రీచా ఘోష్ సీనియర్ జట్టులోనూ ఆడు తున్నారు. అలాగే పూజా వస్త్రాకర్, స్మృతి మంధాన, హర్మన్ ప్రీత్ వంటి స్టార్ క్రికెటర్లు రాణిస్తే.. ఈసారి భారతజట్టు కప్‌ను ముద్దాడడం ఖాయం.

తొలి ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఓటమి..

ఆస్ట్రేలియా చేతిలో జరిగిన తొలి ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారతజట్టు పరాజయాన్ని చవిచూసింది. తొలుత బౌలర్లు రాణించడంతో 129పరుగులకే ఆస్ట్రేలియాను కట్టడి చేసిన భారత్.. ఛేదనలో ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి 85పరుగులకే ఆలౌటైంది. హర్లిన్ డియెల్(12), దీప్తిశర్మ(15), అంజలి(15) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. 18పరుగులు అత్యధికంగా వచ్చాయి. బ్రౌన్‌కు నాలుగు, గార్డినర్‌కు రెండు వికెట్లు దక్కాయి. అంతకుముందు శిఖా పాండే, పూజా వస్త్రాకర్, రాధా యాదవ్ రెండేసి వికెట్ల రాణించడంతో ఆసీస్ జట్టు భారీస్కోర్ చేయలేకపోయింది. ఆ జట్టులో ఓపెనర్ మూనీ(28), గార్డినర్(22)కి తోడు చివర్లో వారెహాన్(32), జొన్నాసెన్(22) రాణించి ఆసీస్ జట్టు గౌరవప్రద స్కోర్‌కు దోహదపడ్డారు.

గ్రూప్-1 : ఆస్ట్రేలియా(5సార్లు ఛాంపియన్), బంగ్లాదేశ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక

గ్రూప్-2 : ఇండియా, పాకిస్తాన్, ఇంగ్లండ్, ఐర్లాండ్, వెస్టిండీస్.

యాషెస్ సిరీస్‌కంటే భారత్‌లో టెస్ట్ సిరీస్ గెలుపే ముఖ్యం

ఆసీస్ కెప్టెన్ కమిన్స్



నాగ్‌పూర్: యాషెస్ సిరీస్ గెలుపుకంటే.. భారత్‌లో టెస్ట్ సిరీస్ గెలుపే పెద్ద విజయంగా భావిస్తామని ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ పేర్కొన్నాడు. హెడ్‌కోచ్ మెక్ డోనాల్డ్‌తో కలిసి సోమవారం మీడియా సమావేశంలో పాల్గొన్న ఆసీస్ కెప్టెన్ పైవిధంగా స్పందించాడు. ఇదే అభిప్రాయాన్ని సీనియర్ క్రికెటర్లు డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్ కూడా అంగీకరించారు. భారత్‌లో టెస్ట్ సిరీస్ సవాలుతో కూడుకున్నదని స్టీవ్ స్మిత్ పేర్కొనగా.. భారత పిచ్‌లపై స్పిన్నర్లను ఎదుర్కోవడం కత్తిమీద సామువంటిదని వార్నర్ తెలిపాడు. ఇక నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌కు మిఛెల్ స్టార్క్ దూరమయ్యాడు. ఇక చారిత్రాత్మక టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే యాషెస్ సిరీస్‌కు అత్యంత ప్రజాదరణ ఉన్న సంగతి తెలిసిందే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఇరుజట్ల మధ్య నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనున్నండగా.. తొలిటెస్ట్ గురువారం (9నుంచి) ప్రారంభం కానుంది. ఇరుజట్ల మధ్య గత ఏడాది జనవరిలో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగ్గా ఇందులో భారత్ 2-1తో సిరీస్‌ను చేజిక్కించుకుంది.

గాయపడ్డ హేజిల్‌వుడ్, స్టార్క్

ఆస్ట్రేలియా స్టార్ పేసర్లు హేజిల్‌వుడ్, స్టార్క్ నెట్ ప్రాక్టీస్‌లో గాయపడ్డారు. దీంతో వీరిద్దరూ దాదాపు తొలిటెస్ట్‌కు దూరమైనట్లే. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు(సిఏ) అధికారికంగా ధృవీకరించలేదు. ఇక హేజిల్‌వుడ్ గాయం తీవ్రత దృష్ట్యా అతడు రెండో టెస్ట్‌కూ అందుబాటులోకి రావడం కష్టమని సమాచారం. దీంతో ఆస్ట్రేలియా జట్టు స్పిన్నర్లపైనే ప్రధానంగా ఆధారపడే అవకాశముంది.

రోహిత్ ఆ రికార్డు సాధిస్తాడా..!



నాగ్‌పూర్: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓ రికార్డు ఊరిస్తోంది. ఫిబ్రవరి 9 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే టెస్ట్ సిరీస్‌లో రోహిత్ ఒక సెంచరీ చేస్తే, కెప్టెన్‌గా మూడు ఫార్మాట్లలో సెంచరీలు కొట్టిన తొలి భారత కెప్టెన్‌గా, ఓవరాల్‌గా నాలుగో కెప్టెన్‌గా రికార్డు పుటల్లోకెక్కనున్నాడు. రోహిత్ కెప్టెన్‌గా వన్డే, టీ20ల్లో సెంచరీలు చేశాడు. టెస్టు జట్టు కెప్టెన్‌గా ఒక్క సెంచరీ కూడా లేదు. రోహిత్ టెస్టుల్లో ఒక సెంచరీ చేస్తే.. దిగ్గజ కెప్టెన్లు గంగూలీ, ధోనీ, కోహ్లిలకు సాధ్యంకాని అరుదైన రికార్డును సొంతం చేసుకుంటాడు. టెస్టుల్లో రోహిత్ 8 సెంచరీలు చేసినప్పటికీ, అవన్నీ ఆటగాడిగా సాధించినవే. ఇక కెప్టెన్‌గా మూడు ఫార్మాట్ల లో సెంచరీలు చేసిన రికార్డు తిలకరత్నే దిల్షాన్(శ్రీలంక), డుప్లెసిస్ (దక్షిణాఫ్రికా), బాబర్ (పాకిస్తాన్) చేశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68